కారు గుర్తుకే ఓటేద్దాం
తెలంగాణని గెలిపిద్దాం



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

ఖమ్మం : fb.com/vaartha

PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

27-11-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 297 పేజీలు : 8+16 వెల : 6.50



కారు గుర్తుకే ఓటేద్దాం
తెలంగాణని గెలిపిద్దాం




# అంబరాన్నంటుతున్న 'హస్తం' హోరు

## ఖర్గే, రాహుల్, ప్రియాంక సహా రంగంలోకి దిగిన కాంగ్రెస్ అగ్రనేతలు

## రేపు సాయంత్రం వరకు అంతా తెలంగాణలోనే మకాం



ఆదివారం కామారెడ్డిలో రాహుల్‌తో రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, నవంబరు 26:** అసెంబ్లీ ఎన్నికలను కాంగ్రెస్ అధిష్టానం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. తెలంగాణ గెలిచి తీరాలన్న కృత నిశ్చయంతో ముందుకు సాగుతోంది. విజయమే లక్ష్యంగా ముందుకెళ్తున్న కాంగ్రెస్... అన్ని వర్గాల మద్దతు కూడగట్టుకుంటోంది. రాష్ట్రంలో ప్రచారాన్ని హోరెత్తించేందుకు కాంగ్రెస్ అగ్రనేతలతో పాటు స్టార్ క్యాంపెయినర్లు రంగంలోకి దిగుతున్నారు. పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి,భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, జీవన్‌రెడ్డి లాంటి సీనియర్ నాయకులు... 70 నుంచి 80 స్థానాలు వస్తాయని ధీమా వ్యక్తం చేస్తున్నారు.పోలింగ్ తేదీ దగ్గర పడుతుండటంతో... ఏఐసిసి యంత్రాంగం రాష్ట్రంలో మకా వేస్తోంది. నియోజకవర్గాల వారీగా నాయకుల సమన్వయం,ఓటర్ల మనోగతం, మరో వైపు పోల్ మేనేజ్‌మెంట్... నాయకులను సమన్వయం చేయడం... అంతర్గత లోటుపాట్లను సరిదిద్దడం లాంటి వాటిపై ఏఐసిసి ప్రత్యేక దృష్టి పెట్టింది. కాంగ్రెస్ గెలుపు ఖాయమని పార్టీ నాయకులతో పాటు సర్వేలు చెబుతున్నాయన్న అధిష్ఠానం వ్యూహాలకు పదును పెడుతోంది. కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతుగా స్టార్‌క్యాంపెయినర్ల ప్రచార వేడిని పెంచుతున్నారు. ఇప్పటికే కర్ణాటక, మహారాష్ట్ర,తమిళనాడు,కేరళ రాష్ట్రాలకు చెందిన 150 మందికి పైగా.... రాష్ట్రంలో అభ్య ర్థులకు మద్దతుగా వివిధ విభాగాల్లో పనిచేస్తు న్నారు. మరో వంద మంది వార్‌రూమ్ నిర్వహి స్తున్నారు. పోలింగ్ నిర్వహణ, ఇతర అంశాలపై వార్ రూమ్ ఫీడ్ బ్యాక్ ఆధారంగా కేసి వేణుగోపాల్ ఎప్పటి కప్పుడు సమీక్షలు నిర్వహిస్తున్నారు. జైరాం రమేశ్ లాంటి వాళ్లు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ... అభ్యర్థులతో కలిసి ప్రచారంలో పాల్గొంటున్నారు. ఇప్పటికే 70కి పైగా నియోజకవర్గాలను పార్టీ అగ్రనేతలు చుట్టేశారు. నిర్దేశించిన 80కి పైగా నియోజకవర్గాల్లో మల్లిఖార్జున ఖర్గే,రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ,రేవంత్‌రెడ్డిలు... ఎన్నికల ప్రచారం పూర్తి చేశారు. మిగిలిన 39 స్థానాలకు సంబంధించిన ప్రచార ప్రణాళికలను పీసీసీ రూపొందించింది. ప్రచారముగింపునకు మరోరెండురోజుల సమయం మాత్రమే ఉండటంతో కాంగ్రెస్ అగ్రనేతలు ఈనెల 28 వరకు రాష్ట్రంలోనే మకాం వేస్తున్నారు.

ఎన్నికల ప్రచారం నిర్వహించేందుకు ప్రియాంక గాంధీ పలుసార్లు వచ్చి వెళ్లారు. 24న పాలకుర్తి,హుస్నాబాద్, కొత్తగూడెం ప్రచార సభల్లో పాల్గొన్నారు. కొత్తగూడెంలో సిపిఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావుకు మద్దతుగా ఆమె ప్రచారం చేశారు. రాత్రికి ఖమ్మంలో ప్రియాంక బస చేసి 25న పాలేరు, సత్తుపల్లి,మధిర ప్రచార సభల్లో ఆమె పాల్గొన్నారు. అనంతర అక్కడి నుంచి విజయవాడ చేరుకొని గన్నవరం విమానాశ్రయం నుంచి ఢిల్లీకి వెళ్లారు. ఈనెల 27న(సోమవారం) మళ్లీ తెలంగాణకు ప్రియాంకగాంధీ రానున్నారు. మరో రెండు రోజుల పాటు ప్రచారంలో పాల్గొంటారు. కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ అనారోగ్యం కారణంగా తెలంగాణలో ఎన్నికల ప్రచారానికి వచ్చేలా లేదని తెలుస్తోంది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ రెండు,మూడు రోజులుగా తెలంగాణలోనే పర్యటిస్తున్నారు.

ఆదివారంనాడు కామారెడ్డిలో కాంగ్రెస్ అభ్యర్థి రేవంత్‌రెడ్డి తరఫున ఎన్నికల ప్రచారం చేశారు. తాజాగా హైదరాబాద్‌లో అశోక్‌నగర్‌లోని లైబ్రరీ వద్దకు వెళ్లి అక్కడ ఉద్యోగాల పరీక్షల కోసం ప్రిపేర్ అవుతున్న నిరు ద్యోగ యువతతో సమావేశమై కాంగ్రెస్ అధికారం లోకి రాగానే జాబ్ చార్ట్ ప్రకటిస్తుందని తెలిపారు. తర్వాత స్థానికంగా ఒక హోటల్‌కు వెళ్లి చిట్‌చాట్ చేశారు. ఆయన 28వ తేదీ వరకు రాష్ట్రంలో పర్య టించనున్నారు. చత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి భూపేష్ బఘేల్, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, సిడబ్ల్యుసి సభ్యులు సల్మాన్ ఖుర్షీద్‌లుకూడా రెండు రోజులుగా పర్యటిస్తున్నారు. నాలుగు దక్షిణాది రాష్ట్రాల నుంచి భారీ సంఖ్యలో మోహరి స్తున్న అగ్ర నాయకులు 28వ తేదీ వరకు మకాంవేసి కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయనున్నారు. కాంగ్రెస్ హేమాహేమిలు సుమారు 12మంది ముఖ్యమంత్రి పదవికి అర్హులైన




నాయకులు వారివారి నియోజకవర్గాలకు మాత్రమే పరిమిత మైతే టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మాత్రమే రాష్ట్రవ్యాప్తంగా తిరిగి ఒంటిచేత్తో ప్రచారం చేస్తు న్నాడు. బిఆర్ఎస్,బిజెపి పద్మవ్యూహంలో అభిమన్యుడివలే రేవంత్ వీరోచిత ప్రచార పోరాటం ఈ ఎన్నికలకు ఒక ప్రత్యేక అంశంగా మిగిలిపోనున్నది.

## నిధులు కక్కిస్తాం

≫ ఒక్కటే అని అన్నారు. తాను మోడిపై పోరాటం చేస్తున్నాను తనపై అందుకే 24కేసులు పెట్టారు. 60గంటలపాటు ఇడి నన్ను విచారించింది అని ఆయన గుర్తుచేసుకున్నారు. నా పార్లమెంట్‌సభ్యత్వం అక్రమంగా రద్దుచేసి నన్ను ఇంటి నుంచి గెంటివేశారు. ప్రతి పేదవాడి గుండేలో ఉంటాను నాకు ఇల్లు అసరంలేదని ఆయన అన్నారు.అదే సమయంలో ఇక్కడ సిఎం కెసిఆర్‌పై ఒక్కకేసుపెట్టలేదు వారిద్దరుకలిసి పనిచేస్తున్నారని ఆరోపించారు. కెసిఆర్ మోడీచేసే చట్టాలకు మద్దతు ఇస్తారని విమర్శించారు. మోడీ, కెసిఆర్ లక్ష్యం కాంగ్రెస్ పార్టీని ఓడించడ మేనని మండిపడ్డారు. బిజెపి బిఆర్ఎస్ డ్రామాలో ఎంఐఎం కూడాచేరింది. ఇకదేశవ్యాప్తంగా కాంగ్రెస్ పోటీ చేసే చోట మజ్లిస్ పోటీచేసి బిజెపికి లబ్దిచేకూర్చుతుందని రాహుల్ ఆరోపించారు. రైతుకు వ్యతిరేకంగా మోడి నల్లచట్టాలుచేశారు. మోడీ, అమిత్‌షాలు రెక్కలు కట్టుకొని తిరుగుతున్నారు. బిజెపి నేతల టైర్లగాలి తీసేశాం.ఇక్కడ రైతులకు మద్దతు ధర ఇవ్వకపోవడంతో ఎనిమిది లక్షల మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. అధికారంలో రాగానే మహాలక్ష్మి పథకంతో నెలకు రూ.2500 మహిళలకు అందిస్తాం. రూ.500 వంటగ్యాస్ సిలెండర్ ఇస్తాం రైతుకు 24గంటలు కరెంటు ఉచితంగా ఇస్తాం కౌలురైతుకు ఏటాఎకరాకు నగదు ఇస్తాం.తెలంగాణ ప్రజలఆకాంక్షలు నెరవేర్చుతాం కామారెడ్డిలో రేవంత్‌రెడ్డిని అత్యంత భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. రాహుల్ వెంట డికెశివకుమార్, పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి తదితరులున్నారు.

## కాళేశ్వరం ప్రాజెక్టులో లక్ష కోట్ల అవినీతి: రాహుల్ గాంధీ

**సంగారెడ్డి మున్సిపాలిటీ, నవంబరు 26, ప్రభాతవార్త:** ప్రజల సొమ్మును అడ్డంగా దోచుకుంటున్న బిఆర్ఎస్ పార్టీకి శాసన సభ ఎన్నికల్లో అడ్డుకట్టవేసి ఫాంహౌజ్‌కు పంపాల్సి న అవసరం ప్రతి ఓటరుపై ఉందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో విజయ భేరి సభలో రాహుల్ గాంధీ పాల్గొని ప్రసంగించారు. తెలంగాణలో శాసన సభ ఎన్నికలు దొరల పాలనకు, తెలంగాణ ప్రజలకు మధ్య జరగుతున్నాయన్నారు. బిఆర్ఎస్ హయాంలో 8వేల మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని, రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే రైతుల పాలన ఎలాఅవుతుందని ఆయన ప్రశ్నించారు. 50ఏండ్లలో కాంగ్రెస్ ఏం చేసిందని ప్రశ్నించే కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు, కెసిఆర్ కుటుంబ సభ్యులు నాడు కాంగ్రెస్ వేసిన రోడ్లపైనే నడుస్తున్నావని, నీవు సదువుకున్న పాఠశాల, కళాశాలలు కాంగ్రెస్ పార్టీనే కట్టించిందని మరిచిపోయావా అని నిలదీశారు. కాళేశ్వర ప్రాజెక్టును ప్రత్యక్షంగా చేశానని, ప్రాజెక్టు కుంగి పోయిందని నిజం కాదా అని, లక్ష కోట్ల అవినీతి జరిగింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ధరణి పోర్టల్‌తో రాష్ట్రంలోకి 20లక్షల మంది భూములు లాకున్నారని విచారం వ్యక్తం చేశారు. ఆదాయ వనరులు ఉన్న శాఖలన్నీ కేసిఆర్ కుటుంబ సభ్యుల వద్ద, బంధువుల వద్ద ఉన్నాయన్నారు. నిరుద్యోగులకు మోసం చేసిన కేసిఆర్ ప్రభుత్వానికి నిరుద్యోగులు తగు రీతిలో ఎన్నికల్లో గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. పేపర్ల లీకేజిలతో నిరుద్యోగులు రోడ్డు పాలయ్యారని మండిపడ్డారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీని ఓడిస్తామన్నారు.

### SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:26/11/23

DAY - SINGAM SERIES Dr No:214
1st Prize Rs.100000/- 982276
2nd Prize Rs.7000/- 19434
3rd Prize Rs.3500/-
01566 07399 31594 44861 57517
68972 72946 75547 87245 93498
4th Prize Rs.200/-
0299 0362 2756 3518 5214 5303 6741
7483 7894 8554
5th Prize Rs.100/-
1448 1519 3389 4216 5041 5062 5234
6863 8473 8955
6th Prize Rs.50/-
0025 1520 3191 4828 5752 7030 9084
0099 1528 3245 4927 5761 7072 9114
0110 1631 3438 4935 5817 7161 9237
0290 1785 3539 5002 6013 7443 9240
0310 1787 3622 5066 6049 7544 9334
0476 1956 3713 5109 6124 7791 9453
0505 2144 3722 5116 6189 7793 9455
0532 2195 3760 5172 6436 7797 9658
0580 2653 3804 5183 6516 8019 9922
0608 2681 3827 5249 6556 8028 9935
0780 2805 3884 5301 6692 8635
0801 2815 3981 5306 6720 8740
0907 2825 4120 5404 6890 8769
1335 2937 4331 5546 6925 8822
1503 2943 4571 5550 6950 9050

DAY - KUIL SERIES Dr No:214
1st Prize Rs.100000/- 296640
2nd Prize Rs.7000/- 18197
3rd Prize Rs.3500/-
01447 04520 04787 05763 28237
34762 42471 55113 59339 77216
4th Prize Rs.200/-
0299 0422 0729 2054 2259 3501 3946
5976 8771 9422
5th Prize Rs.100/-
0614 1310 2314 3206 3528 3556 4788
5005 5622 9741
6th Prize Rs.50/-
0011 1283 3072 4336 6110 8464 9401
0037 1492 3462 4538 6189 8544 9427
0054 1618 3479 4552 6450 8562 9431
0261 1751 3536 4650 6558 8662 9446
0362 1887 3755 4681 6895 8699 9499
0377 2116 3780 4694 6942 8844 9575
0389 2321 3867 4728 7124 8845 9622
0404 2423 3885 4959 7456 8904 9722
0430 2451 3901 5199 7540 8958 9934
0442 2488 3910 5371 7664 8981 9940
0561 2532 3966 5451 7708 9034
0653 2962 3977 5561 7801 9125
0682 2976 4061 5850 8181 9129
1212 2995 4085 5979 8346 9276
1217 3005 4287 5985 8365 9398

### ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:26/11/23

DAY - ROSA SERIES Dr No:214
1st Prize Rs.100000/- 887799
2nd Prize Rs.7000/- 25701
3rd Prize Rs.3500/-
13075 21665 32070 37296 43049
48761 54244 65783 69807 99265
4th Prize Rs.200/-
0226 0399 1815 2204 3908 5499 5757
8872 9489 9876
5th Prize Rs.100/-
0054 0670 3614 4511 4647 5247 6484
7898 8709 9661
6th Prize Rs.50/-
0029 1849 3379 4687 5564 7251 9166
0185 2051 3470 4719 5883 7663 9221
0389 2106 3554 4726 5884 7838 9355
0572 2136 3581 4763 6107 8101 9450
0701 2303 3768 4774 6145 8152 9526
1397 2472 3783 4857 6517 8222 9530
1481 2487 3943 4897 6650 8227 9591
1528 2549 4124 4939 6860 8563 9600
1599 2569 4130 5119 6892 8572 9797
1612 2705 4384 5207 6912 8660 9996
1621 2732 4392 5229 6953 8698
1636 2908 4460 5233 7096 8742
1796 3064 4581 5397 7114 8801
1806 3239 4612 5477 7183 9071
1827 3291 4619 5560 7215 9146

DAY - DEAR SERIES Dr No:214
1st Prize Rs.100000/- 564513
2nd Prize Rs.7000/- 19867
3rd Prize Rs.3500/-
14616 19652 25356 26304 48642
50446 53647 54432 60859 76380
4th Prize Rs.200/-
0169 1988 2572 2760 3537 3577 3970
6886 8902 9309
5th Prize Rs.100/-
0066 2125 2942 2985 4184 5270 6902
7649 7701 8027
6th Prize Rs.50/-
0005 0696 2857 4584 6083 6776 8947
0013 0776 2882 4817 6149 7089 8983
0016 0863 3092 4901 6251 7194 9002
0070 0882 3245 5139 6311 7255 9189
0132 1155 3393 5140 6315 7278 9274
0202 1157 3497 5201 6340 7392 9313
0210 1160 3539 5347 6369 7466 9474
0241 1257 3780 5408 6391 7472 9621
0255 1731 3948 5441 6441 7521 9908
0305 1851 4044 5567 6446 7551 9989
0394 1907 4247 5714 6467 7782
0395 1974 4249 5853 6582 7819
0491 2114 4367 5911 6645 7893
0645 2140 4390 5932 6711 8207
0647 2141 4475 6067 6771 8263

### THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:26/11/23

DAY - THANGAM SERIES Dr No:214
1st Prize Rs.100000/- 343985
2nd Prize Rs.7000/- 72384
3rd Prize Rs.3500/-
07412 09742 20580 56533 57469
74325 81091 87241 91426 99962
4th Prize Rs.200/-
0516 2542 3230 4256 4946 5962 6261
6455 7452 7501
5th Prize Rs.100/-
0267 0655 1359 4330 4446 6898 7878
8599 9552 9754
6th Prize Rs.50/-
0121 1997 2981 4264 6314 8145 9352
0291 2146 3029 4413 6633 8184 9491
0311 2149 3031 4628 6768 8199 9609
0322 2196 3048 4670 6883 8263 9668
0373 2217 3177 4677 7155 8304 9704
0616 2270 3196 4746 7214 8325 9707
0695 2305 3619 5096 7254 8328 9738
0719 2396 3777 5208 7304 8503 9831
0869 2410 3813 5398 7450 8824 9840
0922 2518 4025 5402 7454 9111 9895
0951 2641 4059 5736 7513 9134
1270 2751 4141 5862 7567 9190
1309 2786 4158 5867 7756 9191
1658 2878 4176 6021 7798 9233
1758 2903 4262 6223 8126 9238

DAY - VAIRAM SERIES Dr No:73
1st Prize Rs.50000/- 417452
2nd Prize Rs.7000/- 75844
3rd Prize Rs.3500/-
10870 16329 27266 37372 55138
70467 71484 77049 89794 90464
4th Prize Rs.200/-
0013 3475 4082 4523 5524 6552 7831
8991 9451 9778
5th Prize Rs.100/-
1077 2409 3814 4089 4439 4488 5324
5644 9462 9589
6th Prize Rs.50/-
0017 1048 2813 4225 5829 7722 8916
0095 1180 2856 4384 5904 7851 8949
0119 1488 3016 4582 5907 7870 8994
0181 1629 3069 4622 5957 7928 9013
0250 1656 3328 4637 6123 8150 9154
0251 1673 3395 4655 6325 8152 9270
0351 1677 3397 4903 6560 8178 9435
0354 1860 3399 4958 6608 8394 9480
0391 2114 3425 5065 6676 8556 9548
0503 2212 3482 5181 6721 8583 9593
0609 2237 3596 5289 6954 8647
0650 2306 3650 5332 7034 8661
0751 2386 3750 5535 7364 8751
0852 2666 3857 5640 7633 8764
0980 2703 4151 5659 7676 8902

### NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:26/11/23

DAY - NALLANERAM SERIES Dr No:214
1st Prize Rs.50000/- 514557
2nd Prize Rs.7000/- 62392
3rd Prize Rs.3500/-
01590 23532 24329 25496 27107
86087 88168 88431 95139 97100
4th Prize Rs.200/-
1964 3033 3850 4115 5612 5744 5791
8091 9392 9435
5th Prize Rs.100/-
2031 3881 4072 4837 6577 6796 7072
8108 8300 8995
6th Prize Rs.50/-
0019 1089 3107 5127 6395 7818 9396
0022 1242 3192 5151 6438 7854 9534
0135 1359 3278 5160 6496 7873 9627
0273 1473 3533 5178 6626 8008 9676
0288 1525 3675 5304 6688 8057 9867
0289 1644 3705 5604 6732 8071 9883
0339 1714 3730 5669 6852 8145 9889
0461 1715 4008 5777 6983 8488 9890
0506 1718 4200 5876 7025 8527 9903
0555 1753 4412 5913 7102 8560 9972
0637 2027 4547 6096 7178 8605
0781 2275 4599 6214 7211 8707
1019 2287 4868 6241 7217 8939
1028 2672 4932 6258 7231 9063
1035 3002 5068 6270 7435 9375

DAY - MANI SERIES Dr No:73
1st Prize Rs.50000/- 863692
2nd Prize Rs.7000/- 14243
3rd Prize Rs.3500/-
02453 04327 11016 33532 57040
70332 73905 74526 77153 92714
4th Prize Rs.200/-
2486 3053 4262 6170 6393 7870 7927
8707 8766 9025
5th Prize Rs.100/-
1459 2458 3562 4672 5214 6020 6050
8331 9014 9099
6th Prize Rs.50/-
0027 1658 2985 4410 5887 7791 9346
0275 1698 3020 4590 6280 7841 9403
0312 1737 3070 4601 6328 7939 9443
0417 1842 3234 4604 6376 7990 9488
0419 1870 3330 4695 6557 8363 9510
1025 2041 3376 4853 6707 8391 9547
1030 2079 3458 4910 6721 8502 9625
1125 2085 3525 4954 6740 8517 9635
1151 2278 3845 4974 6814 8526 9688
1199 2385 4113 5118 7118 8587 9904
1202 2440 4249 5163 7119 8720
1203 2503 4254 5321 7484 8758
1259 2624 4263 5484 7527 8896
1416 2852 4291 5694 7609 9095
1526 2892 4409 5757 7742 9203

### KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:26/11/23

DAY - KUMARAN SERIES Dr No:214
1st Prize Rs.50000/- 764837
2nd Prize Rs.7000/- 52651
3rd Prize Rs.3500/-
40171 41293 44407 44670 45511
54962 63366 86881 87047 88849
4th Prize Rs.200/-
0843 1759 2272 5184 5786 5999 6187
7154 9174 9627
5th Prize Rs.100/-
0213 0736 3040 3351 4321 5493 6171
6197 7344 8350
6th Prize Rs.50/-
0042 0924 3078 4655 5391 7173 9168
0093 0961 3325 4714 5416 7311 9268
0239 1360 3341 4724 5464 7401 9328
0251 1367 3418 4736 5707 7467 9486
0276 1658 3602 4773 5776 7517 9648
0333 2247 3667 4810 5837 7576 9657
0385 2271 3966 4830 5899 7632 9793
0392 2453 4151 4844 6168 7718 9828
0402 2578 4210 4891 6238 7906 9835
0491 2609 4234 5052 6261 7994 9986
0528 2742 4254 5290 6447 8231
0544 2752 4323 5314 6455 8234
0632 2760 4348 5361 6829 8487
0679 3037 4392 5375 7017 8517
0692 3070 4418 5386 7060 8691

DAY - VISHNU SERIES Dr No:214
1st Prize Rs.50000/- 942448
2nd Prize Rs.7000/- 68329
3rd Prize Rs.3500/-
00729 13238 39200 42110 56198
70355 77019 90920 99434 99788
4th Prize Rs.200/-
1069 4050 4227 4700 6056 6356 7340
7382 8561 8705
5th Prize Rs.100/-
2254 2824 2935 5032 5321 7888 7973
8475 9312 9623
6th Prize Rs.50/-
0004 1043 2487 4058 5773 6860 9025
0055 1082 2553 4192 5819 6977 9050
0062 1254 2589 4323 5825 7172 9111
0075 1269 2707 4347 6005 7773 9114
0162 1292 2931 4379 6142 7798 9217
0204 1348 2984 4591 6182 7880 9563
0245 1636 3066 4621 6193 8182 9671
0364 1996 3266 4661 6214 8278 9702
0419 2031 3285 4712 6268 8308 9743
0562 2084 3297 4727 6447 8331 9756
0703 2227 3474 4840 6547 8533
0733 2350 3616 5069 6660 8748
0875 2352 3981 5184 6727 8869
0995 2449 4001 5373 6788 8889
1003 2467 4053 5475 6810 9010

### SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:26/11/23

SWARNALAXMI SERIES Dr No:214
1st Prize Rs.50000/- 153449
2nd Prize Rs.7000/- 18949
3rd Prize Rs.3500/-
18641 29808 31536 42523 53754
64716 75344 75942 86727 97381
4th Prize Rs.200/-
1638 2143 2224 3275 3638 5743 6470
6589 6866 7349
5th Prize Rs.100/-
1182 1660 2244 2281 2930 3271 4896
6771 8076 8252
6th Prize Rs.50/-
0211 1217 2436 3694 4946 6233 8379
0286 1278 2457 3780 5126 6367 8386
0384 1293 2527 3786 5197 6823 8606
0408 1419 2852 3841 5232 6841 9006
0434 1604 2864 3983 5273 6970 9019
0470 1661 2924 4153 5556 7090 9186
0497 1699 2982 4167 5639 7156 9253
0656 1766 2993 4220 5681 7496 9364
0743 1770 3095 4345 5848 7619 9683
0934 1784 3182 4624 5852 7641 9811
0991 1839 3190 4638 5953 7649
1041 1992 3220 4731 5982 7904
1087 2007 3593 4767 6101 7932
1132 2058 3648 4869 6124 7976
1212 2081 3671 4913 6165 8121

DAY - LION SERIES Dr No:73
1st Prize Rs.50000/- 241682
2nd Prize Rs.7000/- 74472
3rd Prize Rs.3500/-
17206 17894 28405 39913 41950
52632 63636 74868 85433 96201
4th Prize Rs.200/-
2102 2391 2520 2604 2832 4524 5641
8496 9125 9982
5th Prize Rs.100/-
0031 0976 1528 3360 3559 3780 5193
5199 7607 8000
6th Prize Rs.50/-
0007 1216 3138 5552 6773 7781 9046
0158 1508 3210 5589 6785 7820 9071
0160 1541 3305 5613 6913 8118 9126
0270 1553 3414 5615 6917 8129 9341
0285 1660 3525 5780 7006 8215 9349
0369 1897 3590 6084 7046 8230 9447
0392 2113 3763 6129 7243 8454 9597
0448 2379 4668 6198 7354 8457 9669
0620 2606 4748 6205 7395 8458 9682
0709 2638 4814 6432 7409 8459 9801
0754 2671 4909 6437 7414 8541
0866 2682 5026 6507 7614 8738
0897 2687 5343 6532 7632 8751
0974 2904 5370 6587 7642 8897
1183 3103 5504 6593 7676 8986

## బిఆర్ఎస్ నేతలకు జైలు ఖాయం

≫ చోట్ల పోటీ చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఉమ్మడి రాష్ట్రం నుంచి ఇప్పటి వరకు అధికారంలో ఉన్న రెండు పార్టీలు బీసీలకు ఏం చేశారని ప్రశ్నించారు. బిజెపి అధికారంలోకి వస్తే బిసి నాయకుడిని ముఖ్యమంత్రిని చేస్తామని, ఇది బిజెపితోనే సాధ్యమవుతుందన్నారు. వర్గీకరణతో మాదిగలకు న్యాయం చేస్తామని, ప్రభుత్వ ఆధ్వర్యంలో కమిటీ వేసి వారికి ఏదైతే అన్యాయం జరిగిందో దాన్ని సరిచేస్తామన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో ఏర్పడ్డ తెలంగాణలో సాధించిందేమి లేదన్నారు. ప్రాజెక్టుల పేరుతో లక్షల కోట్ల అవినీతికి కెసిఆర్ ప్రభుత్వం పాల్పడిందని, నిరుద్యోగ యువకులు తమ ఉద్యోగాలు ఎక్కడా అని ప్రశ్నిస్తున్నారన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలలో తేడా ఏం లేదని, రెండు పార్టీలు కుటుంబ పాలనకు నిదర్శనమన్నారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ కుంభకోణాలు చేస్తే, రాష్ట్రంలో ఉన్న పథకాల్లో తమ ఎమ్మెల్యేలే అవినీతికి పాల్పడ్డారని స్వయంగా ముఖ్యమంత్రే ఒప్పుకున్నారని గుర్తు చేశారు. అభివృద్ధిని ప్రక్కన పెట్టి అవినీతిలో కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు పోటీ పడుతున్నాయన్నారు. కాంగ్రెస్ పాలిత ప్రాంతాల్లో ఏ విధంగా పేపర్ లీకేజీలు ఉన్నాయో, తెలంగాణలోనూ బిఆర్ఎస్ హయాంలో అవే లీకేజీలు ఉన్నాయన్నారు. కనీసం ఒక గ్రూప్-1 పరీక్ష నిర్వహించలేని అసమర్థ పాలనను సాగనంపాలన్నారు. ఫామ్‌హౌజ్‌కు తప్ప ప్రజలకు కన్పించని నాయకుడు అవసరమా అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో దోచుకున్నది చాలక ఇప్పుడు కెసిఆర్ దేశం వైపు చూస్తున్నారన్నారు. అందులో భాగంగానే ఢిల్లీ పార్టీలో పొత్తు పెట్టుకొని కోట్ల రూపాయల లిక్కర్ కుంభకోణం చేశారన్నారు. ఈ కుంభకోణంలో ఉన్న ఎవరూ చట్టం నుండి తప్పించుకోలేరన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు రైతును నిలువునా ముంచాయన్నారు. కేంద్ర ప్రభుత్వం కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా 2.75 లక్షల కోట్ల రూపాయలను నేరుగా రైతుల ఖాతాల్లోనే జమ చేసిందన్నారు. అలాగే వారి సంక్షేమానికి కిసాన్ క్రెడిట్ కార్డు అందజేశామన్నారు. తెలంగాణ రైతన్నలకు ఆర్థికంగా చేయూతను అందించేందుకు వారు పండించిన 20 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కేంద్ర ప్రభుత్వం ఎఫ్‌సీవో ద్వారా రంగం సిద్ధం చేసిందన్నారు. తెలంగాణ అభివృద్ధి చెందాలంటే భాజపా అధికారంలోకి రావాలన్నారు. మోడీ గ్యారంటీ ఇస్తే అది ఖచ్చితంగా అమలవుతుందన్నారు. తెలంగాణలో బిసి ముఖ్యమంత్రిని చేసేందుకు తీసుకున్న నిర్ణయానికి అందరూ సంఘీభావం తెలపాలని కోరారు. దుబ్బాక, హుజురాబాద్ ఎన్నికల్లో ట్రైలర్ చూశారని, ఇక సినిమా చూస్తారని అన్నారు. బీఆర్ఎస్ నేతలకు లిక్కర్ స్కాంలో ప్రమేయం ఉందని, ఈ కేసులో వారు జైలుకు వెళ్లడం ఖాయమన్నారు. ఈకార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, ఎమ్మెల్యేలు రఘునందన్ రావు, ఈటెల రాజేందర్, మురళీ యాదవ్, పంజా విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## తనిఖీల్లో రూ. 709 కోట్లు జప్తు

≫ చేస్తున్నామని చెప్పారు. 2290 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారని, 2.5లక్షల ఉద్యోగులు ఎన్నికల విధుల్లో ఉండనున్నారని చెప్పారు. 45వేల మంది తెలంగాణ పోలీసులు, 23,500 హోమ్‌గార్డ్స్ ఇతర రాష్ట్రాల నుంచి వస్తున్నారని వెల్లడించారు. 3వేల మంది ఎక్సైజ్ పోలీసులు, 50వేల మంది టిఎస్ఎస్పీ వాళ్లు విధుల్లో ఉంటారని తెలిపారు.

వీటితో పాటు కేంద్ర బలగాలు విధుల్లో ఉండనున్నారని చెప్పారు. 190 కేంద్ర కంపెనీల బలగాలు తెలంగాణలో విధుల్లో ఉండనున్నాయని, ఆదివారంనాడు 74 కంపెనీల కేంద్ర బలగాలు తెలంగాణకు రానున్నాయని చెప్పారు. రాష్ట్రంలో పోలింగ్‌కు 48 గంటల ముందు 144 సెక్షన్ ఉంటుందని, ఎవరూ ప్రచారాలు,డోర్ టు డోర్ ప్రచారం చేయొద్దన్నారు. వేరేనియోజకవర్గం నుంచి ప్రచారానికి వచ్చిన వాళ్లు వెళ్లి పోవాలన్నారు.

కెటిఆర్‌కు ఇచ్చిన నోటీసుపై ఇంకా వివరణ అందలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 10 విజ్ఞప్తులు చేసిందని, అందులో 9 అమోదం పొందినట్లు వికాస్‌రాజ్ తెలిపారు. రిటైర్డ్ ఐఎఎస్ అధికారి ఏకె గోయల్ ఇంట్లో ఏమీ దొరకలేదని ప్రాథమిక నివేదిక వచ్చిందని, పూర్తిస్థాయి నివేదిక రావాల్సి ఉందన్నారు. పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించడంతో పాటు దివ్యాంగుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు సిఇఒ చెప్పారు.

రవాణా సదుపాయంతో పాటు ప్రతి చోటా ఉండేలా 80వేలకు పైగా వీల్ చైర్స్ సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. బ్రెయిలీ లిపిలోనూ ఓటరు స్లిప్పులు,నమూనా బ్యాలెట్లు ముద్రించినట్లు తెలిపారు. అన్ని ఈవీఎం వాహనాలను జిపిఎస్ సదుపాయంతో ట్రాకింగ్ చేయనున్నట్లు వికాస్‌రాజ్ వివరించారు.

రాష్ట్రంలో 12,311 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, అక్కడ ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు సిఇఒ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 27,051 పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఉంటుందని పేర్కొన్నారు. ఒకటికి మించి పోలింగ్ బూత్‌లు ఉన్న కేంద్రాల వద్ద బయట కూడా కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. పోటీ తీవ్రంగా,గొడవకు అవకాశం ఉన్న చోట ముందు జాగ్రత్త చర్యలు తీసుకొని శాంతి భద్రతల సమస్యలు రాకుండా చూసుకోవాలని చెప్పినట్లుతెలిపారు. మద్యంసరఫరా, పంపిణీ, నిల్వలపై పూర్తిస్థాయిలో దృష్టి సారించాలని ఎక్సైజ్ శాఖను ఆదేశించినట్లు ఆయన పేర్కొన్నారు. పోలింగ్‌కు ముందు చివరి 48 గంటల్లో 144 సెక్షన్ ఉంటుందని, ఈ సమయంలో ఇంటింటి ప్రచారం చేసుకోవచ్చని తెలిపారు. పోలింగ్ రోజు అభ్యర్థులు ఓటర్లకు రవాణా సదుపాయం కల్పించరాదని,మీడియా ప్రతినిధులు ఓటింగ్‌ను వీడియో తీయరాదని అన్నారు. ఇప్పటి వరకు తనిఖీల్లో మొత్తం రూ.709 కోట్ల సొత్తు స్వాధీనం చేసుకోగా... అందులో రూ.282 కోట్ల నగదు, రూ.118కోట్ల విలువైన మద్యం, రూ.40 కోట్ల విలువైన డ్రగ్స్, రూ.186 కోట్లవిలువైన బంగారం, ఇతర ఆభరణాలు రూ.83 కోట్ల విలువైన ఇతర కానుకలు ఉన్నట్లు వివరించారు.

## బాసరలో ఐఐఐటి విద్యార్థి ఆత్మహత్య

**హైదరాబాద్, నవంబరు 26, ప్రభాతవార్త:** నిర్మల్ జిల్లా బాసరలోగల ట్రిబుల్ ఐటిలో విద్యార్థుల ఆత్మహత్యలు ఆగడం లేదు. నాగర్‌కర్నూలు జిల్లాకు చెందిన ప్రవీణ్ కుమార్ బాసర ట్రిపుల్ ఐటిలో మొదటి సంవత్సరం చదువుతున్నాడు. హాస్టల్‌లో వుంటూ చదువుకుంటున్న నాలుగవ అంతస్తులో ఆదివారం మధ్యాహ్నం ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ విషయం అరగంట తరువాత సహచర విద్యార్థులు గమనించి అధికారులకు సమాచారం అందించడంతో వెలుగులోకి వచ్చింది. కాగా ఈ విషయం తెలిసిన వెంటనే పోలీసులు రంగంలో దిగి ఆత్మహత్య చేసుకున్న విద్యార్థి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ఈ ఘటనపై ప్రిన్సిపాల్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ నెల 30వ తేదీన జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు వేసేందుకు తనకు పాస్ కావాలని ప్రవీణ్ కుమార్ కోరి దానిని ఆదివారం ఉదయమే తీసుకున్నాడని, ఇంతలోనే ఈ ఘోరం జరిగిందని సహచర విద్యార్థులు తెలిపారు. ఆత్మహత్యకు పాల్పడ్డ విద్యార్థి తానుండే గది కాకుండా మరో గదిలో ఈ అఘాయిత్యానికి పాల్పడ్డాడు.

## ప్రధాని రోడ్ షో

≫ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, బిజెపి ఓబిసి మోర్చా జాతీయ అధ్యక్షులు డా.లక్ష్మణ్‌తో పాటు పలువురు నేతలు పాల్గొననున్నారు.

ఉదయం 11గంటలకు మహబుబాబాద్‌లో, మధ్యాహ్నం ఒంటి గంటకు కరీంనగర్‌లో బహిరంగ సభలో పాల్గొని ప్రసంగించనున్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఉదయం 10గంటలకు హుజురాబాద్‌లో, 11గంటలకు పెద్దపల్లిలో, 12.30గంటలకు మంచిర్యాల రోడ్ షోలలో పాల్గొననున్నారు. బిజెపి జాతీయ అధ్యక్షులు జెపి నడ్డా ఉదయం 10గంటలకు జగిత్యాలలో 10గంటలకు రోడ్ సో, 11గంటలకు బోధన్‌లో బహిరంగ సభలో, 1గంటలకు బాన్సువాడ, 2.30 గంటలకు జుక్కల్ బహిరంగ సభలో పాల్గొంటారని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి తెలిపారు.

### వారం - వర్జ్యం

తేది : 27-11-2023, సోమవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం
పౌర్ణమి మ.2.46, కృత్తిక మ.1.35,
వ.తె.5.32-7.08,దు.మ.12.11-1.02,
2)మ.2.31-3.16, అనురాధ కార్తె
శుభసమయం ఉ.9.20-10.10
రాహుకాలం ఉ.7.30-9.00 వరకు

### వార్తాఫలం

**మేషం :** కొంతమంది వ్యక్తులతో కలవడం ఇష్టంలేక ప్రయోజనాలను వదులుకుంటారు.

**వృషభం :** ఉన్నతాధికారులతో చాకచక్యంగా వ్యవహరిస్తారు. మీ ప్రతిభాపాటవాలు వెలుగుచూస్తాయి.

**మిథునం :** సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకుంటారు. వైద్య విధానంలో మార్పులు చేస్తారు.

**కర్కాటకం :** ప్రత్యర్థులకు మీ శక్తి సామర్థ్యాలే జవాబు అవుతాయి. క్రయవిక్రయాలను సాగిస్తారు.

**సింహం :** బంధువర్గానికి సంబంధించిన కొన్ని వ్యవహారాలను స్వయంగా పర్యవేక్షిస్తారు.

**కన్య :** ఫలితాలను కూడా అదేవిధంగా సాధిస్తారు. ఆర్థిక సర్దుబాట్లను నేర్పుగా చేయగలుగుతారు.

**తుల :** వృత్తి, ఉద్యోగ వ్యాపారాల పరంగా సానుకూల ఫలితాలు. కీలక విషయాలలో ఓర్పును కనబరచండి.

**వృశ్చికం :** ధనమే అన్నింటికి మూలమని నమ్ముతారు, ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది.

**ధనుస్సు :** సంతాన యోగక్షేమాలకు అధిక ప్రాముఖ్యతనిస్తారు. భాగస్వామ్య వ్యాపారాలలో జాగ్రత్తలు అవసరం.

**మకరం :** ఒకానొక ముఖ్యమైన కార్యక్రమం వాయిదా పడుతుంది. ఆశించిన ధనసహాయం లభిస్తుంది.

**కుంభం :** మేనేజ్‌మెంట్ రంగంలోని వారికి అనుకూలం. ప్రయాణ సూచన. బహుమతులను అందుకుంటారు.

**మీనం :** నూతన వ్యాపారాలు ప్రారంభించడానికి అనుకూలం. చెప్పుకోదగిన ఇబ్బందులేర్పడవు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

ఖమ్మం fb.com/vaartha

PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

27-11-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 297 పేజీలు : 8+16 వెల : 6.50



మరో 17 మంది బందీలను విడిచిపెట్టిన హమాస్ 5వ

పంజాబ్, హర్యానా రైతులు మళ్లీ నిరసన


# బిఆర్ఎస్ నేతలకు జైలు ఖాయం

● కాంగ్రెస్‌ది సుల్తాన్ పాలన, బిఆర్ఎస్‌ది నిజాంపాలన.. అవినీతిలో రెండూ రెండే, ● నీళ్లు నిధుల పేరుతో అప్పులు మిగిల్చారు ● తూప్రాన్ బహిరంగసభలో ప్రధాని మోడీ



ఆదివారం తూప్రాన్ బహిరంగసభలో ప్రధాని మోడీ



ఆదివారం తూప్రాన్ బహిరంగసభకు హాజరైన జనసందోహం

**సంగారెడ్డి బ్యూరో, నవంబరు 26 ప్రభాతవార్త:** కాంగ్రెస్‌దీ సుల్తాన్‌ల పాలన.. బిఆర్ఎస్‌దీ నిజాంల పాలన అని, అవినీతిలో రెండు పార్టీలు ఒకటే అని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అన్నారు. ఆదివారం మెదక్ జిల్లాలోని గజ్వేల్ నియోజకవర్గం తూప్రాన్‌లో నిర్వహించిన బహిరంగ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు వేరు వేరు కాదని, కార్బన్ పార్టీలు అన్నారు. వారిద్దరితో జాగ్రత్తగా ఉండాలని, తెలంగాణ కీర్తిప్రతిష్టలు పెంచే పార్టీ బిజెపి ఒక్కటే అన్నారు. బిజెపికి భయపడి అమేథి నుంచి రాహుల్ గాంధీ, గజ్వేల్ నుండి కెసిఆర్ పారిపోయారన్నారు. కెసిఆర్ ఓటమి భయంతోనే రెండు

≫2

# దుబ్బాక 'పాఠం'తోనే సిఎంనయ్యా



ఆదివారం దుబ్బాక బహిరంగసభలో మాట్లాడుతున్న సిఎం కెసిఆర్, హాజరైన జనసందోహం

50 యేళ్లు పాలించిన కాంగ్రెస్ ఏంచేసిందో అంతా చూశారు..

పదేళ్లలో ఏం చేశామన్నదీ చూశారు..

తెలంగాణ ఆత్మగౌరవ పార్టీ బిఆర్ఎస్: సిఎం కెసిఆర్

**దుబ్బాక /జగిత్యాల, నవంబరు 26, ప్రభాతవార్త:** ప్రజాసౌమ్య ప్రక్రియ ఉన్నప్పటికి కూడా రావల్సి పరిణతి రాలేదు, రాజకీయ పరిణతి ఎక్కడైతే వచ్చిందో అక్కడ సమాజం, దేశం అభివృద్ధిలో దూసుకు పోతుందని తెలంగాణ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు అన్నారు. అదివారం దుబ్బాక పట్టణంలో ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభకు ముఖ్యాతిథిగా సిఎం కెసిఆర్ హాజరై మాట్లాడారు. పుట్టిన గడ్డకంటే చదువుకున్న గడ్డకంటే గొప్పది ఏదికూడ ఉండదని చరిత్ర చెపుతుందని, నేను ఈ దుబ్బాకలోనే హైస్కూల్ చదువుకున్నాను, దుబ్బాకతోని నాకు ప్రత్యేక అనుబంధం ఉందన్నారు. ఈ రోజు ఇక్కడ చక్కగా నిలబడి మాట్లాడుతున్నానంటే, ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగానంటే దుబ్బాక పాఠశాల పెట్టిన బిక్షవల్లనే నేను ఈ స్థాయిలో ఉన్నానన్నారు. ప్రజాసౌమ్యం పరిణతి ఉన్నప్పటికి కూడా రావల్సి పరిణతి రాలేదు, రాజకీయ పరిణతి ఎక్కడైతే వచ్చిందో అక్కడ అభివృద్ధి జరిగిందన్నారు. ఎలక్షన్ వచ్చినప్పుడు

≫7

# కెసిఆర్ మెక్కిన నిధులు కక్కిస్తాం

కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 'ధరణి'తో దోచుకున్న భూములు పంచుతాం

బిజెపి లబ్ధికే మజ్లిస్ దేశవ్యాప్త పోటీ

కామారెడ్డిలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్



ఆదివారం కామారెడ్డి బహిరంగసభలో మాట్లాడుతున్న రాహుల్‌గాంధీ

**కామారెడ్డి, నవంబరు 26,ప్రభాతవార్త:** తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ మెక్కిన నిధులు కక్కిస్తామని రాహుల్ సంచలన ప్రకటన చేశారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి రాగనే ధరణిపేరుతో కెసిఆర్ లాక్కొన్న భూములను అవినీతితో సంపాదించిన సంపదనను ప్రజలకు పంచుతామని ఆయన హామి ఇచ్చారు. బిజెపి పని తెలంగాణలో అయిపోయింది బిసి సిఎం అంటున్నారు కానీ ముందు రెండుశాతం ఓట్లు తెచ్చుకోవాలని అఖిల భారతకాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఎద్దేవా చేశారు. ఆదివారం కామారెడ్డిలో రాహుల్‌గాంధీ ఎన్నికల ప్రచారంలో పాల్గొని ప్రజలనుద్ధేశించి ప్రసంగించారు. ధరణిపేరుతో ముఖ్యమంత్రి వేలకోట్ల రూపాయలు దోచుకున్నారు. కాళేశ్వరంలో వేలకోట్ల అవినీతి జరిగిందని ఆయన ఆరోపించారు. కాళేశ్వరం కట్టడానికి ముఖ్య ఉద్దేశ్యం నీళ్లకోసం కాదు డబ్బులు దోచుకోవడానికి మాత్రమే అని ఆయన అన్నారు. దళితబంధు లబ్దిదారులనుంచి కమిషన్‌ల పేరిట దోచుకుంటున్నారు. పేపర్ లీక్‌తో నిరుద్యోగులు రోడ్డున పడేశారు.

కాంగ్రెస్ ఏం చేసిందని కెసిఆర్ పదేపదే ప్రశ్నిస్తారు. ఆయన చదువుకున్న పాఠశాల ఆయన ప్రయాణం చేసే రోడ్డు కాంగ్రెస్ హాయంలో వేసినవే, నిజానికి కాంగ్రెస్ చేసిన అభివృద్ధి మాత్రమే శాశ్వతంగా నిలిచిపోతుందని వీరి నాసిరకం కట్టడాలు పేకమేడల్లా కూలుతున్నాయని గుర్తుచేశారు. నాణ్యతలేక పోవడంతో కాళేశ్వరం డ్యాం కుంగిపోయింది. బిజెపి, బిఆర్ఎస్ రెండూ

≫2

## నేడు హైదరాబాద్‌లో ప్రధాని రోడ్ షో

ఆర్‌టిసి క్రాస్ రోడ్డు నుంచి కాచిగూడ వరకు

**హైదరాబాద్, నవంబరు 26 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎన్నికల్లో భాగంగా ప్రధాన మంత్రి నరేంద్రమోడీ రోడ్ షో సోమవారం నిర్వహించనున్నారు. సోమవారం సాయంత్రం 4గంటలకు ఆర్‌టిసి క్రాస్ రోడ్ నుంచి నారాయణగూడ, వైఎంసిఎ, కాచిగూడ చౌరాస్త వీరసావర్కర్ విగ్రహం వరకు రోడ్ షోలో పాల్గొననున్నారు. ప్రధానితో పాటు

≫2

# తనిఖీల్లో రూ. 709 కోట్లు జప్తు



● ఇవిఎంల పరిశీలన పూర్తి.. ● ఎన్నికల విధుల్లో 2.5 లక్షల ఉద్యోగులు: సిఇఒ వికాస్ రాజ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబరు 26:** గురువారం జరగనున్న అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ కోసం అన్ని ఏర్పాట్లను పూర్తి చేస్తున్నామని, పోటీ తీవ్రంగా, గొడవకు అవకాశం ఉన్న చోట పోలీసులు... ముందు జాగ్రత్త తీసుకొని శాంతి భద్రతల సమస్యలు రాకుండా చూసుకోవాలని చెప్పినట్లు తెలంగాణ సిఇఒ వికాస్‌రాజ్ పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం బిఆర్‌కెఆర్ భవన్‌లో ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. రాజకీయ పార్టీలు చేసిన ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈవీఎలం పరిశీలన పూర్తయిందని, 29న పోలింగ్ మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ చేస్తామని వెల్లడించారు. ఈనెల 30న రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో పోలింగ్ జరగనుంది. ఈ నేపథ్యంలో హోమ్ ఓటింగ్ పూర్తి అయిందని, లక్షా 68వేల ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ ఇచ్చామన్నారు. 26,600 హోమ్ ఓటింగ్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకున్నారని సిఇఒ వికాస్‌రాజ్ తెలిపారు. ఎపిక్ కార్డ్స్ ప్రింటింగ్ పూర్తయిందని, బిఎల్ఓ ద్వారా డిస్ట్రిబ్యూట్

≫2




వార్త

గొడ్డలివే నరికిన చెట్టు చిగురిస్తుంది. అయితే మాటలచేత చెడిన పని మాత్రం చక్కబడదు.

-విదురనీతి

# అవినీతికి కళ్లెం.. మాటల్లోనే!

శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలంటారు. అవినీతిని అరికట్టేందుకు ఎన్ని చట్టాలు చేస్తున్నా, మరెన్ని చర్యలు తీసుకుంటున్నా ఏదో ఒక రూపంలో అవినీతి పెరుగుతున్నదే తప్ప తగ్గడం లేదు. అలాగే ఎంతగా అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు చేపట్టేకొద్దీ అవినీతి అంతగా పెరిగిపోతున్నది. అవినీతి, అభివృద్ధి కలిసి పయనించలేవు. అభివృద్ధి ముందుకు అడుగులు వేస్తుంటే అవినీతి వెనక్కి గుంజుతుంటుంది. తెలుగు రాష్ట్రాల్లో అవినీతిని అదుపు చేసేందుకు పటిష్టమైన చర్యలు తీసుకుంటామని ఎంతటివారినైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని పాలకులు ఎన్నోసార్లు హెచ్చరికలు జారీ చేశారు. పదేపదే ప్రకటనలు గుప్పించారు. ఆమాటకొస్తే దేశ వ్యాప్తంగా కూడా అవినీతి మామూలు స్థాయిలో లేదు. అవినీతి ఏ రూపంలో ఎక్కడ ఉన్నా కూకటివేళ్లతో పెకిలించివేస్తామని కేంద్ర పెద్దలుకూడా ఎన్నోసార్లు వక్కాణించారు. కానీ ఆచరణకు వచ్చేసరికి అవి మాటల వరకే పరిమితమవుతున్నాయి. ప్రధానంగా అవినీతి రెండు, మూడు రకాలుగా ఉంటుంది. అందులో ఒకరకం మూడో మనిషికి కనపడదు. ఇచ్చిపుచ్చుకునే చేతులు రెండూ అదృశ్యంగానే ఉంటాయి. ఆ అదృశ్య హస్తాలు మూడోనేత్రానికి దృశ్యమానమయ్యే అవకాశం ఉండదు. సమయం, సందర్భాలను బట్టి వదంతులు, ఆరోపణలు, నిజానిజాలు వ్యక్తిగత గుణగణాలు, గత, ప్రస్తుత పరిస్థితులను బట్టి వనరుల తాహతును బట్టి ఎవరికివారు ఊహాజనితమైన నిర్ణయానికి రావాల్సిందే. అంతేకాని ఇది ఫొటోలతోనో, ప్రత్యక్ష సాక్ష్యులతోనో రుజువు చేయడం సామాన్యులకు సాధ్యమయ్యేపనికాదు. ముడుపులు ఇచ్చినవారు, తాము ఇచ్చినట్టు చెప్పరు. తీసుకున్నవారు తాము తీసుకున్నట్లు వెల్లడించరు. ఎవరైనా ఆరోపించినా ఇద్దరు కలిసి ఖండిస్తారు. ఈ అవినీతిని అరికట్టడానికి కొంత కష్టపడాల్సి వస్తుంది. అలాంటి అవినీతిని కూడా కొన్ని సందర్భాల్లో మన దర్యాప్తు సంస్థలు అహర్నిశలు కృషి చేసి వ్యూహాలతో వెలికి తీయగలుగుతున్నారు. కానీ మరొక రకం అవినీతి బాహాటంగా ప్రజలందరి ముందు వికృతరూపం ధరించి నాట్యం చేస్తున్నా పట్టించుకోకపోవడం దురదృష్టకరం. గతంలో పాలించిన నేతలుకొందరు ఇలా అప్రతిష్టపాలైన సంగతి అందరికి తెలిసిందే. ఈ విషయంలో నిర్లక్ష్యం చేస్తే ఆ తర్వాత ఏర్పడే పరిణామాలు పాలకులను చుట్టుముట్టక తప్పవు. ప్రజలకు ప్రత్యక్షంగా సంబంధం ఉన్న విభాగాల్లో జరుగుతున్న అవినీతే ప్రభుత్వాలను అప్రతిష్టపాలు చేస్తుంది. మునిసిపల్, పోలీసు, రెవెన్యూ, ఎక్సైజ్ తదితర శాఖల్లో బాహాటంగా జరుగుతున్న అవినీతి అందరికి తెలిసిందే. ముఖ్యంగా హైదరాబాద్ ట్రాఫిక్ విభాగంలో పోలీసుల ధాటికి ద్విచక్రదారులు ఎగువ మధ్య తరగతి వాహనదారులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. నెలనెలా ఎవరెవ్వరు ఎంత మామూలు తీసుకుంటున్నారో బహిరంగంగానే చర్చ జరుగుతున్నది. ప్రజలను పీడించి బాహాటంగా తీసుకుంటున్న అవినీతే అసలు సమస్య. కొందరు అధికారులు బరితెగించిపోతున్నారు. ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలున్న శాఖలతో ఈ అవినీతి పెరగడం ఆందోళన కలిగిస్తున్నది. కష్టపడకుండా వీలైనంత త్వరగా లక్ష్మీపతులు కావాలనే దురాశ ఉన్నత స్థాయిలో కూడా పెరగడంతో ఈ దుష్పరిణామాలు సంభవిస్తున్నాయి. బాధ్యత కలిగిన ఉన్నత పదవుల్లో ఉన్న కొందరు అధికారులు సైతం డబ్బు ఆశలోపడి మరే విషయాలు పట్టించుకోవడం లేదు. గౌరవమర్యాదల గూర్చి ఆలోచించడం లేదు. డబ్బు సంపాదనే ధ్యేయంగా పని చేస్తున్నారు. ఇలాంటి ఆలోచనలే కొందరి అధికారులను, మరికొందరు ఉద్యోగులను అడ్డమైన గడ్డితినేందుకుప్రోత్సహిస్తుంది. దిగజారుతున్న ఈ మానవతా విలువల పరిస్థితుల పట్ల నిజాయితీపరులైన అధికారుల వేదన మౌన రోదనగా మిగిలిపోతున్నది. విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అవినీతి నిరోధకశాఖ అంటూ విభాగాలను పెంచుకుంటూ పోతున్నారనే తప్ప అక్కడ సమర్థులు, అంకిత భావం కలిగిన అధికారులను నియమించడంలో విఫలమవుతున్నారేమోననిపిస్తున్నది. ప్రభుత్వం చేపట్టే సంక్షేమ కార్యక్రమాల్ల జరుగుతున్న అవినీతి గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఏ పథకం ప్రవేశపెట్టినా అవినీతిపరులకు కల్పతరువుగా మారిపోతున్నాయి. ఏదోరూపంలో హస్తలాఘవం ప్రదర్శించి కమిషన్లు అందుకుంటున్నారు. చివరకు దళితులకు ఇస్తున్న దళితబంధు పథకంలో కూడా కమిషన్ల కోసం కక్కుర్తిపడ్డారంటే ఏమనుకోవాలి? దళారుల పాత్ర పెరిగేకొద్దీ అవినీతి విజృంభించిపోతున్నది. రాజకీయ అండఉంటే ఎంతటి అవినీతికి పాల్పడినా తమకుఎలాంటి ఇబ్బందులు ఉండవనే ధైర్యం ఈ లంచగొండి అధికారుల్లో పెరిగిపోతున్నది. తెలుగురాష్ట్రాలు ఆర్థికపరంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. తెలంగాణ ధనిక రాష్ట్రంగా చెప్పుకున్నా ఆర్థికపరిస్థితి అంతంత మాత్రంగానే ఉన్నది. ఆంధ్రప్రదేశ్ పరిస్థితి అయితే మరింత దారుణంగా ఉంది. ఉద్యోగులకు నెలనెలా ఇచ్చేజీతాలు చెల్లించేందుకు ఇబ్బందిపడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ఇప్పటికే లక్షలాది కోట్ల అప్పులు చేశారు. వడ్డీరూపేణ యేటా వేలాది కోట్ల రూపాయలు చెల్లిస్తున్నారు. ఇలా అప్పులు తెచ్చుకున్న నిధులు అవినీతిపరుల పాలుకాకుండా చూడాల్సినబాధ్యత పాలకులపై ఉంది. తెచ్చిన, తెస్తున్న కోట్లాది రూపాయలు వడ్డీతోసహా ప్రతిపైసా ప్రజలే చెల్లించాలనే వాస్తవాన్ని పాలకులు విస్మరించకూడదు. అంతేకాదు అవినీతిని అదుపు చేయకుండా ఎన్ని అప్పులు చేసినా పన్నుల రూపేణా ప్రజల నుండి ముక్కుపిండి ఎన్నివేల రూపాయలు వసూలు చేసి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినా ఆశించిన ఫలితాలు చేకూరవు.

మాటలతో నీ శక్తిని వ్యర్థం చేయక, కార్యరూపంలో సాధించి చూపెట్టు.




స్వామి వివేకానంద

ప్రకృతివలె మాటలు కూడా మనలోని అంతరాత్మను సగం బహిర్గతపరచి, సగం దాచిపెడతాయి.



టెనిసన్

# ప్రజావాక్కు



## ఎన్నికల సిబ్బందికి ఓటు హక్కు!

తెలంగాణలో రాష్ట్రంలో మరోవారంలో జరగబోయే ఎన్నికల యజ్ఞంలో ప్రత్యక్షంగా విధులు నిర్వహించే ఎన్నికల సిబ్బందికి ఓటు హక్కును కల్పించడంలో రాష్ట్రవ్యాప్తంగా అయోమయం నెలకొంది. రాష్ట్ర ఎన్నికలఅధికారులు స్పష్టమైన విధి విధానాలు నిర్దేశించినప్పటికీ క్షేత్రస్థాయిలో అవి అమలు కావడం లేదు. ఉద్యోగులకు బ్యాలెట్ ఎవరు ఎక్కడ ఇస్తారు. ఆ బ్యాలెట్ ఏ తేదీ వరకు వినియోగించవచ్చు అనే అంశం ఒక్కో ప్రాంతంలో ఒక్కో విధంగా ఉంది. ఉన్నతాధికారులు ఇప్పటికైనా స్పష్టత ఇవ్వాలి. సాధారణ పౌరులకు ఇచ్చే ప్రాధాన్యత మేధావి వర్గంగా, ఉద్యోగ వర్గంగా ఉన్న ఎన్నికల సిబ్బందికి ఇవ్వకపోవడం ప్రజాస్వామ్య విధానానికి తూట్లు పొడిచినట్లే. ప్రతి ఉద్యోగి తప్పని సరిగా ఓటు హక్కును వినియోగించుకునేలా సత్వరం చర్యలు చేపట్టాలి. ఈ విషయంలో రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి దృష్టి సారించాలి.

-సుగంధ శ్రీనివాస్, కరీంనగర్‌జిల్లా

## నరమేధంలో నాలుగు రోజుల విరామం

ఇజ్రాయెల్, హమాస్ మధ్య జరిగిన ఒప్పందం వల్ల పాలస్తీనాలో నాలుగు రోజుల పాటు యుద్ధం నిలవడం కొంచెం కంటి తుడుపు. వేలాదిమంది అమాయక పౌరులు రోజూ ప్రాణాలు పోగొట్టుకుంటున్న యుద్ధంలో కొన్నిఊపిరులు అయినా మిగులుతాయని కొంచెం ఆశ. అక్టోబర్ ఏడున హమాస్ దాడి చేసి 1200 మంది ఇజ్రాయెల్ పౌరుల ప్రాణాల్ని బలి తీసుకోగా, అక్కడి నుండి ఇజ్రాయెల్ విరుచుకుపడి పాలస్తీనాలో గాజా ప్రాంతంలో 14వేల మంది ఉసురుతీసింది. అందులో పౌరులు ఎక్కువ. తీవ్రవాదులు తక్కువ. ఇల్లు, ఆస్పత్రి, పిల్లలూ అని చూడకుండా దొరికిన వాటిని దొరికినట్టే ధ్వంసం చేసింది. ఆ ప్రాంతంలోకి ఆహారం, మందులు, మంచినీళ్ల తదితర మానవతా సాయంకూడా అందనివ్వలేదు. ప్రస్తుతం హమాస్ చేతిలో ఉన్న బందీలు, ఇజ్రాయెల్‌లో ఉన్న పాలస్తీనా ఖైదీల మార్పిడి ఒప్పందంతో నాలుగు రోజుల శాంతి సంధి సాధ్యమైంది.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

## బస్సుల కొరతను అధిగమించాలి

ఆర్టీసీసంస్థ ఉదయం, సాయంత్రం వేళలలో అరకొర బస్సులు నడపడంవల్ల సామాన్య ప్రజలు బాగా ఇబ్బందులకు గురవుతున్నారు. చాలాబస్సులలో ఉదయం, సాయంత్రంనిలబడి ప్రయాణం చేస్తున్నారు. కొన్ని రూట్‌లలో అయితే ఫుట్‌బోర్డుపై నిలబడి ప్రయాణం చేస్తున్నారు. ఆర్టీసీ సంస్థవారు మేల్కొనవలసిన అవసరం, అవశ్యకత చాలా ఉంది.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

## ఉద్యోగాల కోసం యువత విదేశాలబాట

పరాయి పాలనలో మగ్గిపోయి, వారికి ఊడిగం చేయలేక అనేక పోరాటాలు, బలిదానాలుచేసి, తెచ్చుకున్ననేటి స్వతంత్ర భారతంలో డెబ్బై సంవత్సరాల తర్వాత కూడా మన యువతకు స్వదేశంలో ఉద్యోగ కల్పన చేయలేక విదేశాలకు పంపే దుస్థితికి మనం తలదించుకోవాల్సిందే. అనేకమంది విదేశీయులకు మన దేశ సంస్కృతి, సాంప్రదాయాలపట్ల మక్కువ ఉన్నా వారికక్కడికి వస్తే బతకడం కష్టమని బలంగాఉంది. అన్ని రాష్ట్రాలలోని ప్రాంతీయ ప్రభుత్వాలు మారాష్ట్రంలోని ఫ్యాక్టరీలలో ఉద్యోగాలు మాకే అంటున్నా కార్యాచరణ నిర్వీర్యమవుతుంది. ఉపాధి దొరకని కూలీలు పక్క రాష్ట్రాలకు వలసపోవడం వేలెత్తి చూపిస్తుంటే ఉద్యోగం దొరకని యువతరాష్ట్రాలు, దేశాలు దాటుతుంటే ఈ వలసలకు కేంద్రం వైఫల్యం కదా! ఉన్నత విద్య, ఉద్యోగమంటూ ప్రతియేటా అన్ని దేశాల నుండి అగ్రరాజ్యం అమెరికాకు, ఇంకాఆస్ట్రేలియా, లండన్, కెనడా, ఇలాలక్షల సంఖ్యలో వెళ్తున్న వారిలో మన దేశం ముందుంది. అక్కడే సెటిల్ అయి అక్కడి పౌరసత్వం పొంది స్వదేశాన్ని చీదరించుకుంటూ విదేశీయులా బతుకుతున్నారు.

-జోస్యుల వేణుగోపాల్, హైదరాబాద్

## చట్టాల్లో మార్పు అవసరం

అవినీతి అక్రమ సంపాదన వంటి నేరాలు చేసి జైలుకెళ్లిన రాజకీయ ప్రముఖులకి బెయిల్ ఇవ్వకూడదు. ఇస్తే వారు సాక్షులని బెదిరించడం డబ్బుని ఖర్చుపెట్టి తీర్పు తమకి అనుకూలంగా వచ్చేలా చేసుకోవడం అధికారుల అండదండలతో కేసులను నీరుగార్చే వంటి పనులు చేయవచ్చు. అందుకే ఇలాంటి వారికి బెయిల్ ఇవ్వటం కాకుండా వారు ఏతప్పు చేయలేదని రుజువయ్యాక ఒకేసారి జైలు నుంచి విడుదల చేయాలి. లేదంటే తమను అక్రమంగా అరెస్టు చేశారని ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందని తమను వేధిస్తోందని ప్రసార మాధ్యమాల ద్వారా ప్రచారం చేసుకుని రాజకీయ లబ్ధి పొందుతారు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

## ఇప్పటి పరిస్థితుల మాటేమిటి?

రాష్ట్ర పాలకులు అప్పుడెప్పుడో 40ఏళ్ల నాటి పరిస్థితులను ఏకరవు పెడుతున్నారు. ఆరోజుల్లో అన్నిఆకలి చావులు. ఆత్మహత్యలు అని విమర్శిస్తున్నారు నాటి పాలకుల మీద నోరుపారేసుకుంటున్నారు. ఇప్పుడు మాత్రం ఇవితక్కువగా ఉన్నాయా? పరీక్షలు సక్రమంగా నిర్వహించలేకపోవడం వల్ల విద్యార్థులు, అప్పులపాలై రైతులు, నిరుద్యోగులు, యువతులు ఇలా ఎందరు బలవన్మరణాలకు పాల్పడడంలేదు.

-మిథునం, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ప్రజల్లో రాజకీయ చైతన్యం రావాలి!

**ప్రజాస్వామ్యపాలనలో ఎన్నికయ్యే పాలకవర్గం, ప్రజలకు జవాబుదారీతనంతో పనిచేయాల్సిన అవసరం ఉన్నదది. అలాగే 'అడగనిదే అమ్మయినా అన్నం పెట్టదు' అనే సామెత మాదిరిగా ప్రతిఒక్కరూ న్యాయపరంగా ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవల్సిన అవసరం ఉన్నది. కావున ఆ ధోరణిలో అడుగులు వేయాలి. ఎప్పుడైతే సమాజంలో ప్రతిఒక్కరికి రాజకీయ చైతన్యం కలిగి తమ హక్కుల సాధనలో పోరాటపటిమను చూపుతూ, అభివృద్ధికి పాటుపడే ప్రభుత్వాలను ఎన్నుకుని, అనుక్షణం అప్రమత్తం చేస్తూ నిస్వార్థంగా ప్రతిఒక్కరికీ మేలు జరిగే విధంగా అర్హత కలిగిన వారందరికీ నిష్పక్షపాతంగా ప్రభుత్వ ఫలాలు అందే విధంగా పాటుపడుతూ యువత ముందుకు సాగాలని ఆశిద్దాం.**



డా.పోలం సైదులు

ప్రస్తుత భారతీయ సమాజంలో ఎందరో విద్యావేత్తలు, మేధావులు, ధనవంతులున్న ప్రతిఒక్కరు పాలకవర్గ అదినాయకత్వంలో పనిచేయాల్సిందే. మనది గొప్ప ప్రజాస్వామిక దేశం. అందులో ప్రపంచంలోనే అతిపెద్ద దృఢ, లిఖిత రాజ్యాంగం కలదు. ఆనాడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నిమ్న, బడుగు, బలహీనవర్గాల ప్రజలకు మేలు చేయడానికి, వారికి పాలకవర్గంలో చోటు కల్పించడానికి అవకాశాలు కల్పించారు. కానీ రాజ్యాంగంలోని లొసుగులను ఉపయోగించుకుంటూ, ఎప్పటికప్పుడు వారికి అనుకూలమైన సవరణలు చేసుకుంటూ, ప్రజాస్వామ్యంలో జరిగే ఎన్నికలకు డబ్బున్న వారికి అవకాశాలు కల్పించే విధంగా వాతావరణాన్ని కల్పించి, నేటికీ ఇంత శాస్త్ర సాంకేతిక అభివృద్ధి గావించిన పేద ప్రజలకు పాలకవర్గంలోకి రానివ్వకుండా జాగ్రత్తలువహిస్తూ, అల్పసంఖ్యాక ప్రజలు పెత్తనం చెలాయిస్తున్నారనడంలో ఎలాంటి అతిశయోక్తిలేదు. కుల ప్రాతిపదికన సమాజంలో విభిన్న కులాలలో చదువుకున్న మేధావులు రాజ్యాంగాన్ని అర్థంచేసుకొని తమ హక్కులసాధనకై తమ ప్రజలను మమేకం చేసుకుంటూ చైతన్యపరుస్తూ ముందడుగు వేసే ప్రయత్నంలో 'విభజించి- పాలించు' అనే ధోరణితో ఎక్కడికక్కడ వర్గాలుగా చీల్చి, అనైక్యతకు పాల్పడుతూ, నామమాత్రంగా అరకొర అవకాశాలు కల్పిస్తూ, ఎలాంటి నిర్ణయాధికారాలు తీసుకోకుండా, ఉత్సవ విగ్రహాలుగా మారుస్తున్నారనడంలో నిజంలేకపోలేదు. రాజ్యాంగపరంగా నామమాత్రంగా ఎన్నికవుతున్నారు తప్ప తమ ప్రజల కోసం చేయాలనుకున్న పనులుచేయలేని పరిస్థితులు దాపురిస్తున్నాయనడంలో ఎలాంటి అవాస్తవం లేదు. విద్యఉద్యోగ అవకాశాలలో రాజ్యాంగపరంగా వస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ బడుగు, బలహీన వర్గాల ప్రజలు వివిధ రంగాల్లో ఉన్నతమైన స్థానంలో నెలకొన్నారు. కానీ పుట్టిపెరిగిన నేపథ్యంలో మొదటగా తమకుటుంబాలను ఆర్థికంగా బలోపేతానికి కృషిచేస్తూ ప్రస్తుతం నెలకొంటున్న పరిణామాల దృష్ట్యారాజకీయంగాఎలాంటి సాహసాలకు పూనుకోవడం లేదనడంలో నిజం లేకపోలేదు. అక్కడక్కడ అరకొరగా సమాజ శ్రేయస్సుకాంక్షించి రాజకీయంగా అడుగులు వేస్తూ, ప్రజలను చైతన్యవంతం చేయడానికి పూనుకుంటే, వారిపై రకరకాలుగా కక్ష్యసాధింపు కార్యక్రమాలకు నోచుకోని రాజకీయ మనుగడ లేకుండా చేయడానికి ప్రయత్నిస్తున్నారు. ఇంకెవరైనా ఇలాంటన్నింటిని ధైర్యంతో అధిగమించి, ముందుకెళితే ఏదో ఒకపార్టీకి ఆకర్షింపబడి, అనుకున్న లక్ష్యాల నెరవేరనకు నోచుకోలేకపోతున్నారు. సమాజంలో మహిళలకు రాజ్యాంగపరంగా 33 శాతం రిజర్వేషన్స్‌కలిగి ఉన్నారు. గత కొంతకాలంగా పురుషులకు సరిసమానంగా అన్ని రకాల కార్యకలాపాలలో పాల్గొంటూ 'మాకు ఎవరు సాటి లేరు' అని నిరూపిస్తూ చట్టసభలలో 50 శాతం రిజర్వేషన్స్ కావాలని పోరాడి పార్లమెంటులో సాధించారు. ఇక ముందు ఆచరణలోకి సైతం రాబోతుంది. కానీ క్షేత్రస్థాయిలో అక్కడక్కడ 'ఆడచాటు మగపెత్తనం' రాజ్యాంగపరంగా మహిళ ఎన్నికైన, వారిని అడ్డంపెట్టుకొని మగవారే అధికారం చెలాయిస్తూ, రాజకీయంగా ఎదగనివ్వడం లేదనడంలో ఎలాంటి అబద్ధంలేదు. ఇంటికి దీపం ఇల్లాలు అంటారు. ప్రస్తుతం అధిక శాతం కుటుంబాలలో మహిళా నిర్ణయాలే శిరోధార్యం. అలాంటి కుటుంబాలే అభివృద్ధివైపు అడుగులు వేస్తున్నాయి అనడం సైతం జగమెరిగిన సత్యం. వారికి పూర్తి స్వేచ్ఛను ఇస్తే వారితెలివి రుజువు చేసుకోవడానికి అవకాశం ఏర్పడుతుంది. అంతెందుకు దేశానికి ఇందిరాగాంధీ గారు ప్రధానిగా పగ్గాలుచేపట్టి ఒక మహిళా శక్తిఏంటో నిరూపించ



లేదా? ప్రతిభాపాటిల్ గారు దేశ ప్రథమ పౌరురాలుగా, రాష్ట్రపతిగా, విధులు నిర్వహించలేదా? సుష్మాస్వరాజ్ గారు ప్రధాన ప్రతిపక్ష నేతగా పనిచేయలేదా? షీలాదీక్షిత్, మాయావతి, జయలలిత, మమతా బెనర్జీ, వసుంధర రాజే, సుచేతా కృపాలాని, ఉమా భారతి, రబ్రీదేవి, ఆనందిబెన్, పటేల్ ఇలా వివిధ రాష్ట్రాలకు ముఖ్యమంత్రులుగా, మంత్రులుగా కేంద్ర మంత్రులుగా సేవలు చేయలేదా? చేస్తలేరా? అలాగే విభిన్న రంగాలలో స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకుంటూ అగ్రస్థానాలకు చేరుకున్న వారెందరో ఉన్నారు. అలాంటిది ప్రస్తుత రాజకీయాలపట్ల మహిళామణులు దృష్టి సారించాల్సిన అవశ్యకత ఎంతైనా ఉన్నది. నిస్వార్థపూరిత పాలన జరగాలంటే ముందుగా పౌరులందరికీ రాజకీయ చైతన్యం రావాలి. ప్రతి ఒక్కరికి రాజ్యాంగం పట్ల అవగాహన, హక్కులు, విధుల గురించి తెలిసిఉండాలి. సమాజంలో ఎవరి జనాభా ఎంత? వారుపొందే అవకాశాలు ఎన్ని? జరగాల్సిన అభివృద్ధి ఎంత? ఆర్థిక వనరులు ఎలా ఉన్నాయి? తక్షణమే చేయాల్సిన కార్యకలాపాలు ఏమిటి? పాలకపక్షాలు అనుసరిస్తున్న తీరు ఎలా ఉంది? ఎక్కడ అన్యాయం జరుగుతుంది? వాటిని అరికట్టే మార్గాలు ఏమిటి? ప్రతిపక్షపాత్ర ఎలా ఉండాలి? ప్రసార సాధనాల పనితీరు ఎలా ఉండాలి? ప్రతిపౌరుడు బాధ్యతాయుతంగా ఎలా ప్రవర్తించాలి? సమయానికనుగుణంగా ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలి? ఇలా పలు రకాల అంశాల పట్ల ప్రతిపౌరుడికి అవగాహన ఉండాల్సిన అవసరం ఉన్నది. అందుకే సామాజిక అంశాలు, రాజ్యాంగం పట్ల అవగాహన కల్పించే పాఠ్యాంశాలు, పాఠశాల విద్యనుండి వారి వయసుకు తగినట్లుగా ప్రతి తరగతిలో పొందుపరిచి, ప్రస్తుత వర్తమాన అంశాలపై ఆలోచింపచేసే విధంగా బోధన కొనసాగాలి. అలాగే ప్రసార సాధనాల ద్వారా ప్రతి ఒక్కరిని చైతన్యపరిచే కార్యక్రమాలు చేపట్టాలి. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో వస్తున్న పలు విప్లవాత్మకమైన మార్పులను ఆసరాగా చేసుకుని ప్రతి ఒక్కరిలో రాజకీయ చైతన్యం కలిగేలా, ప్రజాస్వామిక ఎన్నికల విధానంలో డబ్బులు ఖర్చుపెట్టే విధానానికి స్వస్తిపలికే పనులకు పూనుకోవాల్సిన బాధ్యత పాలకపక్షాలపైన ఎంతైనా ఉన్నది. సమాజంలో అధికశాతంలో చదువుకున్న యువత ఉన్నది. ప్రతి ఒక్కరి వద్ద స్మార్ట్‌ఫోన్‌ల సౌకర్యం ఉంది. అరచేతిలోనే ప్రపంచ విజ్ఞానాన్ని తెలుసుకునే వెలుసుబాటు ఉంది. అలాంటి వనరుల్ని కాలక్షేపం కోసం వెచ్చించకుండా రోజులో కొంత సమయాన్ని రాజకీయ చైతన్యం చేయడానికి మేధావులు ఇచ్చే సందేశాలను, స్వాతంత్ర్య సమరయోధులు, సంఘసంస్కర్తలు సమాజంలో ఉన్నత శిఖరాలను అధిరోహించిన వ్యక్తుల జీవిత చరిత్రను, వర్తమాన అంశాలు, వాటి విశ్లేషణలు తెలుసుకోవడానికి ప్రయత్నిస్తూ, తమకు సమయం దొరికినప్పుడల్లా కుటుంబ సభ్యులతో చర్చిస్తూ, చైతన్యం అవ్వాల్సిన అవశ్యకత ఎంతైనా ఉన్నది. ఎందరో మేధావులు, రచయితలు, కవులు ఎన్నోరకాల పుస్తకాలను రచించారు. పుస్తక పఠనం ద్వారా ఎంతో నైపుణ్యాన్ని పొందవచ్చు. కారణాలు ఏమైనప్పటికీ దురదృష్టవశాత్తు కాలక్రమేణా పుస్తకపఠనంపై రోజురోజుకు ఆసక్తిని కోల్పోతున్నారు. ఇలాగైతే భవిష్యత్‌లో పెనుప్రమాదం వాటిల్లే అవకాశంఉన్నది. కావున పిల్లలకు పుస్తకపఠనంపై ఆసక్తికనబరిచే కార్యలకాపాలకు పూనుకోవాల్సిన అవశ్యకత ఎంతైనా ఉన్నది. ప్రస్తుతం ప్రతిగ్రామంలో యువత గల్లీకో లీడర్‌గా చెలామణవుతూ రాజకీయ నాయకులకు అనుచరులుగా మారుతున్నారు. కానీ నిర్దిష్ట లక్ష్యాలు లేకుండా కేవలం తాత్కాలిక తాయిలాలకు ఆశపడుతూ, ఒకరిపై మరొకరు పగలు ప్రతీకారాలు ఏర్పరుచుకొని విభిన్నరకాల సమస్యల బారినపడుతున్నారనడంలో ఎలాంటి అనుమానం అక్కరలేదు. రాజకీయాల పట్ల ఇలాంటి అభిరుచి కనబరిచే యువత ముందు రాజకీయ అంశాలపైన పరిపూర్ణ జ్ఞానవంతులై సమాజ శ్రేయస్సు, సంక్షేమం, అభివృద్ధికి పాటుపడుతూ నిస్వార్థ, నిష్పక్షపాత, అవినీతిరహిత సమాజానికి దోహదపడే నాయకులచెంతకు చేరి బలంచేకూర్చే విధంగా పాటుపడాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. ప్రజాస్వామ్యపాలనలో ఎన్నికయ్యే పాలకవర్గం, ప్రజలకు జవాబుదారీతనంతో పనిచేయాల్సిన అవసరం ఉన్నదది. అలాగే 'అడగనిదే అమ్మయినా అన్నం పెట్టదు' అనే సామెత మాదిరిగా ప్రతిఒక్కరూ న్యాయపరంగా ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవల్సిన అవసరం ఉన్నది. కావున ఆ ధోరణిలో అడుగులు వేయాలి. ఎప్పుడైతే సమాజంలో ప్రతిఒక్కరికి రాజకీయ చైతన్యం కలిగి తమ హక్కుల సాధనలో పోరాటపటిమను చూపుతూ, అభివృద్ధికి పాటుపడే ప్రభుత్వాలను ఎన్నుకుని, అనుక్షణం అప్రమత్తం చేస్తూ నిస్వార్థంగా ప్రతి ఒక్కరికీ మేలు జరిగే విధంగా అర్హత కలిగిన వారందరికీ నిష్పక్షపాతంగా ప్రభుత్వ ఫలాలు అందే విధంగా పాటుపడుతూ యువత ముందుకు సాగాలని ఆశిద్దాం. ●

# ఆహార వృధాను అరికట్టలేమా?

దుంగ జయరాం

మనదేశంలో దాదాపు 23 కోట్ల మందిదారిద్ర్యరేఖకు దిగువన నివసిస్తున్నారు. జనాభాలో 15శాతం మంది ప్రతిరోజూ ఆకలితో అలమటిస్తున్నారు. నలుగురు పిల్లల్లో ఒకరు పోషకాహార లోపంతో బాధపడుతున్నారు. దాదాపు మూడువేల మంది ప్రతిరోజు సరైన ఆహారంలేక కారణంగా అనారోగ్యంతో మరణిస్తున్నారు. మరోపక్క చాలా సందర్భాల్లో ఆహారం లేదా ఆహార ధాన్యాలు వృధాఅవుతున్నాయి. మానవాళితో సహా సకల జీవరాశులు మనుగడకు ఆహారం తప్పనిసరి. 2022లో ప్రపంచంలో సుమారు 783 మిలియన్ల ప్రజలు ఆకలిని ఎదుర్కొన్నారు. ఉక్రెయిన్ యుద్ధం ఈ సంఖ్యని మరింత పెంచింది. ఎంతో విలువైన ఆహారం ప్రపంచవ్యాప్తంగా నిర్లక్ష్యం, నిల్వచేయడానికి తగిన సాంకేతికత పరిజ్ఞానం లేకపోవడం వంటి కారణాల వలన కలుగుతున్న ఆహార నష్టం, వృధా నేడు ప్రపంచం ఎదుర్కొంటున్న అతిపెద్ద పర్యావరణ, ఆర్థిక సవాల్. ఇది భవిష్యత్తులో ప్రపంచ ఆహార సంక్షోభానికి దారి తీసే ప్రమాదం కలిగి ఉండడంతోపాటు ఆహార వ్యవస్థ స్థిరత్వాన్ని దెబ్బతీస్తుంది. పొలాల నుండి మన వంటశాలల వరకు, సరఫరా గొలుసు, అడుగడుగునా ఆహార వ్యర్థాలు సంభవిస్తాయి. అస్థిరమైన ఆర్థిక, సామాజిక, పర్యావరణ పరిణామాలకు దారితీస్తాయి. ప్రతిరోజూ లక్షలాది మంది ప్రజలు ఆకలితో అలమటిస్తున్నారు. మన సహజవనరులు క్షీణిస్తున్నందున ఆహారవ్యర్థాల ప్రభావం గతంలోకంటే చాలా తీవ్రంగా ఉంది. వృధావలన ఆహారాన్ని ఉత్పత్తి చేయడానికి ఉపయోగించే వనరులైన నేల, నీరు, శ్రమ, మూలధనం కూడా వృధా అయినట్లే. ఇది ఆహార భద్రత, లభ్యతను ప్రతికూలంగా ప్రభావితం చేసి ఆహార ధరలను పెంపునకు దోహదం చేస్తుంది. ఈ నష్టం అనేది ఆహార పంట కోతకు వచ్చినప్పటి నుండే మొదలవుతుంది. ఆహారం ఉత్పత్తి, ప్రాసెసింగ్, అమ్మకాలు, వినియోగం దశలలోఆహారం నష్టం జరుగుతుంది. పంట పండే సమయంలో వచ్చే తెగుళ్ళ, ప్రకృతి వైపరీత్యాలు, పంటలు కోత తరువాత సరైన పద్ధతులలో నిల్వ చేయకపోవడం, రవాణా చేసేటప్పుడు, జరిగే వృధా ఈ దశలలో భాగాలే. ఆహార వృధా కేవలం పంటలకే పరిమితం కాదు. పాలు, గుడ్లు, చేపలు, మాంసం వంటి వాటికి కూడా అనువర్తిస్తుంది. ఆహారవ్యర్థాల సూచిక అనేది మొత్తం ఆహార వ్యర్థాలను కొలుస్తుంది. ఇటీవల ఐక్యరాజ్యసమితి పర్యావరణకార్యక్రమం, వరల్డ్ వైడ్ రెస్పాన్సిబుల్ అక్రెడిటెడ్ ప్రొడక్షన్‌లు సంయుక్తంగా ఆహార వ్యర్థాల సూచిక2021 నివేదికను విడుదల చేశారు. దీని ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 2019లో దాదాపు 931 మిలియన్ టన్నుల ఆహారవ్యర్థాలు ఉత్పత్తి అయ్యాయని, ఇందులో 61శాతం గృహాలు, 26శాతం ఆహార సేవ, 13శాతం రిటైల్‌ల నుండి వచ్చాయని తెలిపింది. ఒక సంవత్సర కాలంలో తలసరిగా 39 కిలోల అతి తక్కువ ఆహారవ్యర్థాలను ఉత్పత్తి చేసిన దేశంగా ఆస్ట్రియా, 189కిలోల అతి ఎక్కువ ఆహారవ్యర్థాలను ఉత్పత్తి చేసిన దేశంగా నైజీరియాలు రికార్డుకెక్కాయి. 2023లో అత్యధికంగా ఆహారాన్ని వృధాచేసే దేశాలుగా మొదటి రెండు స్థానాలలో చైనా, భారత దేశాలు నిలిచాయి. ఐక్యరాజ్యసమితి లక్ష్యించిన సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్‌టార్గెట్ 12.3ని, ఆహారవ్యర్థాలు 2030 సంవత్సరానికల్లా 50శాతం తగ్గించాలని 2022వ సంవత్సరంలో యునైటెడ్ నేషన్ బయోడైవర్సిటీ సదస్సులో పాల్గొన్న అన్ని దేశాలు తీర్మానించాయి. యు.యన్.ఇ.పిఫుడ్ వేస్ట్ ఇండెక్స్‌రిపోర్టు 2021 ప్రకారం భారతదేశంలో గృహ ఆహారవ్యర్థాలు ప్రతివ్యక్తికి సంవత్సరానికి 50 కిలోలు లేదా దేశంమొత్తానికి తీసుకుంటే 68.76 మిలియన్ టన్నులున్నట్లు అంచనా వేయబడింది. ఇది రూ.50వేల కోట్లకు లేదా మన దేశజిడిపిలో ఒకశాతానికి సమానం. వివాహాలు పార్టీలు, పండుగల సందర్భంగా మిగిలిన ఆహారపదార్థాలను ఫుడ్ బ్యాంకులు లేదా ఆకలితో ఉన్నవారికి లేదా అనాథాశ్రమాలకు ఇవ్వాలి. ఆహారవృధా అరికట్టడానికి ప్రతి ఒక్కరు పాటుపడాలి. ●

# కరవును మభ్యపెడుతున్న పాలకులు!

బొల్లిముంత సాంబశివరావు

ఆంధ్రప్రదేశ్‌లో తక్కువ వర్షాభావం వలన అనేక ప్రాంతాల్లో దుర్భిక్ష పరిస్థితులు ఏర్పడ్డాయి. ముఖ్యంగా రాయలసీమ, ఉత్తరాంధ్ర, పల్నాడు, కృష్ణా, గోదావరి డెల్టాల్లో దుర్భిక్ష పరిస్థితులు తీవ్రంగాఉన్నాయి. రాష్ట్రంలో సాధారణ సగటు ఖరీఫ్ సేద్యం 72లక్షల ఎకరాలకుపైగా ఉంది. ఈ ఖరీఫ్‌సీజన్‌లో 25లక్షల ఎకరాల దాకా సేద్యం జరగలేదు. రాయలసీమలో 18 లక్షల ఎకరాల్లో సాగు కావాల్సిన వేరుశనగ ఏడు లక్షల ఎకరాల్లో మాత్రమే సాగు జరిగింది. జూన్-జులై నెలల్లో వర్షపాతం లోటు ఎక్కువగా ఉంది. సెప్టెంబర్ -అక్టోబర్‌లో ఎండలు వేసవి కాలాన్ని గుర్తు చేశాయి. అనేక ప్రాంతాల్లో పంటలు ఎండిపోయాయి. సాగునీరు అందక పైర్లను కాపాడుకునేందుకు సాగు నీటి సౌకర్యం ఉన్న ప్రాంతాల్లో కూడా భూగర్భజలాలను వినియోగించాల్సి వచ్చింది. అందుకు రైతాంగం వ్యయప్రయాసలకు గురైయ్యారు. సాగరు కుడికాలువకు నీరు విడుదలకాకపోవడం వలన పల్నాడుజిల్లాలో సాగు కావాల్సిన 5.12లక్షల ఎకరాల్లో ఇప్పటివరకు 54వేల ఎకరాల్లో మాత్రమే రైతులు సాగు చేశారు. మిగిలిన భూమిలో సేద్యం మూలపడింది. నీటి ప్రాజెక్టుల్లో నీరు అడుగంటుతున్నది. కరవు పరిస్థితులు కళ్ల ముందు కన్పిస్తున్నా దాన్ని ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి ప్రభుత్వం ఉద్దేశపూర్వక అలసత్వం వహించింది. ఫలితంగా సకాలంలో రైతాంగానికి చేయూత కరవైంది. రాష్ట్రంలో ఏర్పడిన దుర్భిక్షాన్ని ఎదుర్కొనేందుకు కరవు మండలాలను ప్రకటించాలని రైతాంగం వ్యవసాయరంగ నిపుణులు, రైతు కూలీ సంఘాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ తీవ్రం కావడంతో చాలా ఆలస్యంగా కరవు మండలాలను ప్రకటించింది. కరవు ప్రకటన నిబంధనల ప్రకారం అక్టోబర్ నాటికి వర్షాభావం ఏర్పడిన ప్రాంతాలను కరవు మండలాలుగా ప్రకటిస్తారు అని నిబంధనల ప్రకారం రాష్ట్రంలో 300 వందలకుపైగా మండలాల్లో కరవు పరిస్థితులు ఉంటే 103 మండలాలనే కరవు మండలాలుగా ప్రకటించడం చూస్తే వాస్తవకరవు పరిస్థితులను ప్రభుత్వం మభ్యపెడుతుందని అర్థమవుతున్నది. రాష్ట్రప్రభుత్వం ప్రకటించిన కరవు మండలాలపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఒక ప్రాంతంలో కరవు ఉందా? లేదా? అని నిర్ధారించడానికి అనుసరించే ప్రమాణాలు ఏ ప్రభుత్వానికైనా ఒకేలా ఉంటాయని, వాతావరణ శాఖ విడుదల చేసే వర్షపాతం, నీటి వనరులు, పంటల విస్తీర్ణత, భూమిలో తేమశాతం, వృక్షజాతుల పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని కరవు మండలాల నిర్ధారణ జరుగుతుందని, దానికి అనుగుణంగానే కరవు మండలాలు ప్రకటించామని తన నిర్ణయాన్ని ప్రభుత్వం సమర్థించుకుంటున్నది. కరవు నిర్ధారణకు, పంటనష్ట పరిహారానికి ప్రభుత్వం ప్రకటించిన ప్రమాణాలు రైతాంగ ప్రయోజనాలకు తీవ్రనష్టదాయకంగా ఉన్నాయి. ఇప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆ నిబంధనలనే కొనసాగిస్తున్నాయి. ఫలితంగా కరవు ప్రాంతాల ప్రకటనలోనూ, నష్టపరిహారం విషయంలోనూ రైతాంగానికి తీవ్ర అన్యాయం జరుగుతున్నది. నిబంధనలు పక్కనపెట్టి కరవు పరిస్థితి ఉందా, నష్టం జరిగిందా లేదా అన్నది మాత్రమే



పరిగణనలోకి కరవు ప్రాంతాలను ప్రకటించినప్పుడే రైతాంగానికి న్యాయం జరుగుతుంది. అధికారంలో ఉన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకోకుండా కరవు మండలాలను, పంటనష్టపరిహారాన్ని ప్రకటిస్తున్నాయి. రైతాంగ ప్రయోజనాలను విస్మరించడం, రైతాంగ వ్యతిరేక విధానాలు అమలు జరపటమే అందుకు కారణం. ఏ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్నా రాష్ట్రంలో ఏర్పడిన కరవును తక్కువ చేసిచూపెడుతున్నది. 2014 నుండి 2018వరకు టిడిపి ప్రభుత్వ పాలనలో తీవ్రమైన కరవు తాండవించింది. రాష్ట్రంలోని అత్యధిక మండలాలు కరవు వాతపడ్డాయి. అయినప్పటికీ కరవు మండలాల ప్రకటన చాలా తక్కువ ప్రకటించింది. 2014-15లో మూడు దఫాల్లో కరవు మండలాలను ప్రకటించారు. 2015లో కరవు మండలాలను నవంబరువరకు ప్రకటించలేదు. 2016లో కరవువస్తే 2017 ఫిబ్రవరి వరకు ప్రకటన చేయలేదు. 2018లో రాష్ట్రంలో తీవ్రకరవు ఏర్పడినా కరవు మండలాల ప్రకటనలో తీవ్రజాప్యం జరిగింది. 2018 రబీ కరవుకు సంబంధించి ఎన్నికల దృష్ట్యా 2019ఫిబ్రవరిలో మాత్రం ఒకేసారి కరవు మండలాలను ప్రకటించింది. కరవు సహాయ చర్యల్లో కూడా కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల విఫలమవుతున్నాయి. ప్రకటించే సహాయం నామమాత్రంగానే ఉన్నా అది కూడా అందరికీ అందటంలేదు. 2016లో ప్రకటించిన కరవు సహాయం 2015 నవంబరలో కొద్ది మందికే అందింది. 2016, 2017లలో అందిన నామమాత్రపు సహాయం కూడా చాలా ఆలస్యంగా అందింది. 2018లో ఖరీఫ్ నష్టం 1,832.28 కోట్లు, రబీలో 356.45 కోట్లు నష్టం జరిగితే టిడిపి ప్రభుత్వం ఎటువంటి సహాయంచేయలేదు. మోడీప్రభుత్వం రాష్ట్రానికి ప్రకటించిన కరవు సహాయం మరింత ఘోరంగా ఉంది. 2014లో ఏర్పడిన కరవు నష్టాన్ని పరిశీలించడానికి కేంద్రబృందం 2015 ఏప్రిల్ వచ్చిందంటేనే రాష్ట్రంలో ఏర్పడిన కరవు ఎడల కేంద్రం వైఖరి స్పష్టమవుతుంది. రాష్ట్రం కరవుసహాయాన్ని 1924 కోట్లు ఇవ్వమని కేంద్రాన్ని కోరితే ఇచ్చింది. 181 కోట్లు మాత్రమే. ప్రతి కరవు సందర్భంలోనూ కేంద్రం నుంచి అందే సహాయం ఈ విధంగానే ఉంది. ఈసంవత్సరం ఏర్పడిన కరవును ఎదుర్కొనేందుకు ఇప్పటివరకు రాష్ట్రప్రభుత్వం నిర్దిష్ట కార్యాచరణ ప్రకటించలేదు. కరవు సహాయం కోసం పూర్తివివరాలతో నివేదిక పంపినట్లు మాత్రమే చెబుతున్నది. కరవును ఎదుర్కొనేందుకు 688 కోట్లు సహాయం చేయాలని కేంద్రాన్ని కోరింది. జూన్ నుంచే రాష్ట్రంలో దుర్భిక్ష పరిస్థితులుంటే ఇప్పటిదాకా కేంద్రానికి నివేదిక ఎందుకు పంపలేదు. కరవును అంచనా వేయడానికి కేంద్ర బృందం ఎప్పుడు వస్తుందో తెలియదు. కేంద్రం ఎప్పుడు, ఎంత ఇస్తానంటుందో తెలియదు. అప్పటిదాకా కరవు సహాయక చర్యలమాటేమిటి? కరవు ఎప్పుడుఏర్పడినా రైతాంగంతోపాటు ఇబ్బందులపాలయ్యేదిగ్రామీణ పేదలే. పంటనష్టపోయి రైతులకు పూర్తి నష్టపరిహారం ఇవ్వాలి. గ్రామీణ పేదలకు ఉపాధి హామీ పనులను పెంచి, ఆ పనులకు కూలిరేట్లను పెంచి వలసలను ఆపాలి. వ్యవసాయ కూలీ కుటుంబాలకు 15వేల చొప్పున ఉచితఆర్థిక సహాయంతోపాటు 50 కేజీల బియ్యం, నిత్యావసర వస్తువులు అందించాలి. కరవుమండలా ల్లోని రైతులుతీసుకున్న వ్యవసాయ బ్యాంకుల రుణాలను రద్దు చేయాలి. తిరిగి వడ్డీలేని రుణాలివ్వాలి. ఆరుతడి పంటలకు ఉచితంగా విత్తనాలు, రెండుబస్తాల ఎరువులు ఇవ్వాలి. ●

# మరో 17మంది బందీలను విడిచిపెట్టిన హమాస్

## మానవతా సాయం అందడంలో ఆలస్యం



**గాజా, నవంబరు 26:** ఇజ్రాయెల్, హమాస్ మధ్య విడుత బందీల విడుదలలో రెండో రోజు సందిగ్ధత నెలకొంది. గాజాకు మానవతా సాయం అందించడంలో ఆలస్యంపై అసంతృప్తితో ఉన్న హమాస్ తమ వద్ద ఉన్నవారిని విడిచిపెట్టేందుకు కాస్త సంశయించింది. అయితే అనుకున్న సమయానికి బందీలను విడుదల చేయకపోవడంతో గాజాపై తమ సైన్యాలు దాడికి దిగడానికి సిద్ధమవుతున్నాయని ఇజ్రాయెల్ హెచ్చరికలు జారీ చేసింది. దీంతో శనివారం అర్ధరాత్రి తర్వాత 17 మందిని విడుదల చేసింది. ఈజిప్ట్ వైపున్న రఫా సరిహద్దుల్లో వారిని రెడ్‌క్రాస్‌కు అప్పగించింది. దీంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. తాజా విడుదల చేసిన వారిలో 13 మంది ఇజ్రాయెల్ పౌరులు ఉండగా, మరో నలుగురు థాయ్ జాతీయులు, అందులో ఆరుగురు మహిళలు, ఏడుగురు చిన్నారులు, టీనేజర్లు ఉన్నారని అధికారులు చెప్పారు. వారిని ఇజ్రాయెల్‌లోని ఆస్పత్రుల్లో చేర్పించినట్లు వెల్లడించారు. కాగా, ఒప్పందంలో భాగంగా తన వద్ద బందీగా ఉన్న 42 మంది ఖైదీలను ఇజ్రాయెల్ విడిచిపెట్టనుంది. తొలి విడతలో 24 మంది బందీలను హమాస్ వదిలేసిన విషయం విదితమే. ఇజ్రాయెల్-హమాస్ నాలుగు రోజుల కాల్పుల విరమణ ఒప్పందంతో ఇరుపక్షాల మధ్య రెండు నెల లుగా జరుగుతున్న యుద్ధానికి విరామం లభించింది. ఈ సమయంలో బందీలను పరస్పరం మార్చుకోవడంతోపాటు గాజాకు మానవతా సాయం అందించాలని ఓ నిర్ణయానికి వచ్చాయి. ఇందులో భాగంగా హమాస్ 50 మంది బందీలను, ఇజ్రాయెల్ 150మంది పాలస్తీనా ఖైదీలను విడిచి పెట్టాల్సి ఉంది.

### ఉత్తర గాజా కమాండర్ హతం!

**జెరూసలేం, నవంబరు 26 :** హమాస్ ఉగ్రవాదుల ఏరివేతే లక్ష్యంగా గాజా ఇజ్రాయెల్ విరుచుకుపడుతోంది. ఇప్పటికే అనేకమందిని అంతమొందించినట్లు ప్రకటించింది. ఈ క్రమంలోనే హమాస్‌కు మరో ఎదురుదెబ్బ తగిలినట్లు తెలుస్తోంది. ఈ యుద్ధంలో తమ సీనియర్ కమాండర్లలో ఒకరు, ఉత్తర గాజా ఇన్‌చార్జి అహ్మద్ అల్-ఘూండౌర్ మృతి చెందినట్లు హమాస్ ప్రకటించింది. అయితే.. ఎప్పుడు, ఎక్కడ మరణించాడనేది మాత్రం వెల్లడించలేదు. మరో ముగ్గురు సైనిక నేతలు కూడా చనిపోయినట్లు తెలిపింది. అక్టోబరు 7న హమాస్ మెరుపుదాడుల తర్వాత ఉత్తర గాజాను ఇజ్రాయెల్ సైన్యం లక్ష్యంగా చేసుకున్న విషయం తెలిసిందే. అక్కడి పౌరులను దక్షిణానికి వెళ్లిపోవాలని ఆదేశించింది. హమాస్ సాయుధ దళంలో అల్-ఘూండైర్ ఉన్నతస్థాయి సభ్యుడు. ఉత్తర గాజాకు బ్రిగేడ్ కమాండర్‌గా వ్యవహరిస్తున్నాడు. ఇజ్రాయెల్‌తో సాగుతోన్న యుద్ధంలో ఇప్పటివరకు మృతి చెందిన హమాస్ సభ్యుల్లో ఇతడే కీలకమైన వ్యక్తి అని అంతర్జాతీయ వార్తాసంస్థలు పేర్కొన్నాయి. గతంలోనూ ఇజ్రాయెల్ హత్యాప్రయత్నాల నుంచి మూడుసార్లు తప్పించుకున్నట్లు తెలిపాయి. 2017లో అమెరికా అతడిని అంతర్జాతీయ ఉగ్రవాదుల జాబితాలో చేర్చింది. ఆర్థిక ఆంక్షలూ విధించింది. అంతకుముందు నిరిమ్ మారణకాండకు బాధ్యుడైన బిలాల్ అల్ కేద్రా, హమాస్ ఏరియల్ ఫోర్స్ హెడ్ అబు మురద్, నక్బా యూనిట్ కమాండర్లు అహ్మద్ మౌసా, అమర్ అల్హంది తదితరులను ఇజ్రాయెల్ సైన్యం హతమార్చింది.



### వెస్ట్‌బ్యాంక్‌లో 8 మంది పాలస్తీనీయన్ల మృతి

ప్రస్తుతం ఇజ్రాయెల్-హమాస్‌ల మధ్య కాల్పుల విరమణ అమల్లో ఉండగా వెస్ట్‌బ్యాంక్‌లో మాత్రం ఉద్రికత్తలు కొనసాగుతున్నాయి. గడచిన 24 గంటల వ్యవధిలో ఎనిమిది మంది పాలస్తీనీయన్లను ఇజ్రాయెల్ దళాలు కాల్చిచంపాయని పాలస్తీనా ఆరోగ్యశాఖ తెలిపింది. జెనిన్ శరణార్థి శిబిరంలో ఐదుగురు మృతి చెందగా, సెంట్రల్ వెస్ట్‌బ్యాంక్‌లో ఒకరు, ఇతర ప్రాంతాల్లో మరో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారని వెల్లడించింది. దీనిపై ఇజ్రాయెల్ సైన్యం సైతం ఒక ప్రకటన విడుదల చేసింది. ఇజ్రాయెల్‌కు చెందిన తండ్రీకొడుకులను కారుతో ఢీకొట్టి చంపిన కేసులో నిందితులను అరెస్టు చేసేందుకు వెళ్లగా అక్కడి వారు తమపై దాడి చేశారని, దీంతో కాల్పులు జరిపినట్లు చెప్పింది. ఈ ఘటనలో మరణించిన వాంతా ఉగ్రవాదులని తెలిపింది.



# సుప్రీంకోర్టులో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన రాష్ట్రపతి ముర్ము

**హైదరాబాద్, నవంబరు 26 ప్రభాతవార్త:** రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని సుప్రీంకోర్టు ఆవరణంలో ఏర్పాటుచేసిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ విగ్రహాన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆవిష్కరించారు. ఆదివారం ఢిల్లీలో అత్యంత ఘనంగా జరిగిన ఈ కార్యక్రమంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్, కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్, సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం అందరు కలిసి ఫోటో దిగారు. అంబేడ్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని అంబేడ్కర్ మూమెంట్, ఆర్గ్యూయింగ్ కౌన్సిల్ అసోసియేషన్‌కు చెందిన న్యాయవాదులు చేసిన వినతి మేరకు విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. 1949 నవంబర్ 26 న కాన్స్‌టిట్యూయెంట్ అసెంబ్లీ ఆఫ్ ఇండియా మన దేశానికి రాజ్యాంగం అవసరాన్ని ఆమోదిస్తూ తీర్మానం చేసింది. అందుకే ఈ రోజును రాజ్యాంగ దినోత్సవంగా జరుపుకుంటున్నాము. 1950 జనవరి 26 నుంచి రాజ్యాంగం అమలులోకి వచ్చింది. జనవరి 26ను గణతంత్ర దినోత్సవంగా ఆచరిస్తున్న విషయం తెలిసిందే.

**జాతీయ స్థాయిలో జ్యూడీషియల్ సర్వీసెస్ అవసరం:ముర్ము:** అంబేడ్కర్ విగ్రహం ఆవిష్కరించిన అనంతరం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మాట్లాడుతూ, జాతీయ స్థాయిలో జ్యూడిషియల్ సర్వీసెస్ ఏర్పాటు చేసి న్యాయమూర్తులను ఎంపిక చేయాల్సిన అవసరం ఉందన్నారు. అఖిలభారత స్థాయిలో పరీక్షలు నిర్వహించడం ద్వారా ఐఎఎస్, ఐపిఎస్,ఐఎఫ్ఎస్‌లకు మెరికల్లాంటి వారు ఎంపికవుతున్నారని చెప్పారు. జ్యూడిషియల్ సర్వీస్‌ను ప్రవేశపెట్టడం ద్వారా యువతకు అవకాశాలు పెరుగుతాయని అభిప్రాయపడ్డారు.

**దేశ పౌరుల కోసం సుప్రీం తలుపులు తెరిచే ఉంటాయి: చంద్రచూడ్:**సర్వోన్నత న్యాయస్థానం చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్ మాట్లాడుతూ, అందుబాటులో ఉన్నవ్యవస్థల ద్వారా న్యాయం జరగకపోతే చిట్టచివరిగా న్యాయస్థానాలను ఆశ్రయిస్తారని, అలాంటి వారికి న్యాయం అందాల్సిన అవసరంఔఉందన్నారు.ప్రజల కోసం న్యాయస్థానంతలుపులు తెరిచేఉంటాయని భరోసా ఇచ్చారు.

# 'నవంబర్ 26 ఉగ్రదాడి' భారత్‌పై జరిగిన అత్యంత హేయమైన చర్య

## మన్‌కీ బాత్‌లో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, నవంబర్ 26:** సరిగ్గా 15 యేళ్ల క్రితం ఇదే రోజున భారత్ అత్యంత హేయమైన ఉగ్రదాడిని ఎదుర్కొందని ప్రధానిమోడీ గుర్తు చేశారు. ఆ దాడి నుంచి కోలుకుని, ధైర్యంగా ఉగ్ర వాదాన్ని అణచివేయడం భారత్ సామర్థ్యానికి నిదర్శనమని తెలిపారు. ముంబయి ఉగ్రదాడి జరిగి 15 యేళ్లు పూర్తయిన సందర్భంగా ఆనాటి ఘటన గురించి ప్రధాని మోడీ 'మన్ కీ బాత్'లో ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ ఘటనలో చనిపోయిన వారికి నివాళి అర్పించారు. ఈ దాడిలో అమరులైన వారి త్యాగాలను దేశం ఎప్పటికీ మరిచిపోదని అన్నారు. నవంబరు 26 ఉగ్రదాడిని దేశం ఎప్పటికీ మరువదు. ఆ రోజు దేశం అత్యంత దారుణమైన ఉగ్రదాడిని ఎదుర్కొంది. ఆ దాడితో ముంబయి వణికిపోయింది. కానీ దేశం ఆ ఉగ్రదాడి నుంచి పూర్తి సామర్థ్యంతో కోలుకుని, ధైర్యసాహసాలతో ఉగ్రవాదాన్ని అణచివేస్తోంది అని ప్రధాని మోడీ అన్నారు.నైపుణ్యాభివృద్ధి ప్రాముఖ్యాన్ని ప్రపంచం మొత్తం గుర్తించింది. ఒక వ్యక్తికి మనం నైపుణ్యంతో శిక్షణ ఇస్తున్నామంటే వారికి మనం ఉపాధి కల్పిస్తున్నట్లేనని ప్రధాని మోడీ అన్నారు. ఈ సందర్భంగా గత నాలుగు దశాబ్దాలుగా నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ ఇస్తున్న ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లా బెజ్జిపురం యూత్‌క్లబ్ సేవలను ప్రధాని ప్రశంసించారు. దేశ ప్రజలంతా తమ విధులను సరిగా నిర్వహించడం వల్ల దేశాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లవచ్చని ప్రధాని తెలిపారు. గత పండుగ సీజన్లో దేశంలో స్థానిక ఉత్పత్తులకు సంబంధించి రూ.4 కోట్ల వ్యాపారం జరిగిందని, భారత్‌లో తయారైన ఉత్పత్తులను కొనుగోలు చేయాలనే స్పృహ ప్రజల్లో పెరిగిందనేందుకు ఇది నిదర్శనమని అన్నారు. అలాగే, పండుగ సీజన్ కొనుగోళ్లలో ఎక్కువగా యూపిఐ ద్వారా చెల్లింపులు చేయడం డిజిటల్ చెల్లింపుల్లో దేశం సాధించిన పురోగతికి తార్కాణమని ప్రధాని పేర్కొన్నారు. దేశంలోని కొన్ని ఉన్నత కుటుంబాలు విదేశాల్లో వివాహ వేడుకలు చేసుకోవడాన్ని ప్రధాని ప్రస్తావించారు. ఈ పెళ్లిళ్ల సీజన్‌లో దేశవ్యాప్తంగా రూ.5 లక్షల కోట్ల వ్యాపారం జరుగుతుందని వ్యాపారులు అంచనా వేస్తున్నారు. పెళ్లి షాపింగ్‌లో స్థానిక ఉత్పత్తులకు ప్రాధాన్యం ఇవ్వాలని ప్రజలకునా విజ్ఞప్తి. చాలాకాలంగా వివాహం కోసం ఇతర దేశాలకు వెళ్లడం నన్ను కలవరపెడుతోంది. దీని గురించి నా కుటుంబ సభ్యులతో కాకపోతే ఇంకెవరితో చెప్తాను. విదేశాల్లో పెళ్లి చేసుకోవడం అవసరమా? దాని గురించి మీరంతా ఒకసారి ఆలోచించాలి. పేద కుటుంబాల వారు కూడా తమ పిల్లలకు లోకల్ ఫర్ వోకల్ ప్రాధాన్యంగురించి చెబుతున్నారు. విదేశాల్లో పెళ్ళిళ్లు చేసుకునే ఉన్నతకుటుంబాల వారు దీని గురించి ఆలోచించాలని నా విజ్ఞప్తి. మీరు భారత్‌లో వివాహాలు చేసుకోవడం వల్ల లోకల్ ఫర్ వోకల్‌కు ఎంతో మద్దతు ఇచ్చినట్లవుతుందని ప్రధాని తెలిపారు.ప్రస్తుతం ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాళ్లలో నీటిఎద్దడి కూడా ఒకటి. ప్రజలంతా సమష్టిగా కృషిచేస్తే ఏదైనా సాధించవచ్చనేందుకు ఉదాహరణ గుజరాత్‌లోని అమ్రేలిలో నిర్మించిన అమృత్ సరోవర్.వీటిని దేశంలోని ప్రతిజిల్లాలో నిర్మించాలని ప్రధాని మోడీ కోరారు. నవంబరు 26కు మరో ప్రాముఖ్యత కూడా ఉందని మోడీ గుర్తు చేశారు. 1949లో ఇదే రోజున భారత రాజ్యాంగం ఆమోదం పొందిందని తెలిపారు. 2015లో డా బిఆర్ అంబేడ్కర్ 125వ జయంతి ఉత్సవాలను మనం నిర్వహించుకున్నాం. అప్పుడే నవంబరు 26ను రాజ్యాంగ దినోత్సవంగా జరపాలనే ఆలోచన వచ్చింది. దాన్ని అమలు చేశాం అని ప్రధాని వెల్లడించారు.





# మయన్మార్ సాయుధ గ్రూప్ చేతికి చైనా బోర్డర్ గేట్!


**మయన్మార్, నవంబరు 26:** మయన్మార్‌లోని కీలక ప్రదేశాలు సాయుధ గ్రూపుల చేతుల్లోకి వెళ్లిపోతున్నాయి. దీంతో ఆ దేశం మరింత అస్థిరంగా మారింది. తాజాగా చైనా సరిహద్దులోకి కీలక మార్గాన్ని సాయుధ గ్రూపులు స్వాధీనం చేసుకున్నాయి. మయన్మార్‌లో సాయుధ పోరు తీవ్రరూపం దాల్చింది. ఉత్తర షాన్ రాష్ట్రంలోని ఓ మైనారిటీ సాయుధ గ్రూపు.. చైనా సరిహద్దు సమీపంలోని ప్రాంతాలను మయన్మార్ సైన్యం నుంచి స్వాధీనం చేసుకొంది. ఇక్కడ అక్టోబరులో మూడు మైనారిటీ గ్రూపులు కలిసి సైన్యానికి వ్యతిరేకంగా ఆపరేషన్ మొదలుపెట్టాయి. ఈ క్రమంలో డజన్ల కొద్దీ సైనిక స్థావరాలు, చైనాతో వ్యాపార సంబంధాలు నడిపే కీలక నగరాన్ని ఇవి తమ అధీనంలోకి తీసుకొన్నాయి. మయన్మార్ సైన్యానికి నగదు చేరకుండా చూడటానికి ఇక్కడి వాణిజ్య మార్గాన్ని మూసివేశాయి.

తాజాగా ఈ మూడు సాయుధ గ్రూపుల్లో ఒకటైన 'ది మయన్మార్ నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ ఆర్మీ' (ఎంఎన్‌డిఎఎ) చైనా సరిహద్దుకు దగ్గరగా ఉన్న మూసె జిల్లాలోని కీలకమైన క్యిన్ సాన్ క్యాప్ట్ బోర్డర్ గేట్‌ను స్వాధీనం చేసుకుంది. అక్కడ ఎంఎన్‌డిఎఎ పతాకాన్ని ఎగురవేసింది. ఈ విషయాన్ని స్థానిక పత్రికలు ధ్రువీకరించాయి. ఈ గ్రూపునకు మద్దతుగా ఉన్న అరాకాన్ ఆర్మీ, టాంగ్ నేషనల్ లిబరేషన్ ఆర్మీ బలగాలు చైనా సరిహద్దుల్లోని కీలక వాణిజ్య ప్రాంతాలను తమ ఆధీనంలోకి తీసుకొన్నట్లు ఎంఎన్‌డిఎఎ అనుకూల పత్రికలు పేర్కొన్నాయి.

చైనా-మయన్మార్ మధ్య ఉన్న క్యిన్ సాన్ క్యాప్ట్ బోర్డర్ గేట్‌ను కరోనా సమయంలో మూసివేశారు. 2022లో దీనిని తిరిగి తెరిచారు. ఇరు దేశాల మధ్య వాణిజ్యానికి ఇది కీలక ప్రదేశం. గత వారం సైనిక ప్రతినిధి జామిన్ మాట్లాడుతూ.. ఈ సరిహద్దు వద్ద 120 ట్రక్కులు కాలిపోయాయని ప్రకటించారు. దీనికి సాయుధ గ్రూపులే కారణమని నిందించారు. ఈ పరిణామాలతో అప్రమత్తమైన చైనా మయన్మార్ సరిహద్దుల్లో సైనిక విన్యాసాలను మొదలుపెట్టింది. యునాన్స్ ప్రావిన్స్‌లో ఇవి నవంబరు 28 వరకు జరుగుతాయని చైనా ప్రభుత్వం ఒక ప్రకటనలో పేర్కొంది. మయన్మార్‌లో కొంతకాలంగా కల్లోల పరిస్థితులు నెలకొన్నాయి. మిలిటరీ పాలకులపై స్థానికంగా సాయుధ తిరుగుబాట్లు పెరుగుతున్నాయి. ఈపరిణామాల నడుమ భారత్ అప్రమత్తమైంది. మయన్మార్‌లో దిగజారుతోన్న భద్రతా పరిస్థితుల దృష్ట్యా భారతీయ పౌరులు ఆ దేశానికి అనవసర ప్రయాణాలు మానుకోవాలని ఇప్పటికే సూచించింది. ఇప్పటికే మయన్మార్‌లో నివసిస్తున్న వారు ముందుజాగ్రత్తలు తీసుకోవాలంటూ భారత విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో హెచ్చరించింది. ఇక తిరుబాటును అణచివేసే క్రమంలో మయన్మార్ ఆర్మీ ఊచకోతకు దిగుతోంది. దీంతో అక్కడి నుంచి సైనికులు, పౌరులు పారిపోయి భారత్‌లోని మిజోరం రాష్ట్రానికి వస్తున్నారు.

# టన్నెల్ వద్ద 'వర్టికల్ డ్రిల్లింగ్' ఆరంభం

## రెస్క్యూ కోసం సైనిక దళాలకు పిలుపు



**డెహ్రాడూన్, నవంబర్ 26:** ఉత్తరాఖండ్ సిల్క్యారా సొరంగం కూలిపోవడంతో గత 15 రోజులుగా 41 మంది కార్మికుల అందులోనే చిక్కుకుపోయారు. వారిని రక్షించేందుకు దేశంలోని నిపుణులతో సహా అంతర్జాతీయ టన్నెల్ నిపుణులు రెస్క్యూ ఆపరేషన్ చేస్తున్నారు. ఇటీవల అమెరికా నుంచి తీసుకువచ్చిన ఆగర్ మిషన్ సాయంతో రెస్క్యూ పనులు త్వరలోనే ముగుస్తాయని, కార్మికులంతా బయటపడతారని అంతా భావించారు. 57 మీటర్ల దూరంలో ఉన్న వారిని రక్షించేందుకు 47 మీటర్ల వరకు స్టీల్ పైపుల్ని అమర్చారు. అయితే మిషన్ విరిగిపోవడంతో ఈ ప్రయత్నాలను విరమించారు. ప్రస్తుతం కార్మికులను రక్షించేందుకు నిలువుగా డ్రిల్లింగ్ ప్రారంభించారు. మాన్యువల్ డ్రిల్లింగ్ చేసి వారిని బయటకు తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి. ఈ రెస్క్యూ ఆపరేషన్‌లో సాయం చేసేందుకు ఇండియన్ ఆర్మీకి పిలుపు అందింది. ఆర్మీ మాన్యువల్ డ్రిల్లింగ్ ప్రారంభించనుంది. ఇండియన్ ఆర్మీ కార్ప్స్ ఆఫ్ ఇంజనీర్స్ యొక్క ఇంజనీర్ గ్రూప్ అయిన మద్రాస్ సాపర్స్ యొక్క యూనిట్ ఈ రోజు రెస్క్యూ ఆపరేషన్‌లలో సహాయం చేయడానికి సైట్‌కు చేరుకుంది. నేషనల్ హైవేస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ మహమూద్ అహ్మద్ మాట్లాడుతూ కార్మికులను రక్షించేందుకు మల్టిపుల్ ప్లాన్ ఉన్నాయని తెలిపారు.

పెద్దగా అడ్డంకులు లేకుంటే వర్టికల్ డ్రిల్లింగ్ ద్వారా మరో నాలుగు రోజుల్లో సొరంగం వద్దకు చేరుకోవచ్చని తెలిపారు. 360 గంటలకు పైగా 41 మంది కార్మికులు అందులో చిక్కుకుపోయారు. వీరికి పైపుల ద్వారా ఆక్సిజన్, ఆహారం, నీరు, మందులు అందుబాటులో ఉన్నాయి. దీంతో వారంతా ప్రస్తుతం సురక్షితంగా ఉన్నారు. నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ సభ్యుడు లెఫ్టినెంట్ జనరల్ సయ్యద్ అటా హస్నైన్ మాట్లాడుతూ ఈ ఆపరేషన్‌కి చాలా సమయం పట్టవచ్చని, పర్వతంపై నుంచి పనిచేస్తున్నప్పుడు ప్రతీది అనూహ్యంగా ఉంటుందని, మేము ఎలాంటి టైమ్ ఫ్రేమ్ చెప్పలేమని అన్నారు. అంతర్జాతీయ టన్నెలింగ్ నిపుణులు అర్నాల్డ్ డిక్స్, కార్మికులు క్రిస్మస్ రోజు బయటకు వచ్చే అవకాశం ఉందన్నారు. నవంబర్ 12న సిల్క్యారా సొరంగం కూలిపోయింది. అందులో పనిచేస్తున్న 41 మంది కార్మికులు చిక్కుకుపోయారు. ఉత్తరకాశీ జిల్లాలో బ్రహ్మఖల్, యమునోత్రి జాతీయ రహదారిపై ఈ సొరంగాన్ని నిర్మిస్తున్నారు.

# కర్ణాటకలో రాజ్యాంగ బద్ధ కార్యకలాపాలకు మాత్రం అనుమతి: సిఎం సిద్దరామయ్య

**బెంగళూరు,ప్రభాతవార్త ప్రతినిధి, నవంబర్ 26:** కర్ణాటకలో రాజ్యాంగ బద్ధంగా జరిపే కార్యకలాపాలకు మాత్రమే అనుమతి ఉంటుందని మిగతా వేటిని అనుమతించబోమని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రకటించారు.ఆయన ఆదివారం విధానసౌధలో జరిగిన రాజ్యాంగ పీఠిక వాచనం కార్య క్రమంలో మాట్లాడారు.భారత రాజ్యాంగ పీఠిక అనుమతి దినోత్సవం సభలో పాల్గొన్నారు. గత సర్కారు హయాంలో జరిగిన కోస్తా ప్రాంతాల్లో పోలీస్ నైతిక గిరి కార్యకలాపాల వలన కర్ణాటకకు మచ్చ వచ్చిన విషయం విదితమే. కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగాన్ని రక్షించుకునేందుకు కట్టుబడి ఉందన్నారు. విద్యార్థుల్లో భారత రాజ్యాంగం గురించి రాజ్యంగ పీఠిక గురించి ఆదేశిక సూత్రాల గురించి అవగాహన కలిగించేందుకు ప్రతి సర్కారు బడిలో రాజ్యాంగ పఠనం తప్పనిసరి చేశామన్నారు.దీనిని అన్ని సర్కారు పాఠశాలలు కచ్చితంగా అమలుచేయాలని ఆదేశించారు.భారత రాజ్యంగ నిర్మాత బాబా సాహెబ్ అంబెద్కర్ ఆశయాల బాటలో పయనిస్తామన్నారు.ఈ సందర్భంగా సచివాలయం ఉద్యోగులు అధికారులు రాజ్యాంగ పీఠిక వాచనం కార్యక్రమంలో పీఠికను చదివారు. ఆతరువాత సిఎం మీడియాతో మాట్లాడుతూ తెలంగాణలో ఈసారి కాంగ్రెస్ పార్టీ సింపుల్ మెజారిటీతో అధికారానికి రానుందని చెప్పారు.

# అమెరికా యుద్ధనౌకను తరిమికొట్టిన చైనా


**బీజింగ్, నవంబరు 26:** చైనా-అమెరికా మధ్య శిఖరాగ్ర స్థాయి చర్చలు ముగిసి రెండు వారాలు కూడా కాలేదు. మళ్లీ ఇరు దేశాల మధ్య విభేదాలు భగ్గుమన్నాయి. తాజాగా వీరి వివాదానికి దక్షిణ చైనా సముద్రం మరోసారి వేదికగా మారింది. అమెరికా యుద్ధనౌకను దక్షిణ చైనా సముద్రం నుంచి తరిమేశామని పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ వీచాట్ పోస్టులో ప్రకటించింది. మరోవైపు అమెరికా మాత్రం తమ డెస్ట్రాయర్ హాప్పర్ దక్షిణ చైనా సముద్రంలో పరాసల్ ద్వీపాల వద్ద అంతర్జాతీయ జలాల్లో తమకు ఉన్న నౌకాయాన హక్కును నొక్కి చెప్పిందని పేర్కొంది. గత వారం అమెరికా డెస్ట్రాయర్ యుఎస్‌ఎస్ హాప్పర్ దక్షిణ చైనా జలాల్లోకి ప్రవేశించింది. దీంతో తమ యుద్ధనౌకలు, వాయుసేన విమానాలు రంగంలోకి దిగి హాప్పర్‌ను ఆ జలాల నుంచి బయటకు పంపి నట్లు చైనా పేర్కొంది. అంతేకాదు దక్షిణ చైనా సముద్రంలో అమెరికా భద్రతా పరమైన సమస్యలు సృష్టిస్తోందని ఆరోపించింది. ముఖ్యంగా ఈ ప్రాంతంలోని ఫిలిప్పీన్‌స విదేశీ బలగాలను చేర్చుకుంటోందని బీజింగ్ విమర్శించింది. ఇటీవలే ఫిలిప్పీన్స్-అమెరికా దళాలు ఇక్కడ సంయుక్త గస్తీ నిర్వహించడంపై చైనా గుర్రుగా ఉంది.

బీజింగ్ ఇటీవల దక్షిణ చైనా సముద్రంలో తేలియాడే కంచెను ఏర్పాటు చేసింది. వివాదాస్పద స్థలంలో తమ చేపల వేట పడవలు రాకుండా బీజింగ్ ఇలా చేసిందని ఫిలిప్పీన్స్ ఆరోపించింది. అప్పట్లో ఈ ఘటన సంచలనం సృష్టించింది. మరోసారి ఫిలిప్పీన్స్ నౌకను తమ నౌకతో ఢీకొట్టేందుకు యత్నించింది. ఇక కెనడా, ఆస్ట్రేలియా నిఘా విమానాలను ఈ సముద్రంపై ప్రయాణించకుండా చైనా వాయుసేన తరచూ సమస్యలు సృష్టిస్తోంది. మరోవైపు అమెరికా స్ట్రాటజిక్ బాంబర్‌పైకి ఏకంగా చైనా ఫైటర్ జెట్ దూసుకుపోవడం సంచలనం సృష్టించింది.



# మాపై 250 కేసులు నమోదు

## అక్రమంగా సంపాదించిన ఒక్క పైసా కూడా చూపించలేదు: ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్



**న్యూఢిల్లీ, నవంబర్ 26:** దేశంలో అత్యంత వేగంగా విస్తరిస్తోన్న పార్టీ ఆమ్ ఆద్మీ అని ఆ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్‌కేజ్రీవాల్ పేర్కొన్నారు. పార్టీ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా ఉన్న పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి వర్చువల్‌గా ప్రసంగించారు. 11 యేళ్లలో తమ పార్టీనే అత్యంత ఎక్కువ లక్ష్యంగా చేసుకున్నారన్నారు. ఈ సందర్భంగా మనీష్ సిసోడియా, సత్యందర్ జైన్, సంజయ్‌సింగ్‌లను గుర్తుచేసుకున్న కేజ్రీవాల్ వారిపైతప్పుడు కేసులు నమోదు చేశారు. కానీ అక్రమంగా సంపాదించిన ఒక్క పైసా కూడా గుర్తించలేదు అని అరవింద్‌కేజ్రీవాల్ పేర్కొన్నారు. ఈరోజు ఎంతో సంతోషకరమైన రోజు అయినా సిసోడియా, సత్యేంతర్‌జైన్, సంజయ్‌సింగ్‌లు ప్రస్తుతం ఇక్కడ లేకపోవడం బాధగా ఉందన్నారు. వారిపై తప్పుడు కేసులు నమోదు చేశారు. అయినప్పటికీ వారు తొలొగ్గలేదు. వారి కుటుంబాలు కూడా వెన్నంటి నిలబడ్డాయి. తప్పుడు కేసులు నమోదు చేసి విపక్షనేతలను విచ్ఛిన్నం చేయాలని బిజెపి కోరుకుంటోంది. ఎన్ని ప్రయత్నాలు చేసినా వారికి తలవంచని మా నేతలను చూస్తుంటే గర్వంగా ఉంది అని కేజ్రీవాల్ పేర్కొన్నారు.

# పంజాబ్, హర్యానా రైతులు మళ్లీ నిరసన
## చండీగఢ్‌లోకి రాకుండా సరిహద్దులు మూసివేత

**చండీగఢ్, నవంబర్ 26:** పంజాబ్, హర్యానా రైతులు మళ్లీ నిరసనకు దిగుతున్నారు. వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా దేశ రాజధాని ఢిల్లీలో చేపట్టిన భారీ నిరసనకు మూడేళ్లయిన సందర్భంగా ఆ తరహా ఉద్యమానికి సిద్ధమవుతున్నారు. రైతులు పెద్ద సంఖ్యలో చండీగఢ్‌కు తరలివెళుతున్నారు. పెండింగ్‌లో ఉన్న డిమాండ్ల కోసం సంయుక్త కిసాన్ మోర్చా మూడు రోజుల నిరసనకు పిలుపునిచ్చింది. దీంతో రైతులు వందలాది ట్రాక్టర్ ట్రాలీల్లో చండీగఢ్‌కు ప్రయాణమయ్యారు. మొహాలీలోని గురుద్వారా అంబ్ సాహిబ్ వద్దకు వారంతా చేరనున్నారు. సోమవారం భారీ ర్యాలీగా అక్కడి నుంచి చండీగఢ్‌కు వెళ్లనున్నారు. మూడు రోజుల నిరసన తర్వాత తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని పంజాబ్ గవర్నర్, ఆ రాష్ట్ర సిఎంకు సమర్పించనున్నారు. మరోవైపు రైతులు చండీగఢ్‌లోకి ప్రవేశించకుండా అడ్డుకునేందుకు పోలీసులు అన్ని ఏర్పాట్లు చేశారు. పంజాబ్, చండీగఢ్, హర్యానా సరిహద్దులను ఆయా రాష్ట్రాల పోలీసులు మూసివేశారు. కాగా, రెండేళ్ల కిందట రైతులు చేపట్టిన చారిత్రక నిరసన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని రైతు సంఘాల నేతలు ఆరోపించారు. ఈ నేపథ్యంలో చండీగఢ్‌లో నిరసన తర్వాత భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామన్నారు.



# డబుల్ ఇంజిన్ సర్కారుతోనే అభివృద్ధి

## యుపి సిఎం యోగి ఆధిత్యనాథ్



ఆమనగల్లులో మాట్లాడుతున్న యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్

**ఆమనగల్లు, నవంబరు 26, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి సాధించాలంటే యుపీ తరహా డబుల్ ఇంజన్ సర్కారు రావల్సి ఉందని ఉత్తర్ ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆధిత్యనాథ్ అన్నారు. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం అనేక సాహసోపేత నిర్ణయాలు తీసుకుంటూ రాష్ట్రాల అభివృద్ధికి పాటుపడుతుందని, ప్రజలు కోరిన విధంగా తెలంగాణ అభివృద్ధి సాధించాలంటే బీజేపీ సర్కారు ప్రజలు తీసుకురావాలని ఆయన పిలుపునిచ్చారు. ఆమనగల్లు పట్టణంలోని అయ్యప్ప కొండ సమీపంలో బీజేపీ ఆధ్వర్యంలో జరిగిన విజయభేరి సభకు బీజేపీ సీనియర్ నాయకులు ఎంపీ లక్ష్మణ్, కల్వకుర్తి అసెంబ్లీ అభ్యర్థి తల్లోజు ఆచారితో కలిసి యోగీ ఆధిత్యనాథ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలో నవ భారత్ నిర్మాణం జరుగుతుందన్నారు. తొమ్మిదిన్నరేళ్ళ కాలంలో భారతదేశం ప్రపంచ ఖ్యాతి సాధించిందని, అనేక రంగాలలో సంస్కరణలు తీసుకువచ్చిన ప్రధానమంత్రి నరేంద్రమోడీ దేశాభివృద్ధిలో ఎంతో పురోగతి సాధించారన్నారు, నీళ్లు, నిధులు, నియా మకాలు అనే నినాదంతో పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ సర్కారు అవినీతి, అక్రమాలు, మాఫియా, భూకబ్జాలకు పాల్పడి ప్రజల సొత్తును దోచుకుందన్నారు.

యుపీలో దోపిడికి బుల్డోజర్ చర్యలతో సమాధానం దొరుకుతుందని చెప్పారు. నేరస్థుల గుండెల్లో బుల్డోజర్ ప్రకంపనలు సృష్టిస్తుందన్నారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రాగానే నిరుద్యోగ సమస్యకు చెక్ పెట్టి ఉపాధి అవకాశాలను కల్పిస్తామన్నారు.

### రైతులు, పేదల సంక్షేమమే ధ్యేయం

**హైదరాబాద్ (పేట్ బషీరాబాద్):** అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తుండటంతో భారతీయ జనతా పార్టీ ప్రచారంలో దూకుడు పెంచింది. ఆ పార్టీకి చెందిన అగ్రనేతలతోపాటు జనాదరణ కలిగిన నేతలు తెలంగాణ రాష్ట్రానికి క్యూ కట్టారు. కాగా ఆదివారం ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి కుత్బుల్లా పూర్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి కూన శ్రీశైలంగౌడ్‌కు మద్దతుగా రోడ్‌షోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు, పేదల సంక్షమానికి పాటుపడతామన్నారు. బిజెపి రాకతోనే తెలంగాణలో బీసిలకు గుర్తింపు ఉంటుందన్నారు. దళితులకు రాజకీయంగా గౌరవప్రదమైన స్థానం దక్కుతుందన్నారు.

### రామరాజ్యం తీసుకొస్తాం

**మహబూబ్‌నగర్ బ్యూరో, ప్రభాతవార్త :** కాంగ్రెస్, బిఆర్ఎస్, ఎంఐఎం మూడు పార్టీలు ఒక్కటేనని, ఎవరికి వేసిన ముగ్గురికి వేసినట్లేనని ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తెలిపారు. బిజెపి అభ్యర్థిని గెలిపిస్తే, రాష్ట్రంలో బిసి అభ్యర్థి సీఎం అవుతాడని వెల్లడించారు. మహ బూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో బిజెపి మహబూబ్‌నగర్ అభ్యర్థి మిథున్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన విజయ సంకల్ప సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీలతో టిఆర్ఎస్ ప్రభుత్వం యువత జీవితాలతో చెలగాట మాడుతుందన్నారు. పాలమూరులో భారతీయ జనతా పార్టీ విజయాన్ని ఎవ్వరూ ఆపలేరని, రాష్ట్రంలో రామ రాజ్యం తెస్తామని పేర్కొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లు రవి

# అరాచక పాలనకు అంతం తప్పదు

## కాంగ్రెస్ 80 నుండి 90 స్థానాల్లో గెలుపు ఖాయం

### టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లు రవి

**తాండూరు, నవంబరు 26, ప్రభాతవార్త :** రాష్ట్రంలో అరాచక పాలనకు అంతం తప్పదని టిపిసిసి ఉపాధ్యక్షుడు, ఎన్నికల ప్రచార కమిటీ కన్వీనర్ మల్లు రవి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ కేవలం 15 సీట్లకే పరిమితం కాబోతుందని జోష్యం చెప్పారు. కాంగ్రెస్ పార్టీ 80 నుండి 90 స్థానాల్లో గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రస్తుతం నాలుగు కోట్ల మంది ప్రజలకు.. బీఆర్ఎస్ పార్టీకి మధ్య జరుగుతున్న ఎన్నికలుగా ఆయన అభివర్ణించారు. ఆదివారం తాండూరులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో అధర్మం పెచ్చు పెరిగి పోయిందని, ప్రభుత్వం అహంకారంతో అరాచక పాలన కొనసాగిస్తుందని విమర్శించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం గత తొమ్మిదేళ్లలో రాష్ట్ర ప్రజలకు ఒరగబెట్టిందేమి లేదని అన్నారు. తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్‌ను ఓడించేందుకు కసితో సిద్ధంగా ఉన్నారన్నారు. తాండూరులో విలువలకు.. అనైతికతకు మధ్య ఎన్నికల పోరు జరుగుతున్నాయని.. ప్రజలంతా కాంగ్రెస్‌వైపే ఉన్నారని అన్నారు. .

కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని, కాంగ్రెస్ హయాంలోనే నిరుపేదలకు ఇండ్లు, సంక్షేమ పథకాలు అందాయని గుర్తు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీ పథకాలను కచ్చితంగా అమలు చేస్తామని స్పష్టం చేశారు. అనంతరం మనోహార్‌రెడ్డి మాట్లాడుతూ.. తాండూరు ప్రాంతంలో సుమారు 1600 కోట్లతో అభివృద్ధి చేశానంటూ చెప్పుకుంటున్న రోహిత్‌రెడ్డి ఏ గ్రామంలో ఏం అభివృద్ధి చేశావో బహిరంగంగా చెప్పాలని సవాల్ చేసినా.. చేసిన అభివృద్ధి గురించి చెప్పేందుకు మాటలు రావడం లేదని అన్నారు. సమావేశంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు రమేష్ మహారాజ్, ప్రధాన కార్యదర్శి ధారాసింగ్ నాయకులు మురళీకృష్ణగౌడ్, జనార్ధన్‌రెడ్డి, ఉత్తంచంద్, బాల్‌రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### అధికారంలోకి రాగానే 6 గ్యారెంటీలు అమలు

**కొడంగల్, ప్రభాతవార్త:** ఈసారి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలు పక్కాగా అమలు చేయడం జరుగుతుందని పీసీసీ ఉపాధ్యక్షులు మల్లు రవి అన్నారు. ఆదివారం వికారాబాద్ జిల్లా కొడంగల్‌లోని పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి నివాసంలో మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డితో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీని ఓడించేందుకు తెలంగాణ 4 కోట్ల మంది ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. తెలంగాణాలో పోలీసు రాజ్యం నడుస్తుదని, కేసీఆర్ పాలన రాజుల పాలనను తలపిస్తున్నదని, బీఆర్ఎస్ పాలనలో ప్రజలు స్వేచ్ఛగా జీవించే అవకాశాలు లేదని, ఈ సారి ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ మునిగిపోయే నావ అంటూ ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ చేసిన పోరాటాలను ప్రజలు గుర్తించారని చెప్పుకొచ్చారు. ప్రజా విశ్వాసాన్ని కోల్పోయిన బీఆర్ఎస్ పార్టీ మూడవ సారి ఎలాగైనా గెలువాలనే కుట్రలకు తెరలేపుతున్నారని విమర్శించారు.

# ముస్లింలకు బిఆర్ఎస్ ప్రభుత్వం అండ

## ● బిఆర్ఎస్‌తోనే నారాయణఖేడ్ అభివృద్ధి: హోంమంత్రి మహమూద్ అలీ



నారాయణఖేడ్ సమావేశంలో మాట్లాడుతున్న హోంమంత్రి మహమూద్ అలీ

**నారాయణఖేడ్, నవంబరు 26, ప్రభాతవార్త:** గత 60 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో మైనార్టీల ఓట్లు వాడుకున్నారే తప్ప కాంగ్రెస్ నాయకులు మైనార్టీలకు ఏ మాత్రం వారి అభివృద్ధి కోసం పని చేయలేదని తెలంగాణ రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమూద్ అలీ అన్నారు.

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణంలోని కింగ్ ప్యాలెస్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం నిర్వహించిన మైనార్టీ నాయకుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా హోంశాఖ మంత్రి మహమూద్ అలీ మాట్లాడుతూ రాష్ట్రంలో మన ముఖ్య మంత్రి కేసీఆర్ మైనార్టీల అబివృద్ధి కొరకు ఎంతో కృషి చేశారని అన్నారు. మన ముఖ్యమంతి కేసీఆర్ నారాయణఖేడ్ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో ఎంతో అభివృద్ధి చేసి ప్రతి గ్రామానికి రోడ్లు, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించారన్నారు.

మైనార్టీల కొరకు రాష్ట్రంలో ఎన్నో గురుకుల పాఠశాలలు ప్రారంభించి విద్యను అందిస్తున్న ఘనత మన ముఖ్యమంత్రి కేసీఆర్‌దే అన్నారు. దేశంలో ఎవరు చేయని పనులను మన ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్నారని మైనార్టీలకు రూ.12000 కోట్లను బడ్జెట్‌ను కేటాయించారని అన్నారు.

ముస్లింలకు షాది ముభారక్‌ల కోసం రూ.2300 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. రాష్ట్రంలో ఒక్క విద్యార్థికి సంవత్సరానికి రూ.1.25 లక్షలు ఖర్చు చేస్తుందన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా 203 మైనార్టీ గురుకుల పాఠశాలలు కొనసాగుతున్నా యన్నారు. రాష్ట్రంలో వక్ఫ్‌బోర్డుల పరిరక్షణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. నారాయణఖేడ్‌లో ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి గెలిచిన తర్వాత 60 సంవత్సరాల్లో కాంగ్రెస్ నాయకులు చేయని అభివృద్ధి ఏడు సంవత్సరాల్లోనే బిఆర్ఎస్ ప్రభుత్వం నారాయణఖేడ్ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామన్నారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో నారాయణఖేడ్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎం.భూపాల్‌రెడ్డికి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు.



ఆదివారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న ఎంపి మాజీ సిఎం దిగ్విజయ్‌సింగ్

# దేవుని రాజకీయం చేస్తున్న బిజెపి

**కల్వకుంట్ల కుటుంబంపై ప్రజలకు విసుగొచ్చింది..**
**హైదరాబాద్ అభివృద్ధి అంతా వైఎస్ హయాంలోనిదే**
**పేపర్ లీక్‌లతో నిరుద్యోగులకు తీవ్రఅన్యాయం**
**ఎఐసిసి ప్రధానకార్యదర్శి దిగ్విజయ్‌సింగ్**

**హైదరాబాద్, నవంబరు 26, ప్రభాతవార్త:** రాముడు అందరి వాడు రాజకీయాలు ఆయనకు ఏమీలేవు... కానీ బిజెపి మాత్రం ధర్మంపేరుతో దేవుడిని రాజకీయాలకు వాడుకొంటున్నది విభజన రాజకీయాలకు వ్యతిరేకం అని ఏఐసిసి ప్రధాన కార్యదర్శి మధ్యప్రదేశ్ మాజీ సిఎం దిగ్విజయ్ సింగ్ అన్నారు. ఆదివారం గాంధీభవన్‌లో విలేఖరుతో ఆయన మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విజన్ తోనే హైదరాబాద్ అభివృద్ధి చెందిందని అన్నారు. ఔటర్ రింగ్ రోడ్ ఆయన హయాంలోనే వచ్చిందని దిగ్విజయ్ సింగ్ గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో అవినీతి బాగా పెరిగింది కల్వకుంట్ల కుటుంబం అహంకారం అవినీతిపై ప్రజలకు విసుగెత్తినది అందుకే ప్రజలు మార్పు కోరుకుంటున్నారని ఏఐసిసి ప్రధానకార్యదర్శి మధ్యప్రదేశ్ మాజీ సిఎం దిగ్విజయ్‌సింగ్ అన్నారు. హైదరాబాద్ బెంగుళూర్‌తో పోటీ పడుతుందంటే దానికి కారణం వైఎస్ విజన్ ఆయన నిర్ణయాలే హైదరాబాద్‌ను గ్లోబల్ సిటిగా అభివృద్ధి చేసేందుకు దోహదం చేసిందని అన్నారు. మూడులక్షల కోట్లకు పైగా పెట్టుబడి ఐటి సెక్టార్ నుంచి వస్తున్నాయి. తెలంగాణ ప్రజల బాగుకోసం సోనియాగాంధీ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారు. తెలంగాణలో ఇంకా విభజన హామిల్లో భాగంగా ఇచ్చిన ప్రాజెక్టులను అమలు చేయాల్సిన అవసరం ఉంది. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే వాటిని ఫుల్‌ఫిల్ చేస్తాం అని ఆయన అన్నారు. అన్ని వర్గాల బాగుకోసమే సోనియాగాంధీ ఆరు గ్యారెంటీలు ప్రకటించారు. కౌలు రైతుకు న్యాయం జరగడంలేదు. రైతుభరోసాను వారికి అందజేస్తాం వరికి బోనస్ ఇస్తాం అని ఆయన చెప్పారు. రాష్ట్రంలో అవినీతి బాగా పెరిగింది. మధ్యప్రదేశ్‌లో మేం అధికారంలో ఉన్నప్పుడు హామిలను అమలుచేశాం రాజస్థాన్ ఛత్తీస్‌గడ్, కర్ణాటకలో ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేశామని ఆయన అన్నారు బిజెపి ప్రజాస్వామ్య రాజ్యాంగాన్ని బిజెపి బలహీనపరుస్తున్నదని, రాష్ట్రంలోను అలాంటి పరిస్థితి ఉన్నదని దిగ్విజయ్‌సింగ్ అన్నారు.




ఎన్నికల ప్రశ్నపత్రం విడుదల చేస్తున్న ఎన్ఎస్‌యుఐ నేషనల్ ఇన్‌చార్జి కన్హయ్య కుమార్

# కార్పొరేట్ సంస్థల రుణాల మాఫీ అవుతున్నప్పుడు రైతులకెందుకు మాఫీ చేయరు?

## ప్రశ్నపత్రం విడుదల చేసిన ఎఐసిసి జాతీయ నేత కన్హయ్యకుమార్

**హైదరాబాద్, నవంబరు 26, ప్రభాతవార్త:** తెలంగాణలో కార్పొరేట్ సంస్థలకు రుణమాఫి అవుతున్నప్పుడు రైతులకు రుణమాఫి ఎందుకు కాదు ? అని ఏఐసిసి జాతీయ నాయకులు ఎన్ఎస్‌యుఐ నేషనల్ ఇన్‌చార్జి కన్హయ్య కుమార్ ప్రశ్నించారు. గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ నేను ఎన్నికల ప్రశ్న పత్రం విడుదల చేస్తున్నా డిసెంబర్ 3న ఫలితాలనాడే రిజల్ట్ వస్తదని అని ఆయన పేర్కొన్నారు. కన్నయ్య విడుదల చేసిన ప్రశ్నాపత్రంలో తొలి ప్రశ్న ప్రవలికది ఆత్మహత్య కాదు, ఈ వ్యవస్థలో సర్కార్ చేసిన హత్య కాదా? అని ప్రశ్నను సంధించారు. తెలంగాణ ఉద్యమంలో విద్యార్థులది కీలక పోరాటం నీళ్ళు నిధులు నియామకాలు అనే నినాదంతో తెలంగాణ పోరాటాన్ని చేశారు కానీ నిరుద్యోగుల మ్యూజియంలో అమరవీరుల పేర్లే మిగలలేదా అని ప్రశ్నించారు. పదేళ్ళలో ఉద్యోగ కల్పన సక్రమంగా జరగలేదు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్ ఐటి హబ్ అని అంటున్నారు మరి ఐటిలో లక్షల ఉద్యోగాలు ఎక్కడ ఇచ్చారో చెప్పగలరా? మీ పాలనలో ఒక్కొక్కరిపై లక్షలకు పైగా రూపాయల అప్పును మోపినారు. మేనిఫెస్టోలో పెట్టినట్లు ఫిబ్రవరిలో జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేస్తాం ఏడాదిలో లక్షజాబ్ భర్తీ చేస్తాం అనిఆయన తెలిపారు. కెజి టు పిజి వ్యాపారం చేశారు మాకు సర్కార్ విద్యకావాలి మాకు ఉద్యోగం కావాలి పేపర్ లీకులతో జీవితాలతో ఆడుకున్నారని కన్నయ్య ఆరోపించారు. యూత్‌కు కాంగ్రెస్‌పై నమ్మకం పెరిగింది. ప్రవలిక చనిపోతే ఆందోళన చేసిన యువతను జైలులో పెట్టారు. తెలంగాణ ఉద్యమం ఉస్మానియా యూనివర్సిటీ కేంద్రంగా జరిగింది కానీ విద్యార్థులను సర్కార్ పట్టించుకోవడం మానేసింది. హామిలు నెరవేర్చని వాళ్ళు పేర్లు మార్చుకుంటారు బిఆర్ఎస్ పేరును అలాగే మార్చినారు అని ఆయన అన్నారు.

# కెసిఆర్ పాలనకు చరమగీతంతోనే ఆత్మగౌరవం

## స్థానిక ప్రజాప్రతినిధులకు టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి బహిరంగ లేఖ

**హైదరాబాద్, నవంబరు 26, ప్రభాతవార్త:** తెలంగాణ శాసనసభకు జరిగే ఎన్నికలలో బిఆర్ఎస్ కెసిఆర్ పాలనకు చరమగీతం పాడి ఆత్మగౌరవం కాపాడుకునేందుకు ఒక మంచి అవకాశం లభించిందని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి బహిరంగ లేఖ పదేళ్ళుగా తెలంగాణ పాలకుడు చంద్రశేఖర్‌రావు పాలనలో స్థానిక ప్రజాప్రతినిధుల దుస్థితిని గుర్తుచేస్తూ పార్టీలకు, జెండాలకు ఎజెండాలకు సంబంధంలేకుండా ఒక్కతాటిపైకి రావాలని ఆయన కోరారు. జెడ్పీటిసిగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన నాకు స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల కష్టాలు తెలుసని ఆయన వివరించారు. స్థానికసంస్థల విధులు బాధ్యతలు నాకు తెలుసని ఏ ప్రభుత్వం పాలనకైనా మీరు పునాదులని ఆయన వివరించారు. పదేళ్ళుగా మీరు బిఆర్ఎస్ పాలనలో అనేక అవమానాలు గురైనారని మిమ్మల్ని పురుగులకంటే హీనంగా చూశారని ఓదార్పుతో లేఖను రాశారు.

నిర్ణయాధికారంలేక నిధులు రాక మీరు పడిన వేదన అంతా ఇంతాకాదు. భార్య మెడలో పుస్తెలతాడు అమ్మి అభివృద్ధి కోసం ఖర్చుచేసిన ప్రజాప్రతినిధులు ఎంతో మంది ఉన్నారని ఆయన ఎత్తిచూపారు. ఊరి కోసం అప్పులు చేసి ప్రభుత్వం నిధులు రాకపోవడతో వడ్డీలు కట్టలేక ఆత్మహత్యలు చేసుకున్న స్థానిక ప్రజాప్రతినిధుల కూడా వున్నారని కుటుంబ పెద్ద కోల్పోయి న కుటుంబాల ఆత్మఘోషను ఆయన వివరించారు. కొంత మంది ఉపాధి కూలీలుగా వాచ్‌మెన్‌లుగా మారినారని బిఆర్ఎస్ పాలనలో ఇలాంటి దుర్ఘటనలు ఎన్నో జరిగాయని ఆయన పేర్కొన్నారు. ఈనేపథ్యంలో నవంబర్ 30న ఎన్నికలు జరగబోతున్నాయి మీ ఆత్మగౌరవం కాపాడుకునేందుకు స్థానికసంస్థలకు పూర్వవైభవం తెచ్చుకునేందుకు కాంగ్రెస్‌ను గెలించాలని ఆయన కోరారు. కాంగ్రెస్ రేపటి నాడు మీ కష్టాలు తీర్చే బాధ్యత తీసుకుంటది

ఈ ఎన్నికలలో మీవంతు కృషి చేయాలని కాంగ్రెస్ కూడా మీరు పల్లె రుణం తీర్చుకోవడానికి మీకు విధులు నిధులు రాజ్యాంగబద్ధంగా సంక్రమించినవి దఖలు చేస్తామని ఆయన తెలిపారు. వార్డుసభ్యులు, సర్పంచ్‌లు ఎంపిటిసిలు, జడ్పీటిసిలు, కౌన్సిలర్లు, కార్పొరేటర్లుమేయర్లు అందరు బిఆర్ఎస్ నిరంకుశపాలనను పాతరేసేందుకు ఏకంకావాలని పిలుపు నిచ్చారు.

# జనవరిలో గల్ఫ్ పాలసీ: మంత్రి కెటిఆర్

**హైదరాబాద్, నవంబరు 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమం కోసం పలు కార్యక్రమాలను ప్రకటించిన భారత రాష్ట్ర సమితి మరో కీలకమైన అంశంపై ప్రకటన చేసింది. తెలంగా నుంచి ఉపాధి కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లిన వారి కోసం ప్రత్యేకంగా గల్ఫ్ పాలసీని తీసుకుని వస్తామని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ సిరిసిల్ల రోడ్ షోలో ప్రకటించారు. అధికారంలోకి రాగానే జనవరిలో గల్ఫ్‌పాలసీని అమలులోకి తీసుకుని వస్తామన్నారు. ప్రధానం గా గల్ఫ్‌లో ఉపాధి కోసం వెళ్లిన వారికి సైతం గల్ఫ్ భీమా కార్యక్రమాన్ని అమలు చేస్తామ న్నారు. రాష్ట్రంలో అమలవుతున్న రైతు భీమా మాదిరే రానున్న ప్రభుత్వంలో గల్ఫ్ ప్రవాసీలకు కూడా భీమా అందిస్తామన్నారు. ఈ గల్ఫ్ భీమా పథకం కింద ఐదులక్షల భీమా కవరేజ్ అందు తుందన్నారు. దీంతో పాటు గల్ఫ్ పాలసీలో భాగంగా ఇతర సంక్షేమ కార్యక్ర మాలను కూడా కలిపి సమగ్రమైన పాలసీని అమలులోకి తీసు కునివస్తామని మంత్రి కెటిఆర్ ప్రకటించారు.

# కాంగ్రెస్‌కు ఓట్లేయాలని ప్రభుత్వ పెన్షన్‌దారుల తీర్మానం

**హైదరాబాద్ (సికిందరాబాద్), నవంబరు 26 ప్రభాతవార్త:** ఈనెల 30 జరుగనున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకోవాలని తెలంగాణ పెన్షనర్ల జేఏసీ నిర్ణయించినట్లు తెలంగాణ ప్రభుత్వ పెన్షనర్స్ జాయింట్ ఆక్షన్ కమిటీ చైర్మన్ కె. లక్ష్మయ్య ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 30 జరిగే ఎన్నికలు ఎంతో ప్రాముఖ్యత కలిగినవని, రాష్ట్ర భవిషత్తును నిర్ణయించేవాని తెలిపారు. తొమ్మిదిన్నర సంవత్సరాలుగా పెన్షనర్‌లు ఎంతో నిరుత్సాహంగా, నిరాశతో గడిపామని పేర్కొన్నారు. పెన్షన్‌లు సకాలంలో చెల్లించకపోవ డంతో పాటు మా సమస్యలను పట్టించుకోలేనది తెలంగాణ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. గత పీఆర్‌సీ సిపార్సు చేసిన విధంగా తాము ఒక శాతం బేసిక్ పెన్షన్ మొత్తాన్ని ఇవ్వడానికి సిద్ధంగా ఉండి, నగదు రహిత చికిత్సా సౌకర్యం కల్పించమని ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ప్రభుత్వం పట్టించుకోలేదని. అనేకసార్లు అభ్యర్థించినా ముఖ్యమంత్రి కేసీఆర్ తొమ్మిదిన్నర సంవత్సరాలో కనీసం రెండు నిమిషాల సమయాన్ని కూడా ఇవ్వలేదన్నారు. మా సమస్యల పరిష్కారం కోసం ఎన్నికల ప్రణాళికలో చేర్చాలని రాజకీయ పార్టీలను కోరామన్నారు. కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రం స్పదించి ముందుకు వచ్చిందన్నారు. జేఏసీ సభ్యులతో కాంగ్రెస్ మెనిఫెస్టో కమిటీ చైర్మన్ శ్రీధర్‌బాబు సమావేశమై వారి ఎన్నకల ప్రణాళికలో చేర్చారన్నారు. కాబట్టి పెన్షనర్లు వారి కుటుంబ సభ్యులతో పాటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓట్లువేసి గెలిపించాలని తీర్మాణం చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యాక్రమంలో కోర్ కమిటీ సభ్యులు సుధాకర్‌రావు, పాలకుర్తి కృష్ణమూర్తి, రాజేంద్రబాబు, భరత్‌రెడ్డి, కోచైర్మన్‌లు జ్ఞానేశ్వర్, కృష్ణప్రసాద్, నర్సింగ్ రావు, ఎంఎ బారి, ఎంఎ కరీం, శాంతప్ప, మహదేవ్, నాగేశ్వర్‌రావు, యాదగిరి, తులసి సత్యనారాయణ, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో గెలిచే స్థానాలపై బిజెపి ప్రత్యేక దృష్టి

## ప్రధానితోపాటు కేంద్ర మంత్రులు, జాతీయ నాయకుల రోడ్‌షోలు, బహిరంగ సభలు

**హైదరాబాద్, నవంబరు 26, ప్రభాతవార్త:** తెలంగాణ శాసనసభ ఎన్నికలలో గెలిచి తీరాలని, అధికారం చేపడతామని బిజెపి నేతలు అంటున్నారు. అందులో ఈ ఎన్నికల్లో సత్తా చాటేందుకు బిజెపి అగ్రనాయకత్వం తీవ్రస్థాయిలో కసరత్తు చేస్తుంది. అందులో భాగంగానే రాష్ట్ర నేతలతో పాటు కేంద్రమంత్రులు, ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్రమంత్రులు పాల్గొంటు న్నారు. దీనికి తోడు ప్రధానమంత్రి కూడా ప్రత్యేకంగా రాష్ట్రంలో పర్యటనలు చేస్తున్నారు. ప్రచార ముగింపుకు సమయం చాలా తక్కువగా ఉండడంతో బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలను లక్ష్యంగా చేసుకుని విమర్శలు గుప్పిస్తున్నారు. గడిచిన కొద్ది రోజులుగా ప్రధానమంత్రి నరేంద్రమోడి తెలంగాణాపై దృష్టిసారించారు. అందులో భాగంగానే ఇప్పటికే పలుసార్లు రాష్ట్రంలో పర్యటనలు చేశారు. అంతేకాకుండా బహిరంగ సభలలో కూడా పాల్గొన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్‌పై, కాంగ్రెస్‌లపై విమర్శలు గుప్పిస్తున్నారు. అంతే కాకుండా తాము అధికారంలోకి వస్తే బిసి సిఎం అంటూ ప్రచారాన్ని ఉధృతంగా చేస్తున్నా రు. ప్రధానంగా రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ తదితర అంశాలను ప్రధానంగా ప్రచారం చేస్తున్నారు.

తాము అధికారంలోకి వచ్చిన తరువాత ముస్లిం రిజర్వేషన్లను ఎత్తివేస్తామని ప్రకటించడంతో పాటు ఉచితంగా రామదర్శనం చేపిస్తామన్నారు. బిసి ముఖ్యమంత్రి, ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తామంటూ ప్రచారం చేస్తున్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడితో పాటు కేంద్ర మంత్రులు అందరూ రాష్ట్రంలో పర్యటనలు చేస్తూనే ఉన్నారు. పటాన్‌చెరువులో ఉన్న బిజెపి అభ్యర్థి నందీశ్వర్ గౌడ్ కోసం కేంద్ర హోంమంత్రి అమిత్ షా పర్యటించగా, ఇక ముషీరాబాద్‌లో ఉన్న పూసరాజు కోసం బిజెపి జాతీయ అధ్యక్షులు జెపి నడ్డా ప్రచారం నిర్వహించారు. రోడ్ షో కార్యక్రమంలో పాల్గొన్నారు. చిలకలగూడ నుంచి సీతాఫల్ మండి మీదుగా ప్రచారాన్ని కొనసాగించారు. కుత్బుల్లాపూర్ అభ్యర్థి కూన శ్రీశైలంగౌడ్‌కు మద్దతుగా జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నిజాంపేటలో రోడ్ షో నిర్వహించారు. నిజామాబాద్‌లో ధన్‌పాల్ సూర్యనారాయణకు మద్దతుగా ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగా పాల్గొన్నారు.

రాష్ట్రంలో గెలిచే అవకాశాలు ఉన్న స్థానాలపై బిజెపి జాతీయ నాయకత్వం పూర్తిస్థాయిలో దృష్టిసారించింది. అందులో భాగంగానే ఒక్కొక్క నేతలు రెండు మూడు బహిరంగ సభలతో పాటు రోడ్ షోలు నిర్వహించి ఓటర్లను ఆకట్టుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. బిజెపి అగ్ర నాయకత్వం దాదాపుగా తెలంగాణాలో ప్రచారం నిర్వహిస్తున్నారు. నువ్వా నేనా అన్నట్లుగానే ప్రచారం సాగుతుంది. అంతేకాకుండా ప్రధానమంత్రి నరేంద్రమోడి సైతం మూడు రోజుల షెడ్యూల్, కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా మూడు షెడ్యూల్‌లు తెలంగాణాలోనే కేటాయించారు. కెసిఆర్ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయిందని, స్కీముల పేరుతో కెసిఆర్ స్కాములకు పాల్పడ్డారంటూ, అవినీతి ప్రభుత్వం అంటూ ప్రచారం చేస్తున్నారు. తెలంగాణలో వచ్చేది బిజెపి ప్రభుత్వం అని, బిసి ముఖ్యమంత్రి అంటూ ప్రచారం నిర్వహిస్తూ తీవ్రస్థాయిలో కసరత్తు చేస్తున్నారు.

## చైనాలో న్యుమోనియాపై కేంద్రం అలర్ట్

### రాష్ట్రాలకు కేంద్ర ఆరోగ్య శాఖ సూచనలు

**హైదరాబాద్, నవంబరు 26, ప్రభాతవార్త:** చైనాలోని చిన్నారుల్లో వ్యాపిస్తున్న న్యుమోనియాపై కేంద్ర ప్రభుత్వం అలర్ట్ అయింది. ప్రపంచ దేశాలు కలవరపాటుకు గురవుతున్న నేపథ్యంలో కేంద్రం రాష్ట్రాలను అలర్ట్ చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. అక్కడి పరిస్థితులను నిశితంగా పరిశీలిస్తున్నామని చెప్పిన కేంద్రం.. ప్రస్తుతానికి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపింది. కానీ అటువంటి సమస్యలు తలెత్తితే తీసుకోవల్సిన చర్యలు, సంసిద్ధతపై సమీక్ష చేసుకోవాలని సూచిస్తూ అన్ని రాష్ట్రాలకు కేంద్ర ఆరోగ్య శాఖ లేఖలు రాసింది. ప్రజారోగ్య సంరక్షణ, ఆసుపత్రుల సంసిద్ధతపై తక్షణమే సమీక్ష జరపాలని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు కేంద్ర ఆరోగ్యశాఖ సూచించింది. మానవ వనరులు, ఆసుపత్రి పడకలు, అవసరమైన ఔషధాలు, ఆక్సిజన్, యాంటీబాడీలు, పీపీఈ, టెస్టు కిట్ల వంటివి అందుబాటులో ఉండేలా చూసుకోవాలని కేంద్రం తెలిపింది. ఆక్సిజన్ ప్లాంట్లు, వెంటిలేటర్ల పనితీరు, ఇన్‌ఫెక్షన్ల వ్యాప్తిని నిరోధించేందుకు తీసుకోవల్సిన చర్యలపై నిశితంగా సమీక్ష జరపాలని కేంద్ర ఆరోగ్యశాఖ కార్యదర్శి రాసిన లేఖలో పేర్కొన్నారు. తీవ్ర శ్వాసకోశ సమస్యలు, ఇన్‌ఫ్లుయెంజా వంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధితుల శ్వాబ్ నమూనాలను వైరస్ రీసెర్చ్ అండ్ డయాగ్నోస్టిక్స్ ల్యాబ్‌లకు పంపించాలన్నారు. తద్వారా కొత్త వైరస్‌ల ప్రభావం ఏమైనా ఉందా? అనే విషయాన్ని తెలుసుకోవచ్చన్నారు.

## కాంగ్రెస్‌కు ఓటు వేస్తే కైలాసంలో పెద్ద పాము మింగినట్లే

### నా పెళ్లి వేములవాడ గుడిలోనే అయింది
### చావు నోట్లో తలపెట్టి దీక్ష చేస్తే తెలంగాణ వచ్చింది
### వేములవాడ ప్రజా ఆశీర్వాదసభలో సిఎం కెసిఆర్

**వేములవాడ, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే కైలాసం ఆటలో పెద్ద పాము మింగినట్లేనని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అన్నారు. వేములవాడ పట్టణంలో ఆదివారం ప్రజా ఆశీర్వాద సభలో సిఎం కెసిఆర్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా కెసిఆర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యం పరిణతి చెందిన చోట అద్భుత ఫలితాలు ఉంటాయని అన్నారు. ఎన్నికల ఫలితాల తరువాత అసలు కథ మొదలవుతుందని తెలిపారు. వేములవాడ రాజరాజేశ్వరుని గడ్డ అని కొనియాడారు. స్వామివారికి శిరస్సు వంచి నమస్కరించారు. నా పెళ్లి కూడా వేములవాడ రాజన్న గుడిలోనే జరిగిందని అన్నారు. వేములవాడ ఎమ్మెల్యే రమేష్ బాబు నీతివంతుడు, సౌమ్యుడు అని, ఆయనపై ఉన్న దిక్కుమాలిన కేసు వివాదం వల్లే ఇక్కడ అభ్యర్థిని మార్చే పరిస్థితి వచ్చిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే ఆగమాగం అని మాట్లాడారు. ఈ సారి గెలిచిన తరువాత పెన్షన్ 5016కు పెంచుతామని అన్నారు. కాంగ్రెస్ వస్తే ఇందిరమ్మ రాజ్యం తెస్తానని కాంగ్రెస్ నేతలు అనడం సిగ్గుగా ఉందని అన్నారు. ఇందిరమ్మ రాజ్యం బాగుంటే ఎన్టీరామారావు పార్టీ పెట్టే వాడా అని ప్రశ్నించారు. చెప్పుడు మాటలు నమ్ముకుండా సొంతంగా ఆలోచించి, కారు గుర్తుకు ఓటు వేయాలని అన్నారు. మీ ఓటు ఐదు సంవత్సరాల వేములవాడ భవిష్యత్‌ను నిర్ణయించేదని చెప్పారు. వేములవాడ అభివృద్ధిపై మంచి ప్రణాళికలు ఉన్నాయని అన్నారు. ధరణి వెబ్‌సైట్‌తో రైతులకు భూమాతను కట్టబెట్టామని అన్నారు. ధరణిని కాపాడుకోవాల్సిన బాధ్యత రైతులదే అని అన్నారు. కాంగ్రెస్ వాళ్లు అధికారంలోకి వచ్చినాక ఐదు గంటల కరెంట్ ఇస్తారట... ఇప్పుడు తెలంగాణలో 24గంటల కరెంట్ వస్తుందని అన్నారు. రేవంత్ రెడ్డి రైతులను 10 హెచ్‌పి మోటర్లను పెట్టుకోమని చెబుతున్నాడని, రైతులపై రేవంత్‌కు చిత్తశుద్ధి లేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే అదో గతే అని అన్నారు. వేములవాడ మూలవాగు చుట్టూ అభివృద్ధి జరుగుతుందని, బ్రహ్మాండంగా కాలేజీలు కటేజీలు కట్టుకొని వేములవాడను రతనాల వేములవాడగా తీర్చిదిద్దుకుందామని అన్నారు. లక్ష్మీనర్సింహా రావును గెలిపిస్తే రైతు బంధు 16వేలు చేస్తానని అన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహా రావు, ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు, జడ్పి చైర్ పర్సన్ అరుణ, జడ్పి మాజీ చైర్ పర్సన్ తుల ఉమ, బిఆర్ఎస్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, గోస్కుల రవి, గడ్డం హనుమాన్లు, జడ్పిటిసిలు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.



ఆదివారం వేములవాడలో ప్రజా ఆశీర్వాద సభలో మాట్లాడుతున్న సిఎం కెసిఆర్

## పదేళ్లలో సిఎం కెసిఆర్ చేసిన అప్పు రూ.5.37లక్షల కోట్లు

### కర్ణాటకపై దుష్ప్రచారం.. సిఎం సిద్దరామయ్య తీవ్ర వ్యాఖ్యలు


ప్రసంగిస్తున్న కర్ణాటక సిఎం సిద్దరామయ్య

**హైదరాబాద్ (చిక్కడపల్లి), నవంబరు 26, ప్రభాతవార్త:** కెసిఆర్ 10 సంవత్సరాల కాలంలో 5లక్షల37వేల కోట్లు అప్పు చేసి ప్రజలపై తీవ్ర ఆర్థికభారాన్ని నెట్టివేశారని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య విమర్శించారు. ఆదివారం రాత్రి బాగ్‌లింగంపల్లి చౌరస్తాలో ముషీరాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి ఎం.అంజన్‌కుమార్ యాదవ్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచార సభకు సిద్దరామయ్య ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. సభకు యువజన కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఎం.అనీల్‌కుమార్‌యాదవ్ అధ్యక్షత వహించారు. కాగా సిద్దరామయ్య ప్రసంగాన్ని తెలుగు అనువాదాన్ని ఎపి మాజీ మంత్రి ఎస్.రఘువీరారెడ్డి చేశారు. సిద్దరామయ్య మాట్లాడుతూ తెలంగాణ నూతన రాష్ట్రంగా ఏర్పడిన సందర్భంగా మిగులు బడ్జెట్‌తో రాష్ట్రాన్ని అప్పగిస్తే లోటు బడ్జెట్‌గా మార్చారన్నారు. అంటే తెలంగాణలో ఒక్కో వ్యక్తిపై రూ.95వేల అప్పు చేశారని, తిరిగి అధికారంలోకి కెసిఆర్ వస్తే ఆ భారమంతా ప్రజలపైనే వేస్తారని స్పష్టం చేశారు. కెసిఆర్ ప్రభుత్వం తమ ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని తీవ్రంగా ధ్వజమెత్తారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు గ్యారెంటీలపై మొదటి సంతకం పెట్టి అమలు చేస్తున్నామన్నారు. కర్ణాటక కాంగ్రెస్ ఇచ్చిన హామీలతో ఓట్ల వర్షం కురిసిందని, రేపు తెలంగాణలో కూడా ఓట్ల వర్షం కురవబోతోందని, అదే ఫార్ములా పనిచేస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. తమ హామీలపై కెసిఆర్ తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. 10 సంవత్సరాల కాలంలో కెసిఆర్ మొత్తం అవినీతమయంగా రాష్ట్రాన్ని మార్చారన్నారు. అన్నివర్గాలకు న్యాయం జరగాలంటే తిరిగి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే సాధ్యమన్నారు. బిఆర్ఎస్, బిజెపి రెండు ఒక్కటేనని అన్నారు. నేడు రాజ్యాంగాన్ని రచించిన రోజని, ఈ రోజున ఈ సభలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. రాజ్యాంగాన్ని పరిక్షించాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవస్థలను భ్రష్టుపట్టిస్తున్నా యన్నారు.

## రెండో టి-20లో భారత్ ఘన విజయం

### 44 పరుగుల తేడాతో గెలుపు
### ఆఫ్ సెంచరీలతో వీరవిహారం చేసిన బ్యాటర్లు
### ఆసిస్ ముందు 235 స్కోరుతో భారీ లక్ష్యం

**హైదరాబాద్, నవంబరు 26, ప్రభాతవార్త :** రెంటో టీ20లో ఆస్ట్రేలియాపై 44 పరుగుల తేడాతో భారత్ ఘన విజయం సాధించింది. భారత్ బౌలర్లు దంచి కొడుతూ ఆఫ్ సెంచరీలతో ఆసిస్ జట్టును పరుగులు పెట్టించింది. బ్యాటింగ్ చేపట్టిన భారత్ 4 వికెట్ల నష్టానికి 235 పరుగులు చేయగా, ఆస్ట్రేలియా 20 ఓవర్లలో 191 పరుగులు చేసి పరాజయం చెందింది. తిరువనంతపురం వేదికగా ఆస్ట్రేలియాతో ఆదివారం జరిగిన రెండో టీ20 టోర్నీలో ఆస్ట్రేలియా టాస్ గెలిచి బౌలింగ్ ప్రారంభించింది. బ్యాటింగ్ చేపట్టిన భారత జట్టు మ్యాచ్ ప్రారంభం నుండి తన విశ్వ ప్రతాపాన్ని చూపించింది. పలువురు బారత్ బ్యాటర్లు అర్థ సెంచిరీలు చేసి 4 వికెట్ల నష్టానికి 235 పరుగులు భారీ స్కోరు చేసి ఆస్ట్రేలియా జట్టు ముందు లక్ష్యాన్ని ఉంచింది. టీమిండియా ఓపెనర్ యశస్వీ జైస్వాలకు తోడు గైక్వాడ్ కలిసి అదిరిపోయే




ఆరంభాన్ని ఇచ్చారు. ఈ ఇద్దరూ తొలి వికెట్‌కు 5.5 ఓవర్లలోనే 77 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. స్టోయినిస్ వేసిన తొలి ఓవర్లోనే గైక్వాడ్ బౌండరీ కొట్టి పరుగుల ఖాతా తెరవగా, మూడో ఓవర్ నుండి యశస్వీ వీరవిహారం మొదలైంది. మ్యాక్స్‌వెల్ వేసిన ఆ ఓవర్లో రెండు బౌండరీలు కొట్టిన జైస్వాల్, సీన్ అబాట్ వేసిన మరుసటి ఓవర్లో ఆకాశమే హద్దుగా చెలరేగాడు. ఈ ఓవర్లో వరుసగా 4, 4, 4, 6, 6 బాది 24 పరుగులు చేశాడు. ఆ తర్వాత నాథన్ ఎల్లిస్ వేసిన ఆరో ఓవర్లో హ్యాట్రిక్ ఫోర్లు కొట్టాడు. 24 బంతుల్లో అర్థ సెంచరీ పూర్తి చేసుకున్న జైస్వాల్ అ 25 బంతుల్లో 53 పరుగులతో 9 ఫోర్లు, 2 సిక్సర్లు కొట్టాడు. అదే ఓవర్లో ఐదో బంతికి జంపాకు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. అలాగే జైస్వాల్ బాదుడు ముగిసిన వెంటనే క్రీజులోకి వచ్చిన ఇషాన్ కిషన్ తన ప్రతాపాన్ని చూపించాడు. గైక్వాడ్‌తో కలిసి స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. 32 బంతుల్లో 52 పరుగులు, 3 ఫోర్లు, 4 సిక్సర్లతో విరవిహారం చేశాడు. దీంతో భారత్ స్కోరు 10 ఓవర్లకే 101 పరుగులు చేసింది. మ్యాక్స్‌వెల్ వేసిన 14వ ఓవర్లో 6, 4, 6తో 23 పరుగులు రాబట్టాడు. సంఘా వేసిన 15వ ఓవర్లో రెండు భారీ సిక్సర్లు బాది 29 బంతుల్లో అర్థ సెంచరీ పూర్తి చేశాడు. 15 ఓవర్లు ముగిసే సరికి భారత్ స్కోరు 164 పరుగులు చేసింది. స్టోయినిస్ వేసిన 16వ ఓవర్లో ఇషాన్ నాథన్ ఎల్లిస్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు. యశస్వీ, ఇషాన్‌ల స్ఫూర్తితో సూర్యకుమార్ యాదవ్ 10 బంతుల్లో 19 పరుగులు, 2 సిక్సర్లు చేసి ఉన్నంత సేపు మెరుపులు మెరిపించాడు. ఎదుర్కొన్న తొలి బంతినే సిక్సర్‌గా మలిచాడు. దీనికి తోడు రుతురాజ్ గైక్వాడ్ 43 బంతుల్లో అర్థ సెంచరీకి పైగా 58 పరుగులు, 3 ఫోర్లు, 2 సిక్సర్లు చేసి నిలకడైన ఆట తోడవడంతో భారత్ భారీ స్కోరు చేసింది. రెండు సిక్సర్లు కొట్టిన సూర్య ఎల్లీస్ వేసిన 18వ ఓవర్లో నాలుగో బంతికి స్టొయినిస్ అద్భుతమైన క్యాచ్ పట్టడంతో ఔట్ అయ్యాడు. సూర్య నిష్క్రమించిన తదుపరి చివర్లో వచ్చిన నయా ఫినిషర్ రింకూ సింగ్ కూడా బంతిని బాదడమే పనిగా పెట్టుకోవడంతో భారత్ భారీ స్కోరును సాధించింది. 9 బంతుల్లో 31 పరుగులు, 4 ఫోర్లు, 2 సిక్సర్లతో నాటౌట్‌గా బాదడంతో టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్‌కు వచ్చిన టీమిండియా నిర్ణీత ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 235 పరుగుల భారీ స్కోరు చేసింది. తరువాత భారీ లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన ఆస్ట్రేలియా 191 పరుగులు చేసి ఓటమి పాలైంది. స్టొనిస్ 45, వైడ్ 42, డేవిడ్ 37 తప్ప ఆస్ట్రేలియా బ్యాటర్లు ఎవ్వరూ రాణించకపోవడంతో ఓటమి పాలైంది. దీంతో భారత్ 2/0 తో ఆధిక్యత సాధించింది.

## బిఆర్ఎస్-బిజెపి-ఎంఐఎం మూడు పార్టీలు ఒక్కటే!

### తెలంగాణలో కుటుంబ పాలన
### కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలపై
### చట్టాలు చేస్తాం: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ

**జోగిపేట, నవంబరు 26, ప్రభాతవార్త:** ప్రస్తుతం జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో బిఆర్ఎస్‌తో బిజెపి, ఎంఐఎం కుమ్మక్కయ్యాయని, ఈ మూడు పార్టీలు ఒక్కటేనని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ అన్నారు. దేశంలో ఎక్కడా ఎన్నికలు జరిగినా క్యాడర్ లేకున్నాకూడా ఎంఐఎం పోటీ చేస్తుందని, వారి అభ్యర్థులనుకూడా బిజెపినే సర్దుబాటు చేస్తుందన్నారు. దీనివల్ల కాంగ్రెస్‌కు నష్టం జరుగుతుందని, ఇదంతా ఈ మూడుపార్టీల మధ్య ఉన్న అవగాహన అని ఆయన పేర్కొన్నారు. ఆదివారంనాడు జోగిపేటలో నిర్వహించిన కాంగ్రెస్ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ మాట్లాడుతూ దేశంలోనే అత్యంత అవినీతి ప్రభుత్వం కెసిఆర్ హయాంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం అని ఆరోపించారు. ఒక్క కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతోనే లక్ష కోట్ల రూపాయలను ఆయన దోచుకున్నారని తెలిపారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కేసిఆర్ మింగిన అవినీతి సొమ్మును పూర్తిగా కక్కిస్తామని, ప్రజల ఖాతాలో జమచేస్తామని పేర్కొన్నారు. రాష్ట్రంలో కుటుంబ పాలన కొనసాగుతుందని, అన్ని ముఖ్యమైన మంత్రిత్వశాఖలన్నీ కుటుంబసభ్యుల కబంధహస్తాల్లోనే ఉన్నాయని అన్నారు. ధరణి పేరుతో వేలాది ఎకరాలను మింగేశారని ఆరోపించారు. ఇది ప్రజల తెలంగాణ కాదని, దొరల తెలంగాణ అని ఎద్దేవా చేశారు. వేలాదిమంది యువకుల బలిదానాలు చూశాక, కాంగ్రెస్ పార్టీకి నష్టం జరుగుతుందని తెలిసినా కూడా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన ఘనత కాంగ్రెస్‌దని పేర్కొన్నారు. మరి ఈనాడు తెలంగాణ రాష్ట్రం కేవలం కెసిఆర్ కుటుంబానికి మాత్రమే బంగారు తెలంగణగా మారిందని, రాష్ట్రంలోని అన్నివర్గాలవారికి మాత్రం కడుపుకోతనే మిగిల్చిందని విమర్శించారు.




## రాజ్యాంగ విలువలను చాటాలి

### ఎల్ఐసి జోనల్ మేనేజర్ మురళీధరన్

**హైదరాబాద్, నవంబరు 26, ప్రభాతవార్త:** ప్రపంచంలోనే అత్యున్నతమైన రాజ్యాంగం మనదని, రాజ్యాంగ ఫలాలు అన్ని వర్గాలకు అందిన నాడు మన దార్శనికుల కలలు ఫలించినట్టేనని జీవిత బీమా సంస్థ ( ఎల్ఐసి ) జోనల్ మేనేజర్ ఎల్‌కె శ్యాంసుందర్ అన్నారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఆదివారం జోనల్ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రాజ్యాంగ విలువలు పాటిస్తామని ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం జరిగిన సమావేశంలో శ్యాంసుందర్ మాట్లాడుతూ, రాజ్యాంగ విలువలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. అంతేగాక రాజ్యాంగం అందించిన నేతలు, జాతిని సమున్నతంగా తీర్చిదిద్దిన దార్శనికులకు ఘనంగా నివాళులు అర్పించాల్సిన అవసరాన్ని ఆయన గుర్తుచేశారు. 2015 నుంచి ప్రతియేటా నవంబర్ 27 ను రాజ్యాంగ దినోత్సవంగా అచరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈడి కె మురళీధరన్, ఇతర అధికారులు రవికుమార్, పి రమేష్‌బాబు, సతీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 11సార్లు కాంగ్రెస్‌కు అవకాశమిస్తే చేసిందేమీలేదు

### రేవంత్‌కు రెండుచోట్లా ఓటమే.. నర్సాపూర్ రోడ్ షోలో మంత్రి కెటిఆర్

**నర్సాపూర్, నవంబరు 26, ప్రభాతవార్త:** గతంలో కాంగ్రెస్ పార్టీకి 11 సార్లు అవకాశం ఇస్తే ఏమి చేయలేరని మళ్లీ ప్రజల్లోకి వచ్చి ఒక్కసారి అవకాశం ఇవ్వండని ప్రజలను మరోసారి మోసం చేసెందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు చూస్తున్నారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ ,ఐటి శాఖ మంత్రి కెటిఆర్ అన్నారు. ఆదివారం ఎన్నికల ప్రచారంలో బాగంగా నర్సాపూర్ లో నిర్వహించిన రోడ్ షో లో బాగంగా అంబెద్కర్ చౌరస్తాలో ప్రజలనుద్దేశించి మంత్రి కెటిఆర్ మాట్లాడుతూ 2014 కంటె ముందు కరెంటు కోసం ఎన్నో కష్టాలు పడ్డామని 2014 తర్వాత బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కరెంటు కష్టాలు తోలిగిపోయాయని అని కాంగ్రెస్ నాయకులకు తెలియదాని ప్రశ్నించారు.కాంగ్రెస్, బిజెపి పార్టీలు ప్రజల నుంచి ఓట్లు రాబట్టుకోవడం కోసం రకరకాల డ్రామాలు ఆడుతున్నారని అన్నారు.కేంద్రంలో బిజెపి అధికారంలోకి వస్తె ప్రతి ఒక్కరి ఖాతాలో 15 లక్షలు వేస్తామన్నా ప్రదాన మంత్రి మోడి మాటలు ఎక్కడ అని ఎద్దేవా చేశారు. రైతుబందు దుబార అన్న రేవంత్ రెడ్డి మాటల్లో ఎటువంటి అర్థం లేదన్నారు.

### రాజాసింగ్, బండి సంజయ్, అరవింద్‌ను ఓడిస్తున్నాం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబరు 26:** రైతుబంధు పథకం కెసిఆర్ పేటెంట్ అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మంత్రి కెటిఆర్ చెప్పారు. రైతుబంధు కొత్త స్కీం కాదని, కొనసాగుతున్న పథకమన్నారు. ఇప్పటికే కొనసాగుతున్న పథకాలకు ఎన్నికల కోడ్ వర్తించదన్నారు. రైతుల ఖాతాలో రైతుబంధు పైసలు వేస్తే రేవంత్ రెడ్డి ఎందుకు ఆగమవుతున్నాడని ప్రశ్నించారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. బిజెపికి రాష్ట్రంలో ఒక్క సీటు కూడా రాదని స్పష్టం చేశారు. ఈసారి గోషామహల్‌లో ఆ పార్టీ అభ్యర్థిని ఓడిస్తామని చెప్పారు. ధర్మపురి అరవింద్, బండి సంజయ్, రాజాసింగ్‌ను గెలిపించేందుకు కాంగ్రెస్ డమ్మీలను పెట్టిందని, బిజెపిని నిలువరించే శక్తి కేవలం బిఆర్ఎస్‌కు మాత్రమే ఉందని, రాజాసింగ్, బండి సంజయ్, ధర్మపురి అరవింద్‌ను ఓడిస్తామని తెలిపారు.

## స్వలాభం కోసం జిల్లాల విభజన

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి
### సిఎం కెసిఆర్‌కు 4వ లేఖ

**హైదరాబాద్, నవంబరు 26, ప్రభాతవార్త:** విభజించి పాలించే బ్రిటీషర్ల పాలన విధానాన్ని మీరు చాలా చక్కగా ఆకళింపు చేసుకుని పాటిస్తున్నారని, ప్రజల అవసరాలకు అనుగుణంగా కాకుండా, మీ ఆలోచనలు, మీ నాయకుల స్వలాభం కోసం జిల్లాల విభజన జరిగిందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు.
ఆదివారం సిఎం కెసిఆర్‌కు 4వ బహిరంగ లేఖను కిషన్‌రెడ్డి రాసారు. రాష్ట్రంలో జిల్లాల విభజన జరుగుతుంటే ఒక ప్రజాప్రతినిధి పక్క జిల్లాలోని మండలాన్ని తన నియోజకవర్గంలో కలిపేసుకున్నారడన్నారు. కారణం అన్వేషిస్తే భవిష్యత్తులో నియోజకవర్గాల పునర్విభజన జరిగినా సదరు మండలంలో స్థిరపడిన తన బావమరిదిని ఎమ్మెల్యేగా నిలబెట్టేందుకు ఎటువంటి ఆటంకాలు లేకుండా ఉండేందుకేనట అన్నారు. చాలా మంది ప్రజాప్రతినిధులు భూములను బినామీ పేర్లతో కొని జిల్లాలను ఏర్పాటు చేయించుకున్నారన్నారు. ఇప్పుడు చాలా జిల్లాల కార్యాలయాలు ఆయా భూములకు దగ్గర్లోనే వెలిశాయన్నారు. అసలు చిన్న జిల్లాలను ఏర్పాటు చేయమని మిమ్మల్ని ఎవరు అడిగారు అంటూ ప్రశ్నించారు. ఇదే ఇప్పుడు తెలంగాణ ప్రజలను తెలుసుకున్న మిలియన్ డాలర్ల ప్రశ్న అన్నారు. మీరు ఎన్నికల్లో గెలిచేందుకు అనుకూలంగా జిల్లా సరిహద్దులు సృష్టించారన్నారు. కొత్త మండలాలు రెవెన్యూ డివిజన్ల ఏర్పాటు చేశారని, ఇదంతా మీ స్వలాభం కోసం తప్ప ప్రజల కోసం కాదన్నారు. ఇష్టారాజ్యంగా జిల్లాలు విభజించినట్లుగా జోనల్‌ను విభజించారు.

## ఇంటి నుండి ఓటేసిన వారు 1,145 మంది

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జిల్లాలో 80 ఏళ్లపై వయోవృద్దులు,దివ్యాంగులకు ఇంటి నుంచే ఓటు హక్కు 40 శాతం వైకల్యం ఉన్నవారికి ఇంటి నుంచే ఓటు హక్కు సౌకర్యం మొదటిసారిగా ఎన్నికల కమిషన్ కల్పించగా జిల్లాలో 1145 మంది వినియోగించుకున్నారని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి అశోక్‌కుమార్ తెలిపారు. ఆదివారం ఆయన అసోసియేషన్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు.
జిల్లాలో కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష పకడ్బంధీగా ఏర్పాటు చేసిన ఈ ఇంటి నుండి ఓటింగ్ కార్యక్రమంలో జగిత్యాల నియోజక వర్గంలో 468 మంది,ధర్మపురి నియోజక వర్గంలో 303 మంది,కోరుట్ల నియోజ కవర్గంలో 303 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని, వినియోగిం చుకున్న వృద్దులను దివ్యాంగులను అసోసియే షన్ తరపున అభినందించారు.ఈ నెల 30న సైతం వయోవృద్దులు, దివ్యాంగులు, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు వినియోగించు కోవా లని ఆయన కోరారు.జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యాక్షులు బొల్లం విజయ్, ఎండి యాకూబ్, పి.హన్మంత్ రావు, సత్యనారాయణ,మహిళా కార్యదర్శి బొబ్బాటి కరుణ,సయ్యద్ యూసుఫ్, బి.రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

### కర్నాటక ప్రభుత్వంపై
### బిజెపి, బిఆర్ఎస్ అసత్యప్రచారం
### మీడియాతో మాట్లాడిన సిఎం సిద్దరామయ్య

**హైదరాబాద్, నవంబరు 26, ప్రభాతవార్త:** కర్ణాటక ప్రభుత్వంపై బిఆర్ఎస్, బిజెపి నేతలు అబద్దపు ప్రచారం చేస్తున్నారని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య ఆరోపించారు. భారత ప్రధానమంత్రి మోదీ కర్నాటక దివాళాతీసిందని నిందిస్తే తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ గ్యారెంటీల అమలుపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. హోటల్ తాజ్‌కృష్ణలో ఆదివారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ కర్నాటక రైతులు వారి సమస్యలు అక్కడ ఉంటే హైదరాబాద్ వరకు వచ్చి నిరసన చేస్తారా తెలంగాణలో నిరసన చేసిన వారు కర్నాటక రైతులు కాదని వారు బిఆర్ఎస్ సృష్టించిన నకిలీ రైతులు అని కర్నాటకపేరుతో చేసి నిరసనలు తిరస్కరించారు. ముఖ్యమంత్రి కెసిఆర్‌ను కర్నాటకకు రమ్మని ఆహ్వానించాము కెసిఆర్ అక్కడకు వచ్చి కర్నాటక పాలన చూడాలని ఓపెన్‌చాలెంజ్ చేశాను కాని వారు రావడంలేదు.బిజెపి బిఆర్ఎస్ నాయకులు కర్నాటకకు వచ్చి అభివృద్ధి చూడాలని కోరుతున్నాను. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి తీరుతుంది, తెలంగాణలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు తప్పకుండా చేస్తాం. కర్నాటకలో మేం ఇచ్చిన ఐదు గ్యారెంటీలు అమలు చేయడంలేదని అబద్దపు ప్రచారం చేస్తున్నారు. మేంఇప్పటికే నాలుగు గ్యారెంటీలు అమలు చేస్తున్నామన్నారు.

### బిహెచ్‌ఇఎల్ కోసం జగదీశ్వర్‌గౌడ్ కుటుంబం
## 200 ఎకరాలు త్యాగం చేసింది
### పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్ (సైబరాబాద్ ప్రతినిధి), నవంబరు 26, ప్రభాతవార్త:** దేశంలోని నవరత్నాల్లో ఒకటైన బిహెచ్ఈఎల్ సంస్థ ఏర్పాటుతో శేరిలింగంపల్లి ప్రాంత రూపురేఖలు మారిపోయానని, నాటి ప్రధానమంత్రి జవహార్‌లాల్ నెహ్రు ప్రతిపాదన మేరకు జగదీశ్వర్‌గౌడ్ కుటుంబం స్వచ్ఛందంగా ముందుకు వచ్చి 200 ఎకరాల వ్యవసాయ భూమిని అప్పగించిందని, ఇన్నాళ్లకు ఆ కుటుంబ వారసునిగా వచ్చిన జగదీశ్వర్‌గౌడ్‌ను శేరిలింగంపల్లి ప్రజలు ఎమ్మెల్యేగా గెలిపించి రిటర్న్ గిఫ్ట్ ఇవ్వాలని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం సాయంత్రం శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని కొండాపూర్ ఆర్‌టిఎ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభను ఉద్దేశించి ప్రసంగించారు. శేరిలింగంపల్లిలో గత ప్రభుత్వాలు చేసిన అభివ ృద్ధి తప్ప బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన గత దశాబ్ద కాలంలో చెప్పుకోవడానికి ఒక్కపని కూడా లేదన్నారు. అభివృద్ధి అటుంచి తిన్నింటి వాసాలు లెక్కపెట్టిన చందంగా ఇక్కడ ఉన్న ప్రభుత్వ భూములను తెగనమ్మారు. మరోమారు బిఆర్ఎస్‌కు అవకాశం ఇస్తే హైటెక్‌సిటీని సైతం పూర్తిగా అమ్మేస్తారని అన్నారు. నిజాయితీతో కూడిన సుపరిపాలన రావాలంటే ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలని సూచించారు. యువకుడు, నిజాయితీకి మారుపేరుగా ఉన్న జగదీశ్వర్‌గౌడ్‌కు మద్దతు పలికి ఎమ్మెల్యేగా గెలిపించడం ద్వారా రాజకీయాల్లో మంచిని బతికించినట్టు అవుతుందని పేర్కొన్నారు.


శేరిలింగంపల్లి బహిరంగ సభలో ప్రసంగిస్తున్న పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

### వచ్చేది ఇందిరమ్మ రాజ్యమే

**మహబూబ్‌నగర్ బ్యూరో, ప్రభాతవార్త :** డిసెంబర్ 9న తెలంగాణ ప్రకటించిన రోజునే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాబోతుందని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. నారాయణపేట, దేవరకద్ర, మహబూబ్‌నగర్ నియోజకవర్గ కేంద్రాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు పర్ణికారెడ్డి, జి. మధుసూదన్‌రెడ్డి, ఎన్నం శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కాంగ్రెస్ విజయభేరి సభల్లో ఆయన ప్రసంగించారు. ముదిరాజ్‌లను కెసిఆర్ ప్రభుత్వం పట్టించుకోలేదని, 119 స్థానాల్లో ఒక్కరికి కూడా టికెట్ ఇవ్వలేదని, కాంగ్రెస్ పార్టీలో మాత్రం ముగ్గురు ముదిరాజ్ అభ్యర్థులకు టికెట్ కేటాయించామన్నారు. పాలమూరు ప్రజలు నాటిన మొక్క రేవంత్‌రెడ్డి ఇవాళ టిపిసిసి అధ్యక్షుడి స్థాయికి ఎదిగాడని, ఎమ్మెల్యే అభ్యర్థులకు బిఫామ్ ఇచ్చే స్థాయిలో ఉండేలా సోనియాగాంధి ఆశీర్వదించారని, ఈ రోజు ఇంత ఎదిగిన ఈ మొక్కను నరకడానికి ఢిల్లీ నుంచి మోడీ, రాష్ట్రంలో నుంచి కెసిఆర్, కెటిఆర్, హరీష్‌రావు లాంటి నేతలు వస్తున్నారన్నారు.

## సిఎంనయ్యా

≫ పార్టీకో అభ్యర్థి ఎన్నికల్లో నిలబడుతారు ఓట్లర్లు తప్పక అభ్యర్థి మంచి చెడులు, పార్టీ మంచి చెడులు చూసే ఓటు వేయాలన్నారు. ఎన్నికల ముందు తిమ్మిని బమ్మి చెయడం లేని పోని అబద్దాలు అడి ప్రజలను తప్పుతొవ్వ పట్టించడం జరుగుతుందన్నారు. ప్రజాసౌమ్యంలో ప్రజల దగ్గర ఉన్న ఒకేఒక ఆయుదం వజ్రాయుదం లాంటి ఓటు హక్కు ఉందన్నారు. మీ ఓటు హక్కుతో మీకు మంచి చేసేవారిని ఎన్నికోవాలన్నారు. ఓటు వేసే వారు మోసం చేసే వారికి ఓటు వేస్తే 5 యేండ్ల పాటు శిక్ష అనుభవిచడం జరుతుందన్నారు. మీ ముందు పుట్టిందే బిఆర్ఎస్ పార్టీ అన్నారు. పార్టీ పుట్టుక మందు మన హక్కుల కోసం ఆత్మ గౌరవం కోసం తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ పుట్టిందన్నారు. తెలంగాణను ఆగం చేసిందే కాంగ్రెస్ పార్టీ అన్నారు. 2001లో తెలంగాణ పార్టీ ఏర్పాటు నుండి అనేక ఉద్యమాలు చేయడం జరిగిందన్నారు. చివరిగా తెలంగాణ వచ్చుడా లేక కెసిఆర్ సచ్చుడు అని అమరణ నిరహార దీక్ష చేపడితే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు.

### ధరణి తీసేస్తే రైతుల భూములు గోల్‌మాల్
### జగిత్యాల ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కెసిఆర్

తెలంగాణలో రైతు రాజ్యం నడుస్తుందని భూమోసాల నుండి విముక్తి కోసమే ధరణి ఏర్పాటు చేశామని రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ సమీపంలో గల గీతా విద్యాలయం గ్రౌండ్‌లో ఆదివారం శాసనసభ ఎన్నికల్లో భాగంగా ప్రజా ఆశీర్వాద సభ నిర్వహించగా ముఖ్య అతిథిగా సిఎం కెసిఆర్ పాల్గొని మాట్లాడారు.జగిత్యాల ఉద్యమాల గడ్డ అని ఇక్కడ చైతన్యవంతులు ఎక్కువగా ఉన్నారని అన్నారు.భారతదేశ రాజకీయాలలో పరిపక్వత లేదని ఎన్నికల్లో అబద్దాలు,మోసాలు చేయడం సరికాదని దేశంలో మార్పు రావాలని పేర్కొన్నారు.ఎన్నికలు వచ్చినప్పుడు ఆగం ఆగం కావద్దని ఓట్లు ఎవరికి వెయ్యాలో అభ్యర్థులను పార్టీని చూసి ఓటు వేయాలని అన్నారు.



మణికొండలో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభలో ప్రసంగిస్తున్న మంత్రి హరీశ్‌రావు

# కాంగ్రెస్‌కు ఓట్లేస్తే 40 యేళ్లు వెనక్కి వెళ్తాం

- కెసిఆర్ సర్కారును ఆశీర్వదించండి : మంత్రి హరీశ్‌రావు
- కర్ణాటకలో కరెంటు లేక కష్టాలుపడుతున్న ప్రజలు

**హైదరాబాద్ (నార్సింగి), నవంబరు 26, ప్రభాతవార్త:** ప్రజలందరూ మరో ఆలోచన లేకుండా కారు గుర్తుపై ఓట్లేయండి.. కేసీఆర్ సర్కారును ఆశీర్వదించండి అని మంత్రి హరీశ్‌రావు పిలుపునిచ్చారు. ఆదివారం రాజేంద్రనగర్ అభ్యర్థి ప్రకాశ్‌గౌడ్‌కు మద్దతుగా మణికొండలో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాదసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కర్ణాటకలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ అక్కడి ప్రజలకు కరెంటు సరఫరా చేయడం లేదన్నారు. వంద రోజుల్లో రెండున్నర లక్షల ఉద్యోగాలిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి ఆరు నెలలు దాటుతున్నా ఇంకా ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదన్నారు. విద్యార్థుల స్కాలర్‌షిప్‌లను 80.శాతం తగ్గించి వేసిందని, ఉన్న రైతు బంధును బంద్ చేసిందని, నిరుద్యోగ భృతి ఇవ్వడం లేదన్నారు.

కాంగ్రెస్‌కు అవకాశం ఇస్తే 40 యేళ్లు వెనక్కి వెళ్తామని, జాగరూకులై ప్రజలు ఓట్లు వేయాలన్నారు. కాంగ్రెస్ నిర్ణయాల వలన కర్ణాటకలో రియల్ ఎస్టేట్ వ్యాపారం పడిపోయిందని, అలాంటి దుస్థితి మనకు అవసరమా అని ప్రజలను ప్రశ్నించారు. ఆసరా పింఛన్లు, కళ్యాణలక్ష్మీ, రైతు బంధు, రైతు బీమా, ఆరోగ్యశ్రీ వంటి పథకాలకు బడ్జెట్‌ను పెంచుకుంటూ పోయి ప్రజలకు మేలు చేసేందుకు సిఎం కేసీఆర్ అనేక నిర్ణయాలు తీసుకున్నారన్నారు. ఢిల్లీ కాలుష్యం ఇప్పుడు తెలంగాణలో వచ్చి పడిందని, మూడు రోజులు దాన్ని భరించాల్సి ందేనని తెలిపారు. ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ శంషాబాద్‌లో, రామకృష్ణారెడ్డి మణికొండలో వెయ్యి పడకల ఆసుపత్రులు కావాలని అడిగారని, మూడోసారి అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో కొత్త ఆసుపత్రులను మంజూరు చేయిస్తానని హరీశ్‌రావు హామీ ఇచ్చారు.

203 మైనార్టీ గురు కులాలు నిర్మించిన లక్ష మంది విద్యార్థులకు ఉచితంగా నాణ్యమైన చదువులు చెప్పిస్తున్నా మన్నారు. ప్రజలంతా ఆలోచించి కారుపై ఓట్లు వేసి మూడోసారి ఆశీర్వదించాలన్నారు. రాజేంద్ర నగర్‌లో ప్రకాష్‌గౌడ్‌కు భారీ మెజారిటీని ఇవ్వాలని సూచించారు. చంద్రబాబు సైతం కేసీఆర్ చేసిన అభివృద్ధిని మెచ్చుకున్నారని, సమైక్య పాలనలో ఏపీలో ఎకరం అమ్మితే తెలంగాణలో 10 ఎకరాల భూమి వచ్చేదని, ఇప్పుడు ఇక్కడ ఎకరం అమ్మితే ఆంధ్రాలో 100 ఎకరాలు కొనవచ్చన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారని తెలిపారు. సమావేశంలో ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌తోపాటు సీనియర్ బిఆర్ఎస్ నేతలు మల్లేష్ ముదిరాజ్, చంద్రశేఖర్‌రెడ్డి, నర్సింహ, రామకృష్ణారెడ్డి, ప్రవీణ్ యాదవ్, బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ మేయర్ మహేందర్‌గౌడ్, డిప్యూటీ మేయర్ రాజేందర్‌రెడ్డి, రాందాస్, పార్టీ అధ్యక్షులు సురేష్ గౌడ్, నాయకులు ప్రేమ్‌గౌడ్, నాగరాజు, పాపయ్య యాదవ్, గోపాల్, నార్సింగి చైర్ పర్సన్ రేఖ యాదగిరి, వైస్ ఛైర్మన్ వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# సబ్సిడీలు ఎత్తేసి రైతుల నడ్డి విరిచిన బిఆర్ఎస్

## ఇబిసి జాతీయ అధ్యక్షుడు వల్లపురెడ్డి

**హైదరాబాద్, నవంబరు 26, ప్రభాతవార్త:** అన్ని రకాల సబ్సిడీలు ఎత్తివేసి రైతుల నడ్డి విరిచిన బీఆర్ఎస్‌కు ఈ ఎన్నికలలో ఓటమి తప్పదని ఈబీసీ జాతీయ అధ్యక్షుడు వల్లపురెడ్డి రవీందర్ రెడ్డి అన్నారు. సీఎం కేసీఆర్ రైతులకు రైతు బంధు పేరుతో వందల ఎకరాలున్న భూస్వాములకు వేల కోట్లు అప్పనంగా పంచారని ఆరోపించారు. తెలంగాణవ్యాప్తంగా నిర్వహిస్తున్న జన చైతన్య యాత్రలో భాగంగా ఆదివారం ఆయన రాష్ట్ర మైనార్టీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు యూసుఫ్ బాబుతో కలసి నిర్వహించిన మీడియా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ సీఎం కేసీఆర్ ఆయన తనయుడు కేటీఆర్, మంత్రి హరీష్ రావు, కూతురు కవిత పూర్తిగా నైరాశ్యంలోకి వెళ్లినట్లు కనిపిస్తున్నదని పేర్కొన్నారు. అధికారంలో ఉన్న తొమ్మిదిన్నరేళ్లలో అన్ని వర్గాల సమస్యలను పట్టించుకోకుండా నియంతలా వ్యవహరించిన కేసీఆర్, ఆయన కుటుంబ సభ్యులు ఓటమి భయంతో అనేక వాగ్దానాలు చేస్తున్నారని దుయ్యబట్టారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రజలు కేసీఆర్ మోసాన్ని పసిగట్టి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలని విజ్ఞప్తి చేశారు.

మైనార్టీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు యూసుఫ్ బాబు మాట్లాడుతూ 2014, 2018లో ముస్లింల ఓట్లు గుండుగుత్తగా వేయించుకుని వారిని నిండా మోసం చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్ ఇస్తామని చెప్పి రాజకీయంగా ఎలాంటి అవకాశాలు కల్పించలేదనీ, రాష్ట్రంలోని ముస్లింలంతా మూకుమ్మడిగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలన్నారు. రాష్ట్రంలో త్వరలో సెక్యులర్ ప్రభుత్వం ఏర్పడు తుందనీ, అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని ఈ సందర్భంగా యూసుఫ్ బాబు పేర్కొన్నారు.

# డిసెంబరులో బ్యాంకు ఉద్యోగుల సమ్మె

- 6 రోజుల సమ్మె, మరో 14 రోజులు సెలవు

**హైదరాబాద్, నవంబరు 26, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు రంగ బ్యాంకులు సమ్మె తలపెట్టాయి. ఇందులో భాగంగా డిసెంబరు నెలలో 6 రోజుల పాటు సమ్మె చేస్తున్నట్లు ప్రకటించాయి. డిసెంబరు 4వ తేదీన దేశ వ్యాప్తంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, పంజాబ్ అండ్ సింధ్ బ్యాంక్ ఉద్యోగులు సమ్మె చేయనున్నారు. అలాగే ఇదే నెల 5వ తేదీన దేశ వ్యాప్తంగా బ్యాంక్ ఆఫ్ బరోడా, బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉద్యోగులు, డిసెంబరు 6వ తేదీన కెనరా బ్యాంక్, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉద్యోగులు, డిసెంబరు 7వ తేదీన యూనియన్ బ్యాంక్, యూకో బ్యాంక్ ఉద్యోగులు, డిసెంబరు 8వ తేదీన బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉద్యోగులు, డిసెంబరు 9వ తేదీన దేశంలోని అన్ని ప్రైవేటు రంగ బ్యాంకులకు చెందిన ఉద్యోగులు, ఆల్ ఇండియా స్థాయిలో బ్యాంక్‌ల్లో సమ్మె చేయనున్నారు.

బ్యాంకుల్లో అవసరాలకు అనుగుణంగా తగినంత మందిని ఉద్యోగులను నియమించాలని, అలాగే రెగ్యులర్ ఉద్యోగులకు బదులుగా అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను నియమించడాన్ని వ్యతిరేకిస్తూ ఈ సమ్మె నిర్ణయాన్ని తలపెట్టాయి. ఈ మేరకు దీనికి సంబంధించి ఆల్ ఇండియా బ్యాంకర్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఎఐబిఇఎ) నాయకులు ఒక ప్రకటన చేశారు.

2019 నుండి 2023 మధ్య కాలంలో బ్యాకింగ్ రిక్రూట్ మెంట్ చాలా తగ్గిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే బ్యాంకింగ్ అవసరాలకు అనుగుణంగా, ఖాతాదారులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ఉద్యోగుల నియమాకం చేపట్టాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా శాశ్వత ఉద్యోగాలు భర్తీ చేయకుండా, అవుట్ సోర్సింగ్ విధానంలో తాత్కాలికంగా నియామకాలను చేపట్టడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. మరోపక్క డిసెంబరు నెలలో దాదాపు 14 రోజుల పాటు బ్యాంకులకు సెలవు ఉంది. పైగా ఈ 6 రోజుల సమ్మె నడవనుంది.

మొత్తంగా దాదాపుగా 20 రోజుల పాటు బ్యాంకులు పనిచేయవు. అయితే ఈ 14 రోజుల సెలువల్లో కొన్ని తెలుగు రాష్ట్రాలకు వర్తించవు. ఇందులో డిసెంబరు 1, 5, 18, 19, 26, 30 తేదీల్లో బ్యాంకులకు ఇచ్చిన సెలవులు తెలుగు రాష్ట్రాలకు వర్తించవు.

ఇంటర్నెట్ బ్యాకింగ్, మొబైల్ బ్యాకింగ్ సేవలు మాత్రం నడుస్తూనే ఉండనున్నాయి. అలాగే యూపీఐ సర్వీసులు, ఏటీఎం సేవలు కూడా అందుబాటులో ఉంటాయి.

# లిక్కర్ స్కామ్‌లో కవిత జైలుకెళ్లడం ఖాయం

- మాజీ ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి
- బిఆర్ఎస్‌తో అవగాహన ఉంటే ఈటల కెసిఆర్‌పై ఎందుకు పోటీ చేస్తారు?



నార్సింగిలోని మైహోం అవతార్‌లో జరిగిన ప్రచార సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

**హైదరాబాద్ (నార్సింగి), నవంబరు 26, ప్రభాతవార్త:** లిక్కర్ స్కామ్‌లో కవిత జైలుకెళ్లడం ఖాయమని మాజీ ఎంపి, బిజెపి నేత కొండా విశ్వేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఆది వారం నార్సింగిలోని అవ తార్‌లో రాజేంద్ర నగర్ బిజెపి అభ్యర్థి తోకల శ్రీని వాస్‌రెడ్డిని గెలిపించాలని భారీ ప్రచారం నిర్వ హించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కొండా మాట్లా డుతూ సుప్రీం కోర్టులో స్టే ఉన్నందున ఇడి విచారణ పెండింగ్‌లో పడిందని, న్యాయపరమైన ప్రక్రియ పూర్తయిన వెంటనే మళ్లీ విచారణ సంస్థలు చర్యలు తీసుకుంటాయన్నారు. ప్రాంతీయ పార్టీలతో సుపరిపాలన–సమగ్ర అభివృద్ధి సాధ్యపడ ద న్నారు. టాక్స్ పేయర్ల సొమ్మును ఉచితాల పేరుతో ఇష్టారాజ్యంగా ఖర్చు పెడుతున్నారని ఆరోపించారు. కుల, మత, వర్గాల వారీగా సమాజంను చీలుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా, వైద్య రంగాలలో సమూల మార్పు దిశగా ప్రధాన మోడీ సర్కారు చర్యలు తీసుకుంటుందన్నారు. కమ్యూనిటీ స్కూళ్ల ఏర్పాటుతో తల్లిదండ్రులపై భారం తగ్గుతుందన్నారు. యువతరానికి బీజేపీలో పెద్దపీట వేస్తున్నారని, యువ కుడు, విద్యావంతుడైన తోకల శ్రీనివాస్‌రెడ్డికి అండగా నిలిచి కమలం గుర్తుపై ఓట్లేయాలని కోరారు. ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ చేతగాని తనం వల్లనే రాజేంద్రనగర్ అభివృద్ధి చెందలేదని కొండా విశ్వేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు.

# ఎన్నికల నిర్వహణపై అధికారుల భేటీలు

## బందోబస్తు ఏర్పాట్లలో పోలీసులు బిజీ



ఎన్నికల పరిశీలకులతో భేటీ అయిన సిటీ కొత్వాల్ సందీప్ శాండిల్య

**హైదరాబాద్, నవంబరు 26, ప్రభాతవార్త :** అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా మూడు రోజుల గడువు మాత్రమే వుండడంతో హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ల(ట్రై కమిషనరేట్లు) పరిధుల్లో పోలీసు ఉన్నతాధికారులు బందోబస్తు ఏర్పాట్లలో బిజీగా వుంటూనే ఎన్నికల నిర్వహణపై ఎన్నికల పరిశీలకులతో వరుసగా భేటీ అవుతునా న్నరు. తెలంగాణ మొత్తం మీద నాలుగు కోట్లకు పైగా జనాభా వుండగా ట్రై కమిషనరేట్లలోనే రెండు కోట్ల మంది ప్రజలు నివసిస్తుండడం విశేషం. హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలు ఈ మూడు కమిషనరేట్ల కిందకు వస్తున్నాయి. ఒకప్పుడు ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలో 29 సెగ్మెంట్లు వుండగా జిల్లాల పునర్విభజన త రువాత వికారాబాద్ ప్రత్యేక జిల్లాగా ఏర్పాటవడంతో రెండు సెగ్మెంట్లు ఆ జిల్లా పరిధిలో వెళ్లాయి. ఇక జంట నగరాలు, శివార్ల వరకు వస్తే మొత్తం 27 అసెంబ్లీ ని యోజికవర్గాలు వుండగా ఇందులో 15 హైదరాబాద్ పరిధిలో 12 ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో వున్నాయి.

అయితే ట్రై కమిషనరేట్ల పరిధులు ఉమ్మడి రంగారెడ్డి జిల్లాతో పాటు విభజిత రంగారెడ్డి జిల్లాలైన రంగారెడ్డి, మేడ్చల్‌తో పాటు యాదాద్రి భువనగిరి, సంగారెడ్డి జిల్లాలలోనూ విస్తరించి వున్నాయి. ఈ మూడు జిల్లాలలో అసెంబ్లీ సెగ్మెంట్ల భద్రతపై ఆయా ప్రాంతాల డిసిపిలు సమీక్షలు నిర్వహిస్తుండగా మిగతా చోట్ల ఏర్పాట్లను కమిషనర్లు స్వయంగా చూడసాగారు. హైదరాబాద్ వరకు వస్తే ఇక్కడి కొత్వాల్ సందీప్ శాండిల్యా భద్రతను పర్యవే క్షిస్తున్నారు. జంట నగరాలు శివార్ల వరకు గల ట్రై కమిషనరేట్ల పరిధిలోని 27 అసెంబ్లీ సెగ్మెంట్ల భద్రతే ఇప్పుడు ముఖ్య ంగా మారింది. ఇందులో 1500 వరకు పోలింగ్ కేంద్రాలు సున్నిత, అతి సున్నితమైనవిగా వున్నాయి. వీటిలో పాతబస్తీలోని చార్మినార్, యాకూత్‌పురా, బహదూర్‌పు రా, చాంద్రాయణగుట్ట, మలక్‌పేట్, కార్వాన్, నాంపల్లి, గోషామహల్‌లలో ఎక్కువగా వుండడం గమనార్హం. దీంతో పాటు ఇతర ప్రాంతాలలోనూ సున్నిత, అతిసున్నిత ప్రాంతాలు వున్నాయని పోలీసులు చెబుతున్నారు.

ఈ ప్రాంతాలలో బందోబస్తు గురించి ఇప్పటికే ఏర్పాట్లు చేయగా ఎన్నికల పరిశీలకులు సైతం ఈ ప్రాంతాలను తని ఖీ చేసి, భద్రత గురించి సూచనలు చేశారు. సున్నిత, అతి సున్నిత ప్రాంతాలలో స్థానిక బలగాలకు తోడుగా కేంద్ర బలగాలను రంగంలో దించనున్నారు. ఈ బలగాలు మంగళవారం నాటికల్లా తమకు కేటాయించిన చోట్ల విధుల్లో చేరనున్నారు. మరోవైపు గత ఎన్నికల్లో గొడవలు జరిగిన ప్రాంతాలపై పోలీసులు ముందుగానే దృష్టి సారించారు. ఈసారి ఇక్కడ ఎలాంటి గొడవలు తలెత్తకుండా వుండేందుకు భద్రత పెంచారు.

# విద్యార్థులు, అధ్యాపకుల వివరాలను అప్‌డేట్ చేయాలి

- డిసెంబర్ 15 వరకు పంపించాలి
- డిఇఒలకు పాఠశాల విద్య డైరెక్టర్ ఆదేశం

**హైదరాబాద్, నవంబరు 26, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లోని విద్యార్థులు మరియు ఉపాధ్యాయుల వివరాలను యూడైస్‌లో అప్‌డేట్ చేసి ఇవ్వాలని జిల్లా విద్యాశాఖ అధికారులను పాఠశాల విద్య డైరక్టర్ ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో ఉన్న మొత్తం స్కూల్స్, పాఠశాలల్లోని విద్యార్థులు, టీచర్లు, బోధనేతర సిబ్బంది యొక్క వివరాలను డిసెంబర్ 15 లోపుగా యూడైస్‌లో వివరాలను అప్‌డేట్ చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలో ఉన్న అన్ని యాజమాన్యాలకు చెందిన పాఠశాలలతోపాటు పాఠశాల విద్య శాఖ అధ్వర్యంలో కొనసాగుతున్న 1వ తరగతి నుంచి 12వ తరగతి వరకు ఉన్న విద్యార్థుల వివరాలను అప్‌డేట్ చేయాలని ఉత్తర్వులో ఆదేశించారు. రాష్ట్రంలో ఉన్న మొత్తం స్కూల్స్ వివరాలను అప్‌డేట్ చేయాల్సి ఉంటుంది.

డీఈవోలు ఎంఈవోలకు చెప్పి ప్రతి పాఠశాల వివరాలను.. అందులోని విద్యార్థులు, టీచర్లు, బోధనేతర సిబ్బందికి సంబంధించిన 2023–24 సంవత్సరపు వివరాలను యూడైస్‌లో అప్‌డేట్ చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డిసెంబర్ 15లోపు వివరాలను ఇవ్వాలని ఆదేశించారు.

సమయంలోపుగా వివరాలను ఇవ్వకపోతే నిబంధనల ప్రకారం చర్యలు తప్పవు. గత ఏడాది రాష్ట్రంలో 40,118 స్కూల్స్ ఉండగా.. వాటిలో 61 లక్షల మంది విద్యార్థులు చేరారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ స్కూల్స్‌లో కలిపి వివరాలను అందించారు.

# పోస్టల్‌బ్యాలట్ ఇవ్వడంలో విఫలం

## టిపిసిసి ఉపాధ్యక్షుడు నిరంజన్

**హైదరాబాద్, నవంబరు 26, ప్రభాతవార్త:** ఎన్నికల విధులు నిర్వహించే ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్‌లు ఇవ్వడంలో విఫలం అవుతున్నారు అని టిపిసిసి ఉపాధ్యక్షుడు నిరంజన్ ఆరోపచారు. ఆదివారం గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ తెలంగాణలో రాజకీయ పార్టీలు వారి ఎన్నికల గుర్తును ఓటర్ స్లిప్ పంపిణీ ముసుగులో ప్రచారం చేసుకుంటున్నారని ఎన్నికల అధికారికి లేఖ రాశామని చెప్పారు. ఉద్యోగులు ప్రభుత్వంకు వ్యతిరేకంగా వున్నారని పోస్టల్ బ్యాలెట్ పంపిణీ చేయకుండా కుట్ర చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రతిపౌరుడికి ఓటు హక్కు వినియోగించుకునే హక్కు ఉంది. పోస్టల్ బ్యాలెట్ ఇవ్వడం లేదని రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు. ఎన్నికలు ఏలాంటి అనుమానం లే కుండా పారదర్శకంగా నిర్వహించేందుకు ఎన్నికల సంఘం పూనుకో వాలని ఆయన కోరారు.

# మోడీతోనే బిసిల జోడి: బిసి రాజ్యాధికార సమితి అధ్యక్షుడు

**హైదరాబాద్, నవంబరు 26, ప్రభాతవార్త:** బిజెపికి బిసిలంతా మద్దతుగా నిలవాలని బిసి రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేష్ ప్రజలకు పిలుపునిచ్చారు. బిసిల చిరకాల ఆకాంక్ష అయిన బిసి సిఎం కోసం దశాబ్దాలుగా ఉద్యమాలు చేస్తూనే ఉన్నామన్నారు. మోడి ఒక బిసి ప్రధానిగా ఉండటం, తెలంగాణకు బిసి ముఖ్యమంత్రి బిజెపి ప్రకటించడం చారిత్రాత్మకం అన్నారు. బిసి ముఖ్యమంత్రి సాధన కోసం బిసిలంతా బిజెపితో నిలవాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర మీడియా కన్వీనర్ లక్ష్మణ్, బండారు పద్మావతి, శ్రీలత, బలరాం, మడత కిషోర్‌లు పాల్గొన్నారు.

# నా ఇంట్లో డబ్బులు, మద్యం లభించలేదు

- కాంగ్రెస్ నాయకులపై పరువు నష్టం దావావేస్తా
- విశ్రాంత ఐఎఎస్ అధికారి ఎకె గోయల్ వెల్లడి

**హైదరాబాద్, నవంబరు 26, ప్రభాతవార్త:** తన ఇంట్లో కోట్లాది రూపాయల డబ్బులతో పాటు పెద్ద ఎత్తున మద్యం నిలువ వుందని. ఇదంతా బిఆర్ఎస్ పార్టీకి చెంది నదిగా కాంగ్రెస్ నాయకులు ఎన్నికల సంఘానికి చేసిన ఫిర్యాదులో ఎలాంటి వాస్తవాలు లేవని విశ్రాంత ఐఎఎస్ అధికారి ఎ.కె గోయల్ తెలిపారు. శుక్రవారం రాత్రి తన ఇంట్లో ఎనిమిది గంటలపాటు ఎన్నికల సంఘం తరపున స్పెషల్ స్క్వాడ్ సిబ్బంది క్షుణ్ణంగా తనిఖీ చేసినా ఎలాంటి డబ్బులు కానీ, మద్యం కానీ లభించలేదని ఆ యన తెలిపారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. తన ఇంట్లో అక్రమంగా నగదు, మద్యం నిలువ దాచి వుంచినట్లు కాంగ్రెస్ నాయకులు తప్పుడు ఆరో పణలు చేయడం సరైంది కాదని ఆయన తెలిపారు. తన ఇంట్లో తనిఖీలు జరుగుతున్న సమయంలో ఇంటి బయట జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి అజారుద్దీన్, పిసిసి ఉ పాధ్యక్షుడు మల్లు రవి, ఖైరతాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి విజయా రెడ్డి తదితరులు రభస చేయడం కూడా సరైనది కాదని ఆయన వెల్లడించారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ నాయకులపై తాను పరువు నష్టం దావా వేస్తానని గోయల్ తెలిపారు.

# రేపటి నుంచి మూడు రోజులు మద్యం దుకాణాలు బంద్: ఇసి ఆదేశాలు

**హైదరాబాద్, నవంబరు 26, ప్రభాతవార్త :** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఈనెల 28 నుంచి 30 వరకు రాష్ట్రంలో మద్యం దుకాణాలు మూతపడనున్నాయి. అలాగే, ఎన్నికల ఫలితాలు వెల్లడయ్యే రోజు కూడా మూసి వేయనున్నారు. ఈమేరకు ఆదివారం ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. ఈనెల 28 సాయంత్రం 5 గంటల నుంచి 30న సాయంత్రం 5 గంటల వరకు మద్యం షాపులు, బార్లుతో పాటు బార్ అండ్ రెస్టారెంట్లు మూసివేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ ఆదేశాలను ఉల్లంఘిస్తే నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. అదే విధంగా అక్రమ మద్యం రవాణాపై నిఘా పెట్టాలని ఎక్సైజ్ శాఖ అధికారులకు సూచించింది. ఈసీ ఆదేశాలతో హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనరేట్ల అధికారులు, సిబ్బందికి తగిన ఆదేశాలిచ్చారు. అదే విధంగా డిసెంబర్ 3న అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు నేపథ్యంలో ఉదయం 6 గంటల నుంచి లెక్కింపు పూర్తయ్యే వరకూ ట్రై కమిషనరేట్ల పరిధిలో మద్యం దుకాణాలు, బార్లను మూసివేయాలని ఆదేశాలలో పేర్కొన్నారు. స్టార్ హోటల్స్, పబ్బులు, క్లబ్బులోనూ మద్యం సరఫరా నిలిపి వేయనున్నారు.

# కొడంగల్‌లో కాంగ్రెస్, బిఆర్ఎస్ కార్యకర్తల మధ్య ఘర్షణ

## బిఆర్ఎస్ అభ్యర్థి నరేందర్‌రెడ్డి సహా ఐదుగురిపై కేసు నమోదు

**హైదరాబాద్, నవంబరు 26, ప్రభాతవార్త:** పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పోటీచేస్తున్న కొడంగల్ నియోజికవర్గంలోని సర్జేఖాన్ గ్రామంలో శనివారం రాత్రి కాంగ్రెస్, బి ఆర్ఎస్ కార్యకర్తల మధ్య ఘర్షణ చోటుచేసుకోగా దీనిపై బిఆర్ఎస్ అభ్యర్థి పట్నం నరేందర్ రెడ్డి సహా ఐదుగురిపై కోస్గి పోలీసు స్టేషన్‌లో కేసు నమోదయ్యింది. ఇరు పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు ప్రచారం ముగించుకుని తిరుగు ప్రయాణమవుతుండగా సర్జేఖాన్ గ్రామంలో ఒకరికొకరు ఎదురు పడడంతో ఒక్కసారిగా ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఈ సందర్భంగా మొదట ఇరు పార్టీల కార్యకర్తలు పోటాపోటీగా నినాదాలు చేసుకోగా, అనంతరం రాళ్లు రువ్వుకున్నారు. ఈ సందర్భంగా కొం దరికి స్వల్పంగా గాయాలు తగలగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు చెందిన వాహనాలు దెబ్బతిన్నాయి. ఇదే సమయంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకుల వాహనాలపైనా రాళ్లు పడ్డాయి. ఈ ఘటనపై కాంగ్రెస్ నాయకుల ఫిర్యాదు మేరకు కొడంగల్ బిఆర్ఎస్ అభ్యర్థి పట్నం నరేందర్ రెడ్డి సహా ఐదుగురిపై కోస్గి పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. ఈ ఘటన తరువాత సర్జేఖాన్ గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. నారాయణ్‌పేట్ జిల్లా పోలీసు ఉన్నతాధికారులు పరిస్థితిని దగ్గరుండి సమీక్షిస్తున్నారు.

# రైతు గుండెలో వర్ష కల్లోలం

- గాలులు, వర్షాలకు నేల రాలుతున్న ధాన్యం
- తడిసి నాణ్యత దెబ్బతింటున్న పత్తి.. ఆందోళనలో అన్నదాతలు

**హైదరాబాద్, నవంబరు 26, ప్రభాతవార్త:** తెలంగాణలో ప్రస్తుతం పడుతున్న అడపాదడపా వర్షాలు, ఈదురు గాలులకు చేతికందివచ్చిన వరి, పత్తి తదితర పంటలు ఆగమాగమవుతున్నాయి. అసలే పెట్టుబడులు పెరిగిన వేళ పంటలు చేతికంది వస్తున్న తరుణంలో వర్షాలు పడుతుండటం అన్నదాతలకు నష్టాలపాలు కావాల్సి వస్తోంది. వానాకాలం సీజన్ ప్రారంభం నుండి తెలంగాణలో అప్పుడప్పుడు కురిసిన కుండ పోత వర్షాలు, మరోపక్క వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో తీవ్ర ఇక్కట్లకు గురైన అన్నదాతలు ఇప్పుడు పడుతున్న వర్షాలకు వారిలో కలవరాన్ని కలిగిస్తున్నాయి.

ప్రధానంగా కోతకు వచ్చిన వరి చేలు, ఇప్పటికే కోసిన కంకులు, వర్షాలతో రంగు మారి నాణ్యత కోల్పోతున్న పత్తి తదితర వాటితో రైతాంగం ఆందోళనకు గురవుతోంది. మూడు రోజులుగా రాష్ట్రంలో అడపాదడపా పడుతున్న వర్షాలకు ప్రస్తుతం వరి కోతలు ఆగిపోయాయి. ఇప్పటికే కోత కోసి ఓదె మీద ఉన్న పనలలోని ధాన్యం తడిసి మొలకలు వస్తాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వర్షం నిలిచిన తర్వాత ఓదెలు తిప్పుకోవడం, నూర్పిడి చేసుకోవడానిక అదనంగా సొమ్ము ఖర్చు చేయాల్సిన పరిస్థితి తప్పడం లేదు. కోతకు సిద్ధంగా ఉన్న పొలాల్లో వర్షానికి తేమ శాతం ఎక్కువగా ఉండటంతో వారం రోజు లపాటు వరి కోత యంత్రం చేలల్లోకి దిగే అవకాశం లేదని అంటున్నారు. దీనికి తోడు రెండు రోజులగా జల్లులతో పాటు, గాలులు సైతం వీయడంతో వరి పంట నేలవాలింది.

నేలవాలిన పంట నుండి ధాన్యం మొలకలు వచ్చే ప్రమాదం ఉంది. గింజలు రాలిపోవడంతో దిగుబడి తగ్గుతుందని ఆందోళన చెందుతున్నారు. అంతేకాకుండా వర్షం నీటితో తడవడం వల్ల ధాన్యం రంగు మారి నాణ్యత తగ్గుతుందని వాపోతున్నారు. మరో రెండు రోజుల పాటు ఇంకా వర్షాలు పడతాయని వాతావరణ శాఖ సమాచారంతో రైతులకు కంటి మీద కునుకు కరవైంది. మరోపక్క వర్షాలో పత్తికి నష్టం వాటిల్లుతోంది. తీతకు స్థింగా ఉన్న పత్తి వర్షపు జల్లులు పడటం వల్ల నల్లగా మారుతోంది. దీనికితోడు ఇప్పటికే తీసి నిల్వ చేసుకున్న పత్తి కూడా ముసురుకు దెబ్బతింటోంది. పత్తి పంటకు తొలి నుండి వర్షాభావ పరిస్థితులు నెలకొనగా, దూది ఇంటికి వచ్చే సమయంలో పడుతున్న వర్షాలు రైతులను నిలువుగా ముంచుతున్నాయి. అడపాదడపా కురుస్తున్న వర్షాలకు తీతకు సిద్ధంగా ఉన్న పత్తిలో వర్షపు నీరు పడటం వల్ల నాణ్యత తగుతోంది. ఫలితంగా కొనుగోళ్లు తక్కువ ధరలకు ఇవ్వడం తప్పదని, దీంతో నష్టాలు వస్తాయని రైతులు కన్నీటి పర్యంతమవుతున్నారు.




# అంబర్‌పేట అదృష్టం ఎవరిని వరించేనో?

హైదరాబాద్/ ప్రభాతవార్త

ప్రతిష్టాత్మకమైన అంబర్‌పేట నియోజకవర్గంలో ప్రధాన పార్టీల నడుమ ఆసక్తికర పోటీ నెలకొంది. బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి అభ్యర్థులను ప్రకటించడంతో అంబర్‌పేటలో విజయం సాధించి ఎమ్మెల్యే పీఠం దక్కించుకోవాలని వ్యూహాలు, ప్రతివ్యూహాలు రచించడంలో మూడు పార్టీల అభ్యర్థులు తలమునకలై ఉన్నారు. అంబర్‌పేట నియోజకవర్గంలో కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి, కాంగ్రెస్ మాజీ ఎంపి వి.హనుమంతరావుతో పాటు మేధావులు, విద్యావంతులు, పేద, మధ్య తరగతి వర్గాల ప్రజలు మైనార్టీలు అధికంగా నివసిస్తున్నారు. దీంతో అన్ని వర్గాల ప్రజలు మెప్పు పొందడానికి అభ్యర్థులు తీవ్రంగా శ్రమిస్తున్నారు. గతంలో హిమయత్‌నగర్ నియోజకవర్గంగా ఉండేది. నియోజకవర్గాల పునర్విభజనతో అంబర్‌పేట ఏర్పడింది.



బిఆర్ఎస్ అభ్యర్థి కాలేరు వెంకటేష్ | కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ సి.రోహిణ్‌రెడ్డి | బిజెపి అభ్యర్థి సి.కృష్ణయాదవ్

**అభివృద్ధి, సంక్షేమ పథకాలే ప్రచారంగా బిఆర్ఎస్...**

అంబర్‌పేట నియోజకవర్గంలో తాను చేసిన అభివృద్ధి. సిఎం కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు తన విజయానికి దోహదపడతాయని బీఆర్ఎస్ అభ్యర్థి కాలేరు వెంకటేష్ ప్రచారంలో ముందుకు సాగుతున్నారు. ప్రభుత్వ సాయం, ఇతర పథకాలు అందుకున్న వారి అండదండలతో విజయం సాధిస్తానని ధీమాతో ఉన్నారు. ఎమ్మెల్యేగా తాను చేసిన కోట్లాది రూపాయల అభివృద్ధి పనులను వివరించడంతో పాటు బిఆర్ఎస్ మేనిఫెస్టోలో పేర్కొన్నారు. హామీలతో కరపత్రాలను ముద్రించి ఇంటింటికీ వంపిణీ చేస్తూ ప్రచారం చేస్తున్నారు. మైనారిటీల అండ తనకు బలంగా ఉందని. ఎమ్మెల్యే కాలేరు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. ఇది ఎన్నికల్లో తనకు కలిసి వచ్చే అంశంగా భావిస్తున్నారు. ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొని అన్ని అంశాలను తనకు అనుకూలంగా మలచుకుని విజయం సాధించేందుకు కృష చేస్తున్నారు. ఈ క్రమంలో రెండోసారి విజయం కోసం కొత్త వ్యూహాలు సిద్ధం చేస్తూ ప్రచారంలో ముందుకు సాగుతున్నారు. అయితే గోల్నాక కార్పొరేటర్‌తో పాటు మాజీ కార్పొరేటరు, సీనియర్ నాయకులు కాలేరును వ్యతిరేకిస్తుండడంతో కొంతమేర ఇబ్బందులు కలిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. వీటిపై పై చేయి సాధించి విజయం సాధిస్తాననే ధీమా వ్యక్తం చేశారు.

**ప్రభుత్వ వైఫల్యాలే ప్రధాన అస్త్రంగా కాంగ్రెస్**

అంబర్‌పేట నియోజకవర్గ ప్రజలతో తనకున్న అనుబంధంతో కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ సి.రోహిణ్‌రెడ్డి బరిలోకి దిగారు. టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డికి ముఖ్య అనుచరుడు కావడంతో యవత, ఇతర వర్గాల ప్రజలలో మంచి ఫాలోయింగ్ ఉంది, బర్కత్‌పురలో పుట్టి పెరగడంతో తనకు ఉన్న పరిచయాలు, చిన్ననాటి స్నేహితులు, కాంగ్రెస్ పార్టీ నేతలంతా ప్రచారానికి శ్రీకారం చుట్టారు. కాంగ్రెస్ ఎన్నికల మేనిపెస్టోలోని ఆరు గ్యారంటీలతో ప్రచారం చేస్తూ ముందుకెళ్తున్నారు. సీనియర్ కాంగ్రెస్ నేత మాజీ ఎంపి విహనుమంతరావు అండదండలతో ఈ ఎన్నికల్లో గట్టెక్కాలని తన నమ్మకం. అదే విధంగా ఈ నియోజకవర్గం టికెట్ ఆశించిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆర్,లక్ష్మణ్‌యాదవ్, యూత్ కాంగ్రెస్ గ్రేటర్ ఆధ్యక్షుడు మోత రోహిత్‌లు సి రోహిణ్‌రెడ్డికి పూర్తి మద్దతు తెలునగా టికెట్ ఆశించిన మరో కాంగ్రెస్ నేత నూతి శ్రీకాంత్‌గౌడ్ రోహిణ్‌రెడ్డి అభ్యర్థిత్వాన్ని వృతిరేకిస్తున్నారు. ప్రస్తుత ఎన్నికల్లో టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఈ నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారించారు. రోహిణ్‌రెడ్డి అన్నింటినీ తట్టుకుని ఏ విధంగా గట్టెకుతారో వేచి చూడాల్సిందే. ఈ నియోజకవర్గంలో రెడ్డి సామాజిక వర్గానికి చెందిన ఓట్లు 25 వేల వరకు ఉంటాయి. మైనారిటీలు కూడా కాంగ్రెస్ పార్టీని సమర్థించే అవకాశం ఉంది.

**పూర్వ వైభవం తీసుకురావడమే లక్ష్యంగా బిజెపి**

అంబర్‌పేట నియోజకవర్గం బిజెపీకి బలమైనది. ఈ నియోజకవర్గం టికెట్‌ను మాజీమంత్రి సి.కృష్ణాయాదవ్ (బీసీ)కు టికెట్ కేటాయించారు. పూర్వ హిమాయత్‌నగర్ నియోజకవర్గం నుంచి రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి ప్రభుత్వ విప్‌గా, మంత్రిగా పని చేసిన అనుభవం కృష్ణయాదవ్‌కు ఉంది. ప్రస్తుత ఎన్నికల్లో కృష్ణయాదవ్‌కు ఇవి కలిసొచ్చే అవకాశా లున్నాయి. యాధవ సామాజికవర్గం ఈ నియోజకవర్గంలో బలంగా ఉంది, కేంద్ర మంత్రి. జి.కిషన్‌రెడ్డి సొంత నియోజ కవర్గం కావడంతో అందరి చూపు దీనిపైనే ఉంది. ఈ నియోజకవర్గంలో బీజేపీకి ముగ్గురు కార్పొరేటర్లు ఉండగా వారిలో బాగ్‌అంబర్‌పేట కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డి బిఆర్ఎస్‌లో చేరారు. ఇప్పటికే చాలా మంది బీజేపీ నేతలు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరడంతో ప్రస్తుతం బీజేపీ గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటోంది. కృష్ణాయాదవ్ తన హయాంలో చేసిన అభివృద్ధి, జి.కిషన్‌రెడ్డి ఎమ్మెల్యేగా, ఎంపీగా ఉండి చేసిన అభివృద్ధి పనులను ప్రధాన అస్త్రంగా ఎన్నికల బరిలో దిగుతున్నారు. కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి ఈ నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారిస్తేనే బిజెపి గట్టెక్కే అవకాశాలున్నాయి. ఉత్తరాది, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన వారు ఈ నియోజక వర్గంలో అధికంగా నివసిస్తున్నారు. వారి ఓట్లే బీజేపీకి కీలకంగా మారను న్నాయి. అయితే సి,కృష్ణాయాదవ్ ఇటీవలనే బీజేపీలో చేరడంతో ఈ నియోజకవర్గ కార్పొ రేటర్లు, నాయకులు కలిసి పని చేస్తారా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నియోజకవర్గంలో బీజేపీ గెలుపు కోసం గట్టిగానే శ్రమించాల్సి ఉంటుంది. ఏది ఏమైనా ఈ నియోజ కవర్గంలో పోటీ త్రిముఖంగా కనిపిస్తుంది. కానీ ఓటర్లు ఎవరిని విజేతగా నిలుపుతారో వేచి చూడాల్సిందే.

- అభివృద్ధే మంత్రంగా బిఆర్ఎస్
- ఆరు గ్యారంటీలు లక్ష్యంగా కాంగ్రెస్ అస్త్రం
- పూర్వ వైభవం పేరుతో బిజెపి

# మలక్‌పేట నియోజకవర్గంలో చతుర్ముఖ పోటీ

**మలక్‌పేటలో లక్ కోసం ప్రధాన పార్టీల యత్నం**

మలక్‌పేట - ప్రభాతవార్త

నగరంలోని మలక్‌పేట నియోజకవర్గం ప్రత్యేకతను సంతరించుకుంది. నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలు నివసిస్తున్నారు. ఉమ్మడి మలక్‌పేట నియోజకవర్గం 1957వ సంవత్సరంలో ఏర్పడింది. 1957 నుండి 2009 వరకు ఉమ్మది మలక్‌పేట నియోజకవర్గంలో హాయత్‌నగర్, సరూర్‌నగర్ పాత రెవెన్యూ మండలాలు, ఎల్‌బినగర్, గడ్డిఅన్నారం మున్సిపాలిటీలు, సైదాబాద్, అక్బర్‌బాగ్, మూసారాంబాగ్, అజంపుర, ఓల్డ్ మలక్‌పేట డివిజన్లు ఉండేవి. 2009లో నియోజకవర్గం పునర్విభజనతో సైదాబాద్, మూసారాంబాగ్, ఓల్డ్ మలక్‌పేట, అక్బర్‌బాగ్, అజంపుర, చావుని డివిజన్‌తోపాటు కొంతమేర డబీర్‌పుర డివిజన్‌తో కలిసి నూతనంగా మలక్‌పేట నియోజకవర్గం ఏర్పడింది. 2009, 2014, 2018లలో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో ఎంఐఎం అభ్యర్థిగా పోటీ చేసిన అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల వరుసగా మూడుసార్లు విజయం సాధించి హ్యాట్రిక్ సాధించారు. ప్రస్తుత 2023 ఎన్నికలలో మళ్లీ ఆయన ఎంఐఎం అభ్యర్థిగా నాలుగవసారి పోటీచేస్తున్నారు. 2018లో జరిగిన ఎన్నికలలో ఎంఐఎం అభ్యర్థిగా పోటీ చేసిన బలాలకు 53,281 ఓట్లు సాధించి విజయం సాధించగా, టిడిపి అభ్యర్థి మహ్మద్ ముజాఫర్ అలీఖాన్‌కు 29,769 ఓట్లు, బిజెపి అభ్యర్థి ఆలె జితేంద్రకు 20,880 ఓట్లు, అప్పట్లో టిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసిన చవ్వ సతీష్‌కుమార్‌కు 17,203 ఓట్లు వచ్చాయి. మలక్‌పేట నియోజకవర్గంలో ఓటర్ల సంఖ్య గణనీయంగా పెరిగింది. 2018 సాధారణ ఎన్నికలలో నియోజకవర్గ పరిధిలో 2,93,481 మంది ఉండగా వారిలో పురుషులు 1.50,543, మహిళలు 1,42,917, ఇతరులు 21 మంది ఉన్నారు. ఎన్నికల సంఘం 2023 అక్టోబర్ 31వరకు 18 సంవత్సరాలు నిండిన వారికి ఓటర్లుగా నమోదుకోసం ప్రత్యేక అవకాశం కల్పించింది. దీంతో ఓటర్ల సంఖ్య 3,17,866 వరకు చేరగా వారిలో పురుషులు 1,60,880, మహిళలు 1,56,972, ఇతరులు 14 మంది ఉన్నారు. నియోజకవర్గంలో మొత్తం 300ల పోలీంగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని గ్రేటర్ మలక్‌పేట సరి క్షల్-6 డిప్యూటీ కమిషనర్ జయంత్ పేర్కొన్నారు.

మలక్‌పేటలో 'లక్' ఎవరిని వరించనుందో... తేల్చునున్న ఓటర్లు

మలక్‌పేట నియోజకవర్గంలో 'లక్' ఎవరిని వరించనుందో... ఓటర్లు తేల్చునున్నారు. ఎంఐఎం అబ్యర్తిగా వరుసగా మూడుసార్లు విజయం సాధించిన బలాల తిరిగి 2023 ఎన్నికలలో నాలుగవసారి పోటీ చేస్తున్నారు. నియోజకవర్గ ప్రజలకు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలతో ప్రజలు తనను నాలుగవసారి ఎమ్మెల్యేగా గెలిపిస్తారని విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న షేక్ అక్బర్ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, రాష్ట్రంలో కాంగ్రెస్ పవనాలు వీస్తున్నాయని పేర్కొంటూ తనదే విజయమని ఆయన ధీమా వ్యక్తం చేస్తున్నారు. బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తీగల అజిత్‌రెడ్డి రాష్ట్ర భ్రుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలే తనకు శ్రీరామరక్ష అని, ప్రభుత్వ సంక్షేమ పథకాలే తనను గెలిపిస్తాయని తీగల అజిత్‌రెడ్డి నమ్మకంగా ఉన్నారు. బిజెపి అభ్యర్థిగా పోటీచేస్తున్న సంరెడ్డి సురేందర్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలతో తనకు ప్రజలు విజయం చేకూర్చుతారని, ప్రజలకు సేవ చేయడానికి ఒక్క అవకాశం ఇస్తారని ధీమా వ్యక్తం చేస్తున్నారు. మలక్‌పేట నియోజకవర్గంలో ఎంఐఎం అభ్యర్థిగా అహ్మద్ బలాల, కాంగ్రెస్ అభ్యర్థి షేక్ అక్బర్, బిజెపి అభ్యర్థి తీగల అజిత్‌రెడ్డి, బిజెపి అభ్యర్థి సంరెడ్డి సురేందర్‌రెడ్డిలు పోటీ చేస్తుండడంతో చతుర్ముఖ పోటీ తలెత్తింది. నియోజకవర్గ ప్రజలు ఎవరిని గెలిపిస్తారోనని, అభ్యర్థుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. మలక్‌పేట నియోజకవర్గ అసెంబ్లీ స్థానంనుండి గుర్తింపు పొందిన జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీలు, స్వతంత్రులుగా మొత్తం 27 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు.



బిఆర్ఎస్ అభ్యర్థి తీగల అజిత్‌రెడ్డి | కాంగ్రెస్ అభ్యర్థి షేక్ అక్బర్ | బిజెపి అభ్యర్థి సంరెడ్డి సురేందర్‌రెడ్డి | ఎంఐఎం అభ్యర్థి అహ్మద్ బలాల

# ఓటర్లకు అందని ఓటింగ్ స్లిప్‌లు

హైదరాబాద్ - ప్రభాతవార్త నెట్‌వర్క్


ఎన్నికల పోలింగ్ సమీపిస్తోంది. ఓటర్లకు సమీపంలో పోలింగ్ కేంద్రాలను ఏర్పాటుచేసిన ఎన్నికల కమిషన్ పోలింగ్ పారదర్శకంగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు చేసింది. ఓటర్లు తమ పోలింగ్ కేంద్రం ఎక్కడ ఉంది, ఏరూంలో ఓటు వేయాలని అన్న వివరా లు మాత్రం ఇంకా క్షేత్రస్థాయిలో పూర్తి కాలేదు. ఓటరు స్లిప్పులు పంచే కార్యక్రమం సాగుతోందని ఎన్నికల అధికారులు చెబుతున్నా చాలా ప్రాంతాల్లో ఇప్పటి వరకు ఈ ప్రక్రియ వేగవంతం కాలేదు. గతంలో ఓటర్ల ఇళ్లకు నాలుగు రోజుల ముందు నుంచీ పార్టీలు కార్యకర్తలు వచ్చి వివరాలు తెలిపేవారు. అయితే ఈ విధానాన్ని రద్దు చేసి ఎన్నికల సంఘం ఉద్యోగులే ఇంటికి వచ్చి ఇచ్చే ఏర్పాటు చేశారు. గతంలో ఐదేళ్ల క్రితం జరిగిన ఎన్నికల్లో కూడా ఓటరు స్లిప్‌ల పంపిణీ సక్రమంగా జరగలేదు. పోలింగ్ కేంద్రానికి వెళ్లిన ఓటరుకు ఓటర్ల జాబితాలో తమ పేరు ఏ నెంబరులో ఉందో తెలుసుకోవాలి. ఆ తరువాత పోలింగ్ కేంద్రంలోని రూం నెంబరును గుర్తు పట్టి ఆక్కడికి వెళ్లి ఓటు వేయాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియ చదువుకు ఓటరుకు కనీసం అరగంట వరకు పడుతుంది. ఇక అక్షరజ్ఞానం లేని వారికి మరింత ఇబ్బంది కలుగుతుంది. అందుకే పోలింగ్ కేంద్రానికి వెళ్లడానికి ముందు ఓటరు స్లిప్‌లను సేకరించడం ద్వారా పోలింగ్ కేంద్రానికి వెళ్లిన వెంటనే ఎలాంటి జాప్యం లేకుండా ఓటింగ్‌లో పాల్గొనే అవకాశం కలుగుతుంది. ఓటరు గుర్తింపు కార్డుతో పాటు ఈ స్లిప్ కూడా తీసుకువెళితే అక్కడ విధుల్లో ఉన్న ఎన్నికల ప్రత్యేక అధికారులకు కూడా పని సులువు, వేగవంతం అవుతుంది. లేకపోతే వార్డు, డోర్ నెంబరు ఆధారంగా ఓటరు సీరియల్ నెంబరును వెతకాల్సి ఉంటుంది. ఇది ఎన్నికల అధికారుల విధులో ఒక భాగం అయినా ఎక్కువ సమయం పట్టడం వల్ల అనవసరంగా క్యూలు పెరిగి ఓటర్లు ఇబ్బందికి గురౌతారు. దీని నుంచి పరిష్కారం పొందాలంటే ఇంటర్నెట్ ద్వారా సమాచారాన్ని సేకరించుకోవచ్చు. ఎలెక్షన్‌సెర్చ్.ఇసిఐ.జిఓవి.ఇన్ వెబ్‌సైట్‌లోకి వెళ్లాలి. అక్కడ ఎపిక్ అంటే ఓటరు ఐడి కార్డు నెంబరును ఎంచుకునే ఆప్షన్, లేదా మన వివరాలు తెలపడం ద్వారా ఓటరు ఐడి వివరాలు తెలుసుకోవచ్చు. ఎపిక్ నెంబరును ఎంపిక చేసుకుంటే కేవలం ఓటరు ఐడి నెంబరుతో పాటు క్యాప్చను టైప్ చేస్తే సరిపోతుంది. అనంతరం వచ్చిన వివరాల్లో పూర్తి వివరాలు అన్న ఆప్షన్ ఎంచుకుని పోలింగ్ కేంద్రం, సీరియల్ నెంబరుతో పాటు ఓటరు ఐడి, పేరు తండ్రి పేరు తదితర వివరాలు అన్నీ వస్తాయి. ఓటరు ఐడి నెంబరు గాని లేకపోతే ఇదే పోర్టల్‌లో రాష్ట్రం, భాష, పూర్తి పేరు, తండ్రి లేదా భర్త పేరు, పుట్టిన తేదీ, వయస్సు, లింగం, జిల్లా, అసెంబ్లీ నియోజకవర్గం వంటి వివరాలు తెలిపి క్యాప్చా కాలమ్ నింపితే కూడా ఓటరు పోలింగ్ కేంద్రం వివరాలు




# డబ్బుకు కొదవ లేదు - మరి ఎట్టా పంచుడు?

హైదరాబాద్ - ప్రభాతవార్త నెట్‌వర్క్

ఈసారి తెలంగాణ ఎన్నికల్లో భారీ మొత్తంలో నగదు చేతులు మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే ఎన్నికల అధికారులు సుమారు ఏడు వందల కోట్ల రూపాయల పట్టుకున్నారు. ఇవి కేవలం దొరికినవి మాత్రమే. వేర్వేరు మార్గాల్లోను, అర్ధరాత్రి 12 గంటల నుంచి తెల్లవారు జాము వరకు వాహనాల్లో కరెన్సీ కట్టలు చేరాల్సిన చోటుకు చేరిపోతున్నాయి. ప్రధాన రహదారుల్లో కాకుండా గ్రామాల మీదుగా నగదు రవాణా జరుగుతోంది. ఎన్నికలకు ముందు ఒక నేతల తనను ప్రధాని అభ్యర్థిగా ప్రకటిస్తే దేశవ్యాప్తంగా అభ్యర్థులకు అయ్యే ఖర్చును భరిస్తానని బాహాటంగానే ప్రకటించారు. ఖమ్మం ప్రాంతానికి చెందిన మరో నేత తనను ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటిస్తే ఆ పార్టీలోని అభ్యర్థులందరి ఖర్చు తాను చూసుకుంటానని బంపర్ ఆఫర్ ఇచ్చారు. ఇక నల్గొండకు చెందిన ఒక నేతకు వేరే రాష్ట్రంలో 20 వేల కోట్ల కాంట్రాక్ట్‌ను ఇవ్వడం ద్వారా ఎన్నికల్లో భారీ మొత్తంలో ఖర్చు పెట్టుకునే అవకాశాన్ని కల్పించారు. ప్రస్తుతం ఆ నేత పార్టీ మారి ప్రత్యర్థిగా పోటీలో ఉన్నాడు. డబ్బు కోసం చూడకండి విజయం సాధించేందుకు ఎంతకావాలో అడగండని ఒక పార్టీ అధిష్టానం వెన్నుతట్టి ప్రోత్సహిస్తోంది. ఇలా ఒకరిపై మరొకరు ఆరోపణలు చేసుకుంటున్నా ఎవరికి వారు డబ్బు పంపకాలకు ప్రణాళి కలు సిద్ధం చేసుకున్నారు. అయితే ఈ డబ్బు ఎలా పంచాలి అన్నది అనుమానస్పదంగా మారింది. ఇటీవల జరిగిన మునుగోడు ఎన్నికల్లో ఒక్కొక్క ఓటరుకు గరిష్టంగా ఏడు ఎనిమిది వేలు ముట్టాయని ప్రచారం జరిగింది. ఈసారి కూడా అదేస్థాయిలో కొన్ని నియోజకవర్గాల్లో పంపకాలకు సిద్ధం చేశారు. అయితే అధికార పార్టీ అయిన బిఆర్ఎస్ పోల్ మేనేజ్‌మెంట్ నిర్వహించడంలో అనుభవం ఉండటంతో ప్రత్యర్థులు డబ్బు పంపిణీ చేయకుండా అడ్డుకుంటుందని ప్రచారం జరుగుతోంది. మరోపక్క పార్టీలో బలమైన ఆర్థిక స్థోమత కలిగిన అభ్యర్థులు, నేతల ఇళ్లపై ఆదాయపన్ను శాఖ, ఎన్‌ఫోర్స్‌మెంటు డైరెక్టరేట్ అధికారులు దాడు చేస్తూ డబ్బు తీయడానికి లేకుండా కట్టడి చేస్తున్నారు. అయితే ఎన్నికల డిసెంబరులో జరుగుతాయని ముందే తెలిసిన విషయం కావడంతో అంతకు ముందే డబ్బు కొన్ని ప్రాంతాలకు చేర్చారు. అయితే ఎన్నికల ముందు రోజు పంపిణీ ఎలా అన్నది అభ్యర్థులకు అర్థం కాని విషయంగా మారింది. సామాజిక మాధ్యమాలు, సాంకేతిక అభివృద్ధి జరిగని రోజుల్లో రాత్రి తెల్లవార్లూ డబ్బు పంచుతూ కనిపించే వారు. అయితే ప్రస్తుతం అందరిచేతులో సెల్‌ఫోన్ కెమెరాలు రావడం, డబ్బు పంపిణీ చేస్తున్న విషయం క్షణాల్లో ప్రత్యర్థులకు మెస్సేజ్‌ల రూపంలో వెళ్లిపోవడంతో ఎక్కడికక్కడ కట్టడి చేసే పరిస్థితి ఉంది. మరోపక్క సాధారణంగా అధికారపార్టీకి కొన్ని అనుకూలతలు ఉంటాయి. పోలీసులతో పాటు ప్రభుత్వశాఖల ఉన్నతాధికారులు కొందరు అధికార పార్టీకి మద్దతుగా ఉంటారు. డబ్బు పట్టుకోవడం ఎన్నికల విధుల్లో ఒక భాగం కాబట్టి వారు ప్రత్యర్థుల నుంచి వచ్చే డబ్బును పట్టుకోవడం లోను, పంపిణీని అడ్డుకోవడంలోను ఆసక్తి చూపిస్తారు. ఇది సహజంగా జరిగే ప్రక్రియ. అధికార పార్టీ సభ్యులు డబ్బు పంపిణీ చేస్తుంటే చూసీ చూడనట్టు వ్యవహరించే కొందరు అధికా రులు ప్రతిపక్ష పార్టీ నేతలు డబ్బుతో కనిపిస్తే ఏమాత్రం క్షమించకుండా కేసులు పెట్టి డబ్బు స్వాధీనం చేసుకుంటారు. ఇప్పటి వరకు తెలం గాణలో పట్టుబడ్డ కోట్లాది రూపాయల్లో అగ్రభాగం ప్రతిపక్ష పార్టీలకు చెందిన నేతలదేనని ప్రచారం జరుగుతోంది. ప్రత్యర్థి శిబిరాల్లో కొందరు కోవర్టులను పంపించడం ద్వారా డబ్బు రవాణాకు సంబంధించి స్పష్టమైన సమాచారాన్ని పోలీసులకు అందిస్తున్నారు. దీనితో ఆ డబ్బును పోలీసులు కాపుకాసి స్వాధీనం చేసుకుంటున్నారు. మనీ ట్రాన్స్‌ఫర్ చేస్తే పట్టుపడటమే కాకుండా ఓటరు చేతికి లిక్విడ్ క్యాష్ కనిపిస్తేనే ఆనందిస్తాడు. దీనితో ఓటర్లకు ఇచ్చే వెయ్యి రెండు వేలు నేరుగా నగదు రూపంలోనే అందించేందుకు అభ్యర్థులు మొగ్గు చూపిస్తున్నారు. మొత్తం మీద ఈనెల 29వ తేదీన వేలకోట్ల రూపాయలు తెలంగాణలో చేతులు మారతాయని అంచనాలు వేస్తున్నారు.



# మేడ్చల్‌లో నువ్వా..నేనా..అనే తీరులో పోరు

- బిఆర్ఎస్-కాంగ్రెస్ పోటాపోటీ
- ఆలస్యమైనా పుంజుకుంటున్న బిజెపి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ప్రభాతవార్త

మేడ్చల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల అభ్యర్థులు నువ్వా..నేనా అంటూ పోటాపోటీగా ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. ఇక బిజెపి అభ్యర్థి కూడా ఆలస్యంగా ప్రచారంలోకి దిగినా తన ప్రచారాన్ని ముమ్మరం చేశారు. మేడ్చల్ నుంచి 22మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. అయితే మేడ్చల్‌లో సిట్టింగ్ ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉన్న బిఆర్ఎస్ అభ్యర్థి చామకూర మల్లారెడ్డి గట్టిపోటీనే ఎదుర్కొంటున్నారని ప్రచారం జరుగుతుంది. తనదైన శైలిలో మరోసారి మల్లారెడ్డి గెలుపొందటానికి అన్ని రకాలుగా విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. ఎన్నికలకు ముందుగ కొత్తగా సిసి రోడ్లు, ఆలయాల నిర్మాణం, మరమ్మతులకు స్వంత నిధులు ఖర్చు చేశారు దీనితో తాను చేసిన అభివృద్ధి,సంక్షేమ పథకాలు చూసి గెలిపించాలని ఆయన కోరుతున్నారు. రెండుసార్లు వరుసగా టిఆర్ఎస్‌కు అవకాశం ఇచ్చారని, ఈసారి ఎలాగైనా మేడ్చల్ ఎమ్మెల్యే పదవిని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవటానికి మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోటకూర వజ్రేశ్‌యాదవ్ విశ్వప్రయత్నం చేస్తూ అన్ని రంగాలల్లోనూ ప్రజల్లోకి దూసుకవెళుతూ ప్రచారాన్ని ముమ్మరం చేశారు. మేడ్చల్‌లో కాంగ్రెస్ పట్ల ప్రజలు ఆదరణ చూపుతున్నారని, సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ విజయం కోసం గట్టి ప్రయత్నమే చేస్తున్నారని చెప్పవచ్చు. గత పదేళ్ల నుంచి (2014, 2018లోనూ) మేడ్చల్‌లో టిఆర్ఎస్ అభ్యర్థులే విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఈ సారి ఎలాగైనా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి అవకాశం ఇవ్వాలని, రెండు సార్లు బిఆర్ఎస్‌కు అవకాశం ఇచ్చారని, ఈ విషయంలో మార్పు కోసం ప్రజలు ఆలోచనలో పడినట్లు ఓటర్లు డైలామాలో ఉంటూ కనిపిస్తున్నారు. ఈ ఎన్నికల్లో వారు గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయలేదని, కనీసం ఒక ప్రభుత్వ డిగ్రీ కళాశాలను మంత్రి మల్లారెడ్డి మంజూరు చేయించలేకపోయారని విమర్శలు కూడ వ్యక్తం అవుతున్నాయి. ఈసారి తెలంగాణతో పాటు మేడ్చల్‌లో మార్పును కోరుకుంటున్నారని కాంగ్రెస్‌కు అవకాశం ఇస్తారని ఆ పార్టీ శ్రేణులు భావిస్తు ప్రచారాన్ని ముమ్మరంగ నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రణాళికలు సిద్ధం చేసుకుని గెలుపు దిశలో ప్రచారంలోనూ ముందుకు వెళుతున్నారు. బిఆర్ఎస్ కూడా ఎత్తుకుపైఎత్తులు వేస్తూ ఎలాగైనా బిఆర్ఎస్‌ను గెలిపించటానికి ఆ పార్టీ నాయకులు ఓటర్లను ఆకట్టుకోవటానికి పలు రకాలుగ రంగంలోకి దిగి ప్రయత్నాలు చేస్తున్నట్లు చెప్పవచ్చు. అయితే మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి మేడ్చల్ బిఆర్ఎస్ టికెట్ ఆశించి టికెట్ దక్కక పోవటంతో బిఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. అదే విధంగ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్‌గౌడ్ కూడ బిఆర్ఎస్ టికెట్ ఆశించి దక్కక పోవటంతోనూ బిఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. మేడ్చల్ జిల్లా పరిషత్ చైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డి కూడ బిఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరి కాంగ్రెస్ గెలుపు కోసం ప్రచారంలో పాల్గొంటున్నారు. గ్రామాల్లో పలువురు ప్రజాప్రతినిధులు, మరి కొందరు మాజీ ప్రజాప్రతినిధులు, కీలక నాయకులు కొందరు కూడ బిఆర్ఎస్‌కు రాజీనామాలు చేసి కాంగ్రెస్ పార్టీలో చేరటంతో కాంగ్రెస్‌కు రోజురోజుకు మరింత బలం చేకూరుతుందని స్పష్టం అవుతుంది. బిఆర్ఎస్‌కు మేడ్చల్‌లో షాక్‌లమీద షాక్‌లు తగులుతూనే ఉన్నాయి. బిఆర్ఎస్ అభ్యర్థి మల్లారెడ్డిని నేరుగ ఎదుర్కొనటానికి ఆ ముగ్గురు కూడ మేడ్చల్ కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేశ్‌యాదవ్‌ను గెలిపించటానికి ప్రచారంలో వారు కీలకంగ వ్యవరిస్తూ పాల్గొంటున్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారాన్ని కాంగ్రెస్ నాయకులు నిర్వహిస్తున్నారు. మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ కీలక నాయకులంత ఏకమై కాంగ్రెస్ అభ్యర్థి వజ్రేశ్‌యాదవ్‌ను గెలిపించటం కోసం విశ్వప్రయత్నం చేస్తున్నారు. మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి, జడ్పీకాంగ్రెస్ ఫ్లోర్‌లీడర్ ఎస్.హరివర్ధన్‌రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్‌గౌడ్, మేడ్చల్ జిల్లా పరిషత్ చైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డిలు, పార్టీ క్యాడర్ మేడ్చల్ కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేశ్‌యాదవ్‌ను గెలిపించటానికి ప్రచారంలో పాల్గొంటూ గెలిపించటానికి పాటుపడుతున్నారు. అయితే ఈ సారి మేడ్చల్ నుంచి ఏనుగు సుదర్శన్‌రెడ్డికి బిజెపి టికెట్ ఆలస్యంగ రావటంతో ప్రచారాన్ని కూడ ఆలస్యంగ ప్రచారాన్ని ప్రారంభించినప్పటికీ ప్రజల్లోకి బిజెపిని తీసుకవెళుతూ ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. ఆయనకు మేడ్చల్ జిల్లా బిజెపి రూరల్ అధ్యక్షులు పి.విక్రమ్‌రెడ్డి, జిల్లా,నియోజకవర్గ పార్టీ నాయకులు అందరు ప్రచారంలో పాల్గొంటూ గెలిపించటానికి ప్రచారంలో పాల్గొంటున్నారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను, తెలంగాణలో బిజెపి మెనిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ బిజెపిని గెలిపించాలని కోరుతూ ఆకట్టుకుంటున్నారు. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా పరిధిలో నగరానికి చేరువలో ఉన్న మేడ్చల్ నియోజకవర్గంలో ఎన్నికలు ఈ సారి రసవత్తరంగానే కొనసాగుతున్నాయి. మేడ్చల్ నియోజకవర్గంలో డబ్బు రాజకీయం కొనసాగుతుందన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఓటర్లను ఆకట్టుకోవటానికి బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు పోటాపోటీగ అన్ని విధాలుగ పావులుకదుపుతున్నారు. బిజెపి పార్టీ నాయకులు మాత్రం తమ క్యాడర్‌తో ప్రజల్లోకి వెళుతూ గెలిపించాలని కోరుతూ ప్రచారం చేస్తున్నారు. మేడ్చల్‌లో బిఆర్ఎస్,కాంగ్రెస్, బిజెపి పార్టీల అభ్యర్థులతో పాటు మరి కొన్ని పార్టీల అభ్యర్థులు, స్వతంత్ర అభ్యర్థులు పోటీ పడుతున్నారు.


..అయితే మేడ్చల్ నియోజకవర్గంకు ఓ చరిత్ర కూడ ఉంది. మేడ్చల్ నుంచి గెలుపొందిన వారిలో సిఎం కూడ కావటం జరిగింది. అదే విధంగ పలువురు మంత్రులు కూడ కావటం జరిగింది. అయితే 1962లో స్వాతంత్ర్య సమరయోధులు వందేమాతరం రాంచందర్‌రావు పోటీ చేసి నాటి కాంగ్రెస్ యోధుడు కెవి రంగారెడ్డిపై ఎమ్మెల్యేగా విజయం సాధించారు. 1967, 1972 మేడ్చల్ ఎస్సీ రిజర్వు కావటంతో కాంగ్రెస్ నాయకురాలు సుమిత్రాదేవి రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొంది ప్రాతినిధ్యం వహించారు. 1978లో మేడ్చల్ నుంచి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి కాంగ్రెస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచి ముఖ్యమంత్రి కావటం జరిగింది. 1983లో ఎస్.ఉమావెంకట్రామరెడ్డి కాంగ్రెస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు.

ఆ తరువాత టిడిపి ఎన్టీఆర్ హయాంలో ఉప ఎన్నికల్లో కె.సురేందర్‌రెడ్డి మేడ్చల్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచి మంత్రిగా కూడ పనిచేశారు. 1989లో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మళ్లీ ఎస్.ఉమావెంకట్రామరెడ్డి ఎమ్మెల్యేగా గెలిచి మంత్రిగా కూడ పనిచేశారు.

ఆ తరువాత 1994లో టి.దేవేందర్‌గౌడ్ టిడిపి హాయంలో ఎమ్మెల్యేగా గెలిచి ఎన్టీఆర్ హయాంలో మంత్రిగ, అదే విధంగ 1999లోనూ ఎమ్మెల్యేగా టి.దేవేందర్‌గౌడ్ గెలిచి మంత్రిగ టిడిపి చంద్రబాబు హయాంలో పనిచేశారు. 2004లో మేడ్చల్ నుంచి మూడోసారి గెలుపొంది టి.దేవేందర్‌గౌడ్ గెలుపొందారు. కాంగ్రెస్ ప్రభుత్వం వైఎస్ఆర్ హయాంలో శాసనసభ టిడిపి ఉపనాయకునిగా కొనసాగారు.

2009లో మేడ్చల్ నుంచి ఎమ్మెల్యేగా కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి (కాంగ్రెస్) గెలుపొందారు.

2014లో తెలంగాణ ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా ఎం.సుధీర్‌రెడ్డి (టిఆర్ఎస్) గెలుపొందటం జరిగింది. 2018లో మేడ్చల్ ఎమ్మెల్యేగా సిహెచ్ మల్లారెడ్డి (టిఆర్ఎస్) గెలుపొంది మంత్రిగా కొనసాగటం జరుగుతుంది. మరీ ఈ 2023 ఎన్నికల్లో మేడ్చల్ ఎమ్మెల్యేగ ఎవరికి అవకాశం దక్కుతుందో వేచి చూడాల్సిందే మరీ..



బిఆర్ఎస్ అభ్యర్థి సిహెచ్‌మల్లారెడ్డి | కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేశ్‌యాదవ్ | బిజెపి అభ్యర్థి ఏనుగు సుదర్శన్‌రెడ్డి

# ఉమన్స్ ప్రీమియర్ లీగ్ వేలం తేదీ ఖరారు



## డిసెంబరు 9న రెండో సీజన్ వేలం

## ఇప్పటికే ఆటగాళ్ల జాబితా విడుదల

## ఐదు ఫ్రాంచైజీల వద్ద 60 మంది ప్లేయర్లు

**హైదరాబాద్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** ఉమన్స్ ప్రీమియర్ లీగ్-2024 కోసం ఆటగాళ్ల వేలానికి సంబంధించి తేదీలు ఖరారయ్యాయి. మహిళల ప్రీమియర్ లీగ్ రెండో సీజన్ వేలం డిసెంబరు 9వ తేదీన జరగనుంది. అదే సమయంలో ముంబై ఈ వేలానికి ఆతిథ్యం ఇవ్వనుంది. ఈ వేలంలో చాలా మంది మహిళా క్రీడాకారులపై డబ్బుల వర్షం కురవనుంది. డిఫెండింగ్ ఛాంపియన్ ముంబై ఇండియన్స్‌తో సహా దాదాపు అన్ని జట్లూ ఈ వేలానికి సిద్ధంగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో అన్ని జట్లు ఇప్పటికే తమ వద్ద ఉంచుకున్న ఆటగాళ్ల జాబితాను విడుదల చేశాయి. చాలా మంది కీలక ప్లేయర్ల పేర్లను కూడా బహిర్గతం చేశాయి. టోర్నమెంట్‌లో పాల్గొన్న ఐదు ఫ్రాంచైజీలు మొత్తం 60 మంది ఆటగాళ్లను అట్టిపెట్టుకున్నాయి. ఇందులో 21 మంది విదేశీ ఆటగాళ్లు కూడా ఉన్నారు. అయితే చాలా మంది కీలక ఆటగాళ్లను విడుదల చేయాలని జట్లు నిర్ణయించుకున్నాయి. డిఫెండింగ్ ఛాంపియన్ ముంబై ఇండియన్స్ హర్మన్‌ప్రీత్ కౌర్, అమంజోత్ కౌర్‌లను రిటైన్ చేసింది. కాగా, యూపీ వారియర్స్ అలిస్సా హీలీ, దీప్తి శర్మ, గ్రేస్ హారిస్‌లను కొనసాగించాలని నిర్ణయించుకుంది. దీంతో పాటు, అలిస్ పెర్రీ, హీథర నైట్, రేణుకా సింగ్‌లను బెంగుళూరు రిటైన్ చేసింది. అన్నా బెల్ నెదర్లాండ్‌ను విడుదల చేయాలని గుజరాత్ నిర్ణయం తీసుకుంది. కాగా ముంబై ఇండియన్స్‌కు సంబంధించి అమంజోత్ కౌర్, అమేలియా కౌర్, ట్రయాన్, హర్మన్‌ప్రీత్ కౌర్, హెలీ మాథ్యూస్, హుమైరా కాజీ, ఇసాబెల్లీ వాంగ్, జంటిమణి కలితా, నటాలీ స్కివర్, పూజా వస్త్రాకర్, ప్రియాంక బాలా, సైకా ఇషాక్, యాస్తికా భాటియా ఆటగాళ్లను అంటిపెట్టుకుంది. ఇదే సమయంలో ధారా గుజ్జర్, హీథర్ గ్రాహం, నీలం బిష్త్, సోనమ్ యాదవ్ ఆటగాళ్లను విడుదల చేసింది. ఇక రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరుకు సంబంధించి ఆశా శోభన్, దిశా కస్సట్, ఎల్లీస్ ఫెర్రీ, హీథర్ నైట్, ఇంద్రాణి రాయ్, కనికా అహుజా, రేణుకా సింగ్, రీచా ఘోష్, శ్రీయాంక పాటిల్, స్మృతి మంధాన, సోఫీ డివైన్‌లను నిలబెట్టుకుంది.

అలాగే విడుదల చేసిన ఆటగాళ్లలో డేన్ వాన్ నీకెర్క్, ఎరిన్ బర్న్స్, కోమల్ జంజాద్, మేగాన్ షూట్, పూనమ్ ఖేమ్నార్, ప్రీతి బోస్, సహానీ పవార్‌లు ఉన్నారు. అదేవిధంగా యూపీ వారియర్స్‌లో అలిస్సా హీలీ, అంజలి సర్వాణి, దీప్తి శర్మ, గ్రేస్ హారిస్, కిరణ్ నవ్‌గిరే, లారెన్ బెల్, లక్ష్మీ యాదవ్, పార్శ్వి చోప్రా, రాజేశ్వరీ గైక్వాడ్, ఎస్ యశశ్రీ, స్వేతా సెహ్రావత్, సోఫీ ఎక్లెస్టోన్, తహ్లియా మెక్‌గ్రాత్ క్రీడాకారులను నిలబెట్టుకోగా, దేవికా వైద్య, షబ్నిమ్ ఇస్మాయిల్, శివలీ షిండే, సిమ్రాన్ షేక్‌లను విడుదల చేసింది. ఇక ఢిల్లీ క్యాపిటల్స్‌కు సంబంధించి అలిస్ క్యాప్సే, అరుంధతి రెడ్డి, జెమియా రోడ్రిగ్స్, జెస్ జోనాథన్, లారా హారిస్, మరిజన్ కాప్, మెగ్ లానింగ్, మిన్ను మణి, పూనమ్ యాదవ్, రాధా యాదవ్, షైఫాలీ వర్మ, శిఖా పాండే, స్నేహ దీప్తి, తాన్యా భాటియా, టిటాస్ సాధులను అంటిపెట్టుకోగా, అపర్ణ మండల్, జసియా అక్తర్, తారా నోరిస్‌ను విడుదల చేసింది. మరో గుజరాత్ జెయింట్స్‌లో అంటిపెట్టుకున్న వారిలో అష్లే గార్డనర్, బెత్ మూనీ, దయాలన్ హేమలత, హార్లీన్ డియోల్, లారా వోల్వార్డ్, షబ్నమ్ షకీల్, స్నేహ్ రాణా, తనూజా కన్వర్ క్రీడాకారులు ఉండగా, అన్నా బెల్ సదర్లాండ్, అశ్వనీ కుమారి, జార్జియా వేర్‌హామ్, హర్లీ గాలా, కిమ్ గార్త్, మాన్సీ జోషి, మోనికా పటేల్, పరునికా సిసోడియా, సబ్బినేని మేఘన, సోఫియా డంక్లీ, సుష్మా వర్మ ఆటగాళ్లను విడుదల చేసింది.



# చైనా మాస్టర్స్‌లో దుమ్ము రేపుతున్న సాత్విక్-చిరాగ్ జోడీ

**హైదరాబాద్, నవంబరు 26, ప్రభాతవార్త:** చైనాలో జరగుతున్న మాస్టర్స్ సూపర్ 750 బాడ్మింటన్ టోర్నీలో భారత పురుషుల జోడీ సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టిల జోడీ అదరగొడుతోంది. పురుషుల డబుల్స్ సెమీస్‌లో సాత్వక్ జోడీ 21-15, 22-20 తేడాతో చైనాకు చెందిన హీ జి టింగ్-రెన్ జియాంగ్యూ జోడీని చిత్తు చేసింది. ఆసక్తికరంగా సాగిన ఈ మ్యాచ్‌లో భారత ద్వయం 50 నిముషాల్లో ప్రత్యర్థులను మట్టి కరిపించింది. తొలి గేమ్‌లో హవా మొత్తం సాత్విక్, చిరాగ్ జోడీదే కావడం విశేషం మొదటి నుండి చైనా జోడీని నిలువరిస్తూ లీడ్ కొనసాగించగా, అదే జోరుతో అలవోకగా తొలి గేమును సాధించింది. అయితే రెండో గేమ్‌ను మాత్రం సొంతం చేసుకునేందుకు తీవ్రంగ కష్టపడాల్సి వచ్చింది. పాయింట్ల కోసం నువ్వా నేనా అన్నట్లు సాగిన ఈ బ్యాడ్మింటన్ టోర్నీలో ఒక దశలో భారత్ జోడీ 6-10 తేడాతో వెనకబడింది. అనంతరం అప్రమత్తం కావడంతో పంజుకుని సాత్విక్, చిరాగ్ ఒక్కో పాయింట్ నెగ్గుతూ 13-13 స్కోరును సమం చేశారు. ఆ తర్వాత కూడా పోరు ఇరు జట్ల మధ్య హోరా హోరీగా సాగడంతో మ్యాచ్ ఆద్యాంతం ఉత్కంఠభరిత వాతావరణంలో సాగింది. ఈ క్రమంలో 20-20తో సోరు సమమైన తర్వాత భారత్ జోడీ వరుసగా రెండు పాయింట్లు నెగ్గి రెండో గేమ్‌తో పాటు, మ్యాచ్‌ను దక్కించుకుని ఫైనల్‌కు చేరుకుంది. కాగే ఈ ఏడాది సూపర్ ఫామ్‌లో ఉన్న సాత్విక్-చిరాగ్ ద్వయం పలు టోర్నీలో ఛాంపియన్‌గా అవతరించింది. బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్, ఇండోనేషియా సూపర్ 1000, కొరియా 500, స్విస్ సూపర్ 300 టైటిళ్లతో పాటు, ఈ మధ్యే 19వ ఆసియా గేమ్స్‌లో బంగారు పతకాన్ని కొల్లగొట్టింది. చైనీస్ మాస్టర్ టోర్నీ క్వార్టర్ ఫైనల్లో సాత్విక్-చిరాగ్ జోరు కొనసాగిస్తున్నారు.



# రోహిత్‌కు దెబ్బ మీద దెబ్బ!

## కీలక ప్లేయర్లకు ముంబై గుడ్‌బై

**హైదరాబాద్, నవంబరు 26, ప్రభాతవార్త:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2024 వేలానికి ముందుగా ముంబై ఇండియన్స్ కీలక నిర్ణయం తీసుకుంది. గత సీజన్‌లో భారీ ధరకు కొనుగోలు చేసిన కొంత మంది ఆటగాళ్లకు ఉద్వాసన పలికేందుకు ఫ్రాంచైజీ సిద్ధమైంది. ఈ క్రమంలో రోహిత్‌కు దెబ్బ మీద దెబ్బ తగిలే అవకాశం కనిపిస్తోంది. అటు హార్దిక్ పాండ్యా ట్రేడ్ కూడా సమస్యలు ఎదురుకానుంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2024 మినీ వేలం డిసెంబరు 19న దుబాయ్ వేదికగా జరగనుంది. ఈ నేపథ్యంలో వివిధ ఫ్రాంచైజ్‌లు పలువురు ప్లేయర్లకు ఉద్వాసన చెప్పనున్నాయి. ఇక ముంబై కీలక బౌలర్ జస్ప్రీత్ బుమ్రా తిరిగి ఫామ్ సాధించడంతో అటు రాజస్థాన్ బౌలర్ ట్రెంట్ బౌల్ట్‌ను ట్రేడ్‌లో దక్కించుకోవాలని చూస్తోంది. అదే విధంగా గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ హార్థిక్ పాండ్యాను కూడా తిరిగి జట్టులోకి చేర్చుకోవాలని ముంబై చూస్తోంది. ఫ్రాంచెజ్ నుండి క్రిస్ జోర్డాన్, పీయూష్ చావ్లా, సందీప్ వారియర్, రిలే మెరెడిత్‌లను సైతం విడుదల చేయనుంది. గత సీజన్‌లో 17.5 కోట్ల రూపాయలకు కొనుగోలు చేసిన ఆస్ట్రేలియా ఆల్ రౌండర్ కామెరాన్ గ్రీన్‌తో పాటు, దాదాపుగా 8 కోట్ల రూపాయలు వెచ్చింది జట్టులోకి తీసుకున్న జోఫ్రా ఆర్చర్‌ను సైతం విడుదల చేయాలని ముంబై ఇండియన్స్ భావిస్తోంది. ఈ సీజన్‌లో గ్రీన్ ఆశించిన స్థాయిలో ప్రదర్శన కనపరచ లేదు. అలాగే ఆర్చర్ కూడా కేవలం 5 మ్యాచ్‌లు ఆడి 2 వికెట్లు మాత్రమే పడగొట్టాడు. దీంతో వీరిని విడిచి పెట్టి తక్కువ ధరకు కొనుగోలు చేయాలని వ్యూహాత్మకంగా ముందుకు వెళ్లేందుకు ముంబై ఇండియన్స్ సిద్ధమైంది.

# టెన్నిస్ ఫైనల్లో హైదరాబాద్ అమ్మాయి రష్మిక



**హైదరాబాద్, నవంబరు 26, ప్రభాతవార్త :** ఇంటర్నెషనల్ టెన్నిస్ ఫెడరేషన్ (ఐటీఎఫ్) మహిళల వరల్డ్ టెన్నిస్ టూర్ టోర్నీలో హైదరా బాద్ అమ్మాయి భమిడిపాటి శ్రీవల్లి రష్మిక ఫైనల్లోకి ప్రవేశించింది. బెంగుళూరులో జరుగుతున్న అంతర్జాతీయ టెన్నిస్ టోర్నీలో సెమీ ఫైనల్లో రష్మిక 6-2, 6-1 స్కోరుతో థాయిలాండ్‌కు చెందిన రెండో సీడ్ లన్‌లనా తరారుడీపై విజయం సాధించింది. 57 నిముషాల పాటు సాగిన పోరులో ఆద్యాంతం రష్మిక ఆధిప్యం కొనసాగింది. తరారుడీ ఒక ఏస్ కొట్టిన ఐదు డబుల్ ఫాల్ట్‌లతో ఓటమిని అహ్వానించింది మరో భారత క్రీడాకారణి జీల్ దేశాయ్ కూడా ఫైనల్లోకి అడుగు పెట్టింది. హోరా హోరీగా సాగిన ఈ సెమీస్‌లో జీల్ 3-6, 6-4, 7-5 స్కోరుతో భారత్‌కే చెందిన మూడో సీడ్ రుతుజ భోసలేను ఓడించింది. 2 గంటల 31 నిముషాల పాటు పోటా పోటీగా సాగిన ఈ మ్యాచ్‌లో తొలి సెట్‌ను కోల్పోయినా పట్టుదలగా ఆడిన జీల్ విజేతగా నిలిచింది. రుతుజ 2 ఏస్‌లు కొట్టగా, జీల్ ఒక ఏఎస్ సంధించింది. జీల్ 7 డబుల్ ఫాల్ట్‌లతో పోలిస్తే 10 డబుల్ ఫాల్ట్‌లు చేసిన రుతుజ ఓటమిపాలైంది.

# వాణిజ్యం

# యుపిఐ ఐడి వాడకపోతే డీయాక్టివేట్ అయినట్లే..

**న్యూఢిల్లీ, నవంబరు 26:** ఈ కాలంలో ఏ చిన్న అవసరానికైనా చేతిలో మొబైల్ ఫోన్, అందులో ఏదైనా యుపిఐ యాప్ ఉంటే సరిపోతుంది. చివరకు చెప్పులు కుట్టి జీవనం సాగించే అతి సామాన్యులు కూడా క్యూఆర్ కోడ్ పెట్టుకుని యుపిఐ ద్వారా తామందించిన సేవలకు డబ్బులు తీసుకుంటున్నారు. నగదు రహిత



లావాదేవీలను సులభతరం చేసి సామాన్యుల ముంగిటకు తీసుకొచ్చి విప్లవం సృష్టిం చిన యుపిఐ గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే. చాలా మంది తమ ఫోన్లలో యుపిఐ ద్వారా సేవలందించే పలు యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకుని విని యోగిస్తున్నారు. కొందరు ఫోన్‌పే, మరి కొందరు పేటిఎం లేదంటే గూగుల్ పే ఇలా తమకు నచ్చిన యాప్ ద్వారా సేవలు పొందుతున్నారు. అందిస్తున్నారు. కొందరైతే రెండు, మూడు యాప్‌లను కూడా వినియోగిస్తున్నారు. ఈ క్రమంలో ఒక్కొక్కరు అనేక యుపిఐ ఐడీలను కలిగి ఉన్నారు. వాటిలో కొన్నింటిని తరచు గా వినియోగిస్తున్నప్పటికీ, మరికొన్నింటిని నెలల తరబడి వినియోగించ కుండా వదిలేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో యుపిఐ ఐడి విని యోగంపై 'నేష నల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా' (ఎన్‌పిసిఐ) తాజాగా కొన్ని మార్గదర్శకాలను జారీచేసింది. డిసెంబర్ 31 నుంచి పలు యుపిఐ ఐడీలను డీయాక్టివేట్ చేయాల్సిందిగా ఈ సంస్థ గూగుల్ పే, పేటిఎం, ఫోన్‌పే సంస్థలకు ఆదేశాలు జారీచేసింది. అంటే డిసెంబర్ 31నాటికి ఏ వ్యక్తులైనా తమ యుపిఐ ఐడి ద్వారా యేడాది కాలంగా ఎలాంటి లావాదేవీలు నిర్వహించకపోతే, అలాంటి ఐడీలను సంబంధిత సంస్థలు డీయాక్టివేట్ చేయాల్సి ఉంటుంది. టెలికం సంస్థలకు 'టెలిక రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా' (ట్రాయ్), బ్యాంకింగ్ సంస్థలకు ఆర్‌బిఐ వంటి రెగ్యులేటరీ సంస్థల మాదిరిగానే యుపిఐ సేవలు అందించే సంస్థలకు ఎన్‌పిసిఐ వ్యవహరిస్తుంది. ఈ సంస్థ ఇచ్చే మార్గదర్శకాల ప్రకారమే సంబంధిత యుపిఐ సేవలందించే సంస్థలు పనిచేయాల్సి ఉంటుంది. యేడాదికి పైగా వినియోగంలో లేని యుపిఐ ఐడీలను డీయాక్టివేట్ చేయాలన్న నిర్ణయం వెనుక ప్రధాన కారణం సైబర్ నేరాలను నియంత్రించడమేనని ఎన్‌పిసిఐ వెల్లడించింది. యుపిఐ ఐడీల ద్వారా ఆన్‌లైన్ మోసాలు, మోసపూరిత ఆర్థిక లావాదేవీలు, కుంభకోణాలు జరుగుతున్నాయని గుర్తించి, వాటిని అడ్డుకట్ట వేయడం కోసమే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. యుపిఐ లావాదేవీలు బ్యాంకు ఖాతాకు అనుసంధానం చేసిన మొబైల్ నంబర్ ఆధారంగా జరుగుతున్నాయన్న విషయం విదితమే. అయితే చాలా సందర్భాల్లో వినియోగదారులు తాము గతంలో సృష్టించిన యుపిఐ ఐడీలను క్లోజ్ లేదా డీయాక్టివేట్ చేయ కుండా కొత్తఐడీలు సృష్టిస్తున్నారని ఎన్‌పిసిఐ గుర్తించింది. మొబైల్ నంబర్ మార్చినప్పుడు పాత మొబైల్ నంబర్‌ను బ్యాంకు ఖాతాలు -యుపిఐ ఐడీలతో డీలింక్ చేయడం లేదు, అలాంటి సందర్భంలో ఆ మొబైల్ నంబర్ మరొకరికి అలాట్ చేసినప్పుడు గతంలో సృష్టించిన యుపిఐ ఐడీల ద్వారా బ్యాంకు ఖాతాలను యాక్సెస్ చేసేందుకు ఆస్కారం కలుగు తోంది. విని యోగంలో లేని యుపిఐ ఐడీలను డీయా క్టివేట్ చేయ డం ద్వారా ఈ తరహా నేరాలకు బ్రేక్ వేయవచ్చని భావిస్తోంది. ఎన్‌పిసిఐ జారీ చేసిన తాజా మార్గ దర్శకాలు కేవలం యుపిఐ సేవలు అందించే థర్డ్ పార్టీ యాప్‌లకే పరిమితం కాలేదు. బ్యాంకింగ్ సేవలతో పాటు యుపిఐ సేవలు అందిస్తున్న వివిధ ప్రభుత్వ, ప్రైవేట్‌రంగ బ్యాంకులకు కూడా వర్తిస్తాయి.

# ఇన్వెస్టర్లపై డీప్‌ఫేక్ మోసాల పంజా..


**ముంబై, నవంబరు 26:** డీప్‌ఫేక్‌ల సృష్టి పెద్ద సమస్యగా మారింది. సైబర్ మోసగాళ్లు వీటిని వినియోగించి ఫేక్ ఇమేజెస్, వాయిస్, విడియోలను తయారు చేస్తున్నారు. ఇవి కొందరికి ఆర్థిక పరమైన, వ్యక్తిగత, వృత్తిపరమైన నష్టాలను కలిగిస్తున్న విషయాలు రోజూ వెలుగులోకి వస్తూనే ఉన్నాయి. వీటిని కేంద్రం కూడా చాలా సీరియస్‌గా తీసుకుంది. కొందరు బాధితులు ఇటువంటి మోసాలకు బలై పోతున్నారు. డీప్‌ఫేక్ కాల్ కారణం గా రూ.288.7 కోట్లు కోల్పోవడం పెద్ద దుమారం సృష్టించింది. ఈ లెక్కన ప్రస్తుత కాలంలో ప్రజలు చూస్తున్నది, వింటున్నది, చదువుతున్నది అంతా 100శాతం నిజం అనడానికి అస్సలు ఆస్కారం లేదు. ఈ సంవత్సరం ప్రారంభం మే నెలలో పెంటగాన్ వద్ద జరిగిన పేలుడుకు సంబంధించిన డీప్‌ఫేక్ చిత్రం వైరల్‌గా మారడంతో అక్కడి స్టాక్ మార్కె ట్లు పతనమైన విషయం విదితమే. దీనికి తోడు స్కామర్లు ఇప్పుడు

నవంబరు 22న దేశంలో ప్రముఖ బ్రోకరేజ్ సంస్థ జెరోధా, ఒక కస్టమర్ రూ.1.80 లక్షల స్కామ్‌ను తృటిలో తప్పిం చుకున్న సంఘటనను నివేదించింది. డీప్‌ఫేక్ లను సృష్టించే యాప్స్ విపరీతంగా అందుబాటులోకి రావడంతో ఇలాంటి మోసపూరిత దాడులు పెరుగుతున్నాయని కంపెనీ సిఇఒ నితిన్ కామత్ హెచ్చరిం చారు. 2019లో బ్రిటీష్ ఎనర్జీ కంపెనీకి చెందిన ఒక ఉద్యోగి కంపెనీ సిఇఒ డీప్‌ఫేస్ వాయిస్ కారణంగా రూ.20 కోట్లకు పైగా మోసానికి గురయ్యాడు. ఇక 2020లో హాంకాంగ్‌లో ఉన్న ఒక బ్యాంకు మేనేజర్ అత్యంత నమ్మదగిన స్టాక్ ట్రేడింగ్ కి సంబంధించిన లాభనష్టాలు, లెడ్జర్‌లు, ట్రేడింగ్ ప్లాట్‌ఫారమ్‌లు బ్యాంకు ఖాతాలకు సంబంధించిన రిపోర్టుల ను క్లోన్ యాప్స్ ద్వారా నకిలీలనుతయారు చేస్తున్నారు. వీటిని వినియోగించి విడియో లు చేసి వైరల్ చేస్తున్నారు.

వీరి మాటలు నమ్మి పెట్టుబడి పెడితే మంచి లాభాలు వస్తాయని నమ్ముతున్న కొందరు నష్టా ల పాలవుతున్నారు. అందుకే స్టాక్ అడ్వైజరీ మోసాలకు ఏఐ మరింత సహాయకారిగా నిలుస్తోందని, ఇన్వెస్టర్లు ఇలాంటి మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని నిపుణు లన్నారు.

# గోల్డ్‌లోన్స్‌లో ఐఐఎఫ్‌ఎల్ ఫైనాన్స్‌కు రెండోస్థానం

**న్యూఢిల్లీ, నవంబరు 26:** బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ ఐఐఎఫ్‌ఎల్ ఫైనాన్స్ దేశంలో రెండో అతిపెద్ద బంగారం రుణాల కంపెనీగా అవతరించింది. మణప్పురం ఫైనాన్స్‌ను మూడో స్థానానికి నెట్టేసింది. ఐఐఎఫ్‌ఎల్ ఫైనాన్స్ నిర్వహణలోని బంగారం రుణాల పోర్ట్‌ఫోలియో సెప్టెంబర్ చివరికి రూ.23,690 కోట్లను అధిగమించింది. మణప్పురం ఫైనాన్స్ నిర్వహణలో బంగారం రుణాలు రూ.20,809 కోట్లుగానే ఉన్నాయి. ఆస్తుల నిర్వహణ పరంగా బంగారం రుణాల వితరణలో రెండో అతిపెద్ద సంస్థలు ఐఐఎఫ్‌ఎల్ ఫైనాన్స్ తన స్థానాన్ని బలోపేతం చేసుకున్నట్లు బంగారం రుణాల హెడ్ సౌరభ్ కుమార్ తెలిపారు. బంగారం రుణాల మార్కెట్లో రూ.66,089కోట్ల నిర్వహణ ఆస్తుల తో ముత్తూట్ ఫైనాన్స్ మొదటి స్థానంలో ఉంది. 18.6 లక్షల మంది కస్టమ ర్లు ఉన్నారు.



ఇందులో 70 శాతం మంది కస్టమర్లు మళ్లీ మళ్లీ మా సేవలను వినియో గించుకునే వారే. దీంతో ముందస్తు చెల్లింపులపై ఎలాంటి ఛార్జీలు వసూలు చేయడం లేదు అని కూడా ఆయనఅన్నారు. ప్రస్తుత ఆర్థికసంవత్సరంలో బంగారంరుణాల పోర్ట్‌ఫోలియో 25-27 శాతం వృద్ధి చెందుతుందని ఐఐఎఫ్‌ఎల్ ఫైనాన్స్ భావిస్తోంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.